ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త
శనివారం 21, డిసెంబర్ 2024 16 పేజీలు


6వ పేజీలో...

## ఆకాంక్షిత జిల్లాల కలెక్టర్లతో నీతి అయోగ్ సీఈవో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం



### అమిత్ షాకు హోంమంత్రిగా..

# అర్హత లేదు

అంబేద్కర్‌ను అవమానించటంపై ఆందోళనలకు పిలుపు..

హిందుత్వ రాజ్యమే బీజేపీ లక్ష్యం..

అదానీతో దావూస్ ఒప్పందాన్ని రేవంత్ రద్దు చేసుకోవాలి..

కాంగ్రెస్ కంటే బీజేపీ అత్యంత ప్రమాదకరం..

మతోన్మాద బీజేపీని తిప్పికొట్టేందుకే కాంగ్రెస్‌తో కూటమి..

సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

అరుణ పతాకాలు.. కవాతుతో ఎరుపెక్కిన బొగ్గుట్ట


2 లో..



నాణ్యత అంశంలో రాజీపడేది లేదంటున్న సర్కార్

రిజిస్ట్రేషన్ల వివరాలు సేకరించాలని హుకుం

నిరంతర పర్యవేక్షణ కోసం హార్టి కల్చర్‌కి ఆదేశాలు

# నర్సరీలపై.. నియంత్రణ

## రూ.కోట్ల వ్యాపారంపై నిఘా

అశ్వారావుపేట : ప్రభాతవార్త: రాష్ట్రవ్యాప్తంగా.. ఆమాటకొస్తే ప్రధానంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని వందలాది నర్సరీలపై సమగ్ర పర్యవేక్షణ ఉండితీరాలని కాంగ్రెస్ సర్కార్ సంబంధిత ఉద్యానవన అధికారులను ఆదేశించినట్లు అత్యంత విశ్వసనీయంగా తెలిసింది. నిత్యం కోటానుకోట్ల వ్యాపారం సాగుతుండగా., అదే నిష్పత్తిలో మామిడి, కొబ్బరి, జీడి మామిడి, అంట్లతో పాటు వివిధ పూలరకాల మొక్కలు దేశంలోని పలు ప్రాంతాలకు రవాణా అవుతుండగా, హైబ్రెడైజేషన్ విషయంలో నాణ్యతలపై ఫిర్యాదులు అందుతున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో విచ్చలవిడిగా., హార్టికల్చర్ అజమాయిషీ లేకుండా., కొందరు యజమానుల ఇష్టారాజ్యంగా పేట్రేగిపోతున్న గాడి తప్పిన వ్యవస్థని దారిలో పెట్టేందుకు ప్రస్తుత సర్కార్ దృష్టిసారించినట్లు ప్రభాతవార్త దృష్టికి వచ్చింది. 16వ పేజీలో...



## ఈవిఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన.. కలెక్టర్

ఖమ్మం, డిసెంబర్ 20, ప్రభాతవార్త

త్రైమాసిక తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో గల ఈవిఎం గోడౌన్‌ను శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్‌రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గాల వారీగా ఉన్న బ్యాలెట్, కంట్రోల్ యూనిట్ లు భద్రపరిచిన గదులను, మొదటి అంతస్తులో


2వ పేజీలో...

## చట్ట ప్రకారం పిల్లలను దత్తత తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్చట్ట విరుద్ధంగా పిల్లలను పెంచుకోవడం నేరం


9వ పేజీలో...


6వ పేజీలో...

## ప్రతి ఇంట్లో ఒక మహిళ తప్పనిసరిగా స్వయం సహాయక సంఘ సభ్యురాలై ఉండాలి

- డిఆర్‌డిఓ విద్యా చందన

## అర్హులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు చేపట్టాలి

జిల్లా బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ సమావేశాన్ని నిర్వహించిన అదనపు కలెక్టర్


9వ పేజీలో...

ఖమ్మం, డిసెంబర్ 20, ప్రభాత వార్త:

అర్హులకు ప్రభుత్వ సంక్షే మ ఫలాలు అందేలా బ్యాం కర్లు చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ పి. శ్రీని వాసరెడ్డి తెలిపారు. శుక్ర వారం కలెక్టరేట్ లోని కాన్ఫ రెన్స్ హాల్లో జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశాన్ని అదనపు కలెక్టర్ నిర్వహించారు.

# అమిత్ షాకు హోంమంత్రిగా అర్హత లేదు..

**ఇల్లందు, డిసెంబర్ 20, ప్రభాతవార్త :**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించేలా మాట్లాడిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు ఆ పదవిలో కొనసాగే అర్హత లేదని సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. తక్షణమే హోం మంత్రిగా అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కమ్యూనిస్టులు లేకపోతే ఈ దేశానికి భవిష్యత్తు ఉండదన్నారు. మతోన్మాద ఫాసిస్ట్ బీజేపీని తిప్పికొట్టేందుకే కాంగ్రెస్ తో కలిసి ఇండియా కూటమిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇల్లెందు 24 ఏరియా సింగరేణి కమ్యూనిటీ హాల్ లో శుక్ర, శనివారాలు నిర్వహించే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీపీఐ (ఎం) మూడో మహాసభల్లో తమ్మినేని ప్రారంభోపన్యాసం చేశారు. ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసే ఒకే ఎన్నిక విధానాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒకవేళ ఏదైనా రాష్ట్ర ప్రభుత్వం రద్దయితే ఈ విధానంలో కొత్త ప్రభుత్వాన్ని ఎన్నుకున్నా అదీ గత సర్కారు ఎన్ని రోజులు పాలించిందో ఐదేళ్లలో ఆ సమయాన్ని మినహాయించి మిగిలిన కాలానికి మాత్రమే ప్రభుత్వం అధికారంలో ఉంటుందని వివరించారు. జెమిలి ఎన్నికలు ప్రాంతీయ పార్టీలకు, ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకరమని హెచ్చరించారు. బీజేపీ ప్రయోజనాల కోసమే ఒకే ఎన్నిక విధానాన్ని ముందుకు తీసుకొస్తుందని తెలిపారు. అంబేద్కర్ గొప్పతనం ఏంటి? పదేపదే ఆయన్ని తలుచుకునే కంటే దేవున్ని తలచుకుంటే పుణ్యమైనా వస్తుందని అమిత్ షా వ్యాఖ్యలు చేయడం వెనుక కుట్ర కోణం దాగి ఉందన్నారు. దేవుణ్ణి తలుచుకుంటే పుణ్యం వచ్చిందో లేదో కానీ అంబేద్కర్ ను తలిచితే హక్కులు వచ్చాయని తమ్మినేని స్పష్టం చేశారు. మనుధర్మ శాస్త్రాన్ని రాజ్యాంగంగా పెట్టాలనేదే బీజేపీ ఉద్దేశమని అన్నారు. సమాజాన్ని కులాల వారీగా విభజించాలని మనుధర్మం చెబుతుందని, చాతుర్వర్ణ సిద్ధాంతాన్ని అమలు చేస్తుందని చెప్పారు. దళితులకు ఆస్తులు ఉండకూడదని కూడా మనుధర్మం బోధిస్తుందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం స్థానంలో అటువంటి మనుధర్మాన్ని అమలు చేయాలనే కుట్రతోనే... ఆయన నిర్మించిన రాజ్యాంగాన్ని రూపుమాపడం కోసమే అమిత్ షా అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారని తమ్మినేని పేర్కొన్నారు. .. అమిత్ షా వ్యాఖ్యలను ఖండిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బందుకు పిలుపునివ్వాలి... అంబేద్కర్ పై వ్యాఖ్యలు చేసిన అమిత్ షాకు హోం మంత్రిగా కొనసాగే అర్హత లేదని, తక్షణం ఆయన రాజీనామా చేయాలని తమ్మినేని డిమాండ్ చేశారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఆల్ పార్టీస్ మీటింగ్ ఏర్పాటు చేసి తెలంగాణ బంద్ కు పిలుపునివ్వాలని విజ్ఞప్తి




చేశారు. హిందుత్వ రాజ్యమే బీజేపీ లక్ష్యమని, సెక్యులరిజం, హక్కులను ఇది కాలరాస్తుందని, కార్మిక హక్కులను హరించి వేస్తుందని తెలిపారు. భారత శిక్షాస్మృతిలోనూ సవరణలు చేసి బీజేపీ తన ప్రయోజనాల కోసం రాజ్యాంగ వ్యవస్థలను సైతం నిర్వీర్యం చేస్తోందని సూచించారు. ఆర్థిక రంగంలో అదానీ, అంబానీలకు దోచి పెడుతూ బీజేపీ దేశానికి ద్రోహం తలపెడుతోందని హెచ్చరించారు. అదానీ, అమిత్ షాను సమర్థిస్తూ ప్రధాని మోడీ మాట్లాడే కోస్తుండటం సరికాదన్నారు. అదానిని అరెస్ట్ చేయాలని ఓవైపు రాహుల్ గాంధీ ఆందోళనలు చేస్తుంటే ...మరోవైపు అదే పార్టీకి చెందిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ ఆయనతో ఒప్పందాలు చేసుకోవడాన్ని ఎలా అర్థం చేసుకోవాలని ప్రశ్నించారు. దావూస్ లో రూ.12,400 కోట్ల పెట్టుబడులను ఉపసంహరించు కోవాలని కోరారు. అవినీతి ఆదానీ పెట్టుబడి తెలంగాణకు అవసరం లేదు.. వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. జమిలీ చట్టంలో అనేక లొసుగులు ఉన్నాయన్నారు. బీజేపీ ప్రమాదాన్ని నియంత్రించే పార్టీ సీపీఐ(ఎం) మాత్రమేనని పునరుద్ఘాటించారు. సీతారాం ఏచూరి క్రియాశీలకంగా వ్యవహరించి ఏర్పాటు చేసిన ఇండియా కూటమి కారణంగానే గత లోక్ సభ ఎన్నికల్లో బీజేపీని తిప్పికొట్టామని, సీట్లు గణనీయంగా తగ్గాయని తెలిపారు. .. హామీలు ఏమయ్యాయి రేవంత్..? గత కేసీఆర్ ప్రభుత్వం కౌలుదారులను గుర్తించలేదు, కుటుంబ పాలన, నియంతృత్వ పోకడ, ఎమ్మెల్యేల కొనుగోళ్ల కారణంగా ప్రజలు ఆ పార్టీని ఓడించి కాంగ్రెస్ కు అధికారం ఇచ్చారని తమ్మినేని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా ఆరు గ్యారంటీలు అమలుకు నోచుకోవడం లేదన్నారు. రుణమాఫీకి రూ. 31 వేల కోట్లు కేటాయించి రూ.21వేల కోట్లు మాత్రమే రైతుల ఖాతాల్లో జమ చేశారని, అర్హత ఉండి మాఫీ కాని రైతుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. వ్యవసాయ కార్మికులకు రూ.12,000 ఏమయ్యాయని, రూ.4,000 నిరుద్యోగ భృతి ఎటు పోయిందని, ఐదు లక్షల ఎకరాలకు పోడు పట్టాలు ఎప్పుడు ఇస్తారని నిలదీశారు. 15 వేల డబుల్ బెడ్ రూమ్ లు ఇచ్చాకే మూసి పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లగచర్ల ఫార్మాసిటీ రద్దు ఎర్రజెండా విజయం గా పేర్కొన్నారు. కమ్యూనిస్టులు లేకపోతే ఈ దేశానికి భవిష్యత్తు ఉంటుందా? అని ప్రశ్నించారు. బూర్జువా పార్టీలకు ప్రజాస్వామ్యబద్ధ కమిటీ ఎన్నిక విధానం లేదని తెలిపారు. వచ్చే మూడేళ్లు ప్రజా ఉద్యమాలపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. శ్రామిక వర్గ పోరాటాలకు ఇల్లందు కేంద్రంగా ఉందన్నారు. ఇక్కడ ఏడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన చరిత్ర కమ్యూనిస్టులదని చెప్పారు.

బొగ్గుట్టపై అరుణ తోరణం.. సిపీఐ (ఎం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మూడో మహాసభలను పురస్కరించుకొని ఇల్లందులో ఎర్రజెండాలతో భారీ ప్రదర్శన నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ సింగరేణి 24 ఏరియా కమ్యూనిటీ హాల్ వరకు సాగింది. అక్కడ ఏర్పాటు చేసిన పార్టీ జెండాను సీనియర్ నాయకులు కాసాని ఐలయ్య ఆవిష్కరించారు. అనంతరం అమరవీరులకు నివాళులర్పించి ప్రతినిధులు, పరిశీలకులు మహాసభలు నిర్వహించే దేవులపల్లి యాకయ్య నగర్, గుగులోత్ ధర్మా, మోరంపూడి పుల్లారావు ప్రాంగణంలోకి ప్రవేశించారు. ఆహ్వాన కమిటీ గౌరవాధ్యక్షులు పి. సోమయ్య మహాసభలకు స్వాగతం పలికారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య కార్యదర్శి నివేదికను ప్రతినిధుల ముందు ఉంచారు. ఈ మహాసభలకు పరిశీలకులుగా సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి. వెంకట్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర పరిశీలకులు బండారు రవికుమార్, సీనియర్ నాయకులు మీడియం బాబూరావు, కొండపల్లి పావన్, రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి, యర్రా శ్రీకాంత్, నాయకులు ఆనందాచారి, మూడ్ శోభన్, పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్, భూక్యా వీరభద్రం, యర్రా శ్రీనివాసరావు, భద్రాద్రి జిల్లా నాయకులు కారం పుల్లయ్య, ఎ. బ్రహ్మాచారి, బి. నర్సారెడ్డి, ఎస్ నబీ, ఎం. జ్యోతి, అన్నవరపు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. అధ్యక్ష వర్గంగా ఏజే రమేశ్, కొక్కెరపాటి పుల్లయ్య, పర్సా చిలకమ్మ, కున్సోత్ ధర్మా వ్యవహరించారు.

## మలిదశ ఉద్యమంలో రామకృష్ణ పాత్ర మరువలేనిది

*గరిడేపల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త*

: మలిదశ తెలంగాణ ఉద్య మంలో లింగబోయిన రామకృష్ణ చురుకైన పాత్ర పోషించారని ఉద్యమంలో ఆయన సేవలను తెల ంగాణ చరిత్ర మరిచిపోదని మాజీ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని అప్పన్నపేట గ్రామంలో తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు స్వర్గీయ లింగబోయిన రామకృష్ణ కుటుంబాన్ని ఆయన శుక్రవారం పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమం ఊవెత్తిన ఎగిసిన సమయంలో ఈ ప్రాంతంలో రామకృష్ణ తనదైన శైలిలో పాత్ర పోషించి ఉద్యమ స్ఫూర్తిని యువతలో నింపారని తెలిపారు. రామకృష్ణ అనారోగ్యంతో మృతి చెందడం ఈ ప్రాంతంలోని బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని తెలిపారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, చిట్టిబాబు నాయక్, సర్వారం సింగిల్ విండో మాజీ చైర్మన్ వీరం రెడ్డి సుబ్బిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు పెండెం వీరయ్య గౌడ్, హేమ్లా నాయక్ మాజీ ఎంపిటిసి కడప ఇసాక్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఎడవెల్లి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

(మొదటి పేజీ తరువాయి..)

భద్రపరిచిన వి.వి. ప్యాట్ గది సీల్ ను రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారుల సమక్షంలో గదులకు ఉన్న సీల్ ను చూసి ఓపెన్ చేసి పరిశీలించారు. అనంతరం అందరి సమక్షంలో తిరిగి సీల్ వేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈవిఎం గదులలో ఎక్సాస్ట్ ఫ్యాన్ ఉన్న ప్రదేశంలో బయటి వైపు మెస్ జాలి ఏర్పాటు చేయాలని, ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, పరిసరాల్లో చెత్త చేరకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. సంబంధిత రిజిస్టర్ లను పరిశీలించి తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సిహెచ్. స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, అగ్నిమాపక శాఖ అధికారి నాగరాజు, రాజకీయ పార్టీ ప్రతినిధులు ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పి. శ్రీనివాస్, బిజేపి పార్టీ ప్రతినిధి జి. విద్యాసాగర్, సి.పి.ఎం. పార్టీ ప్రతినిధి ప్రభాకర్, బి.ఆర్.ఎస్. పార్టీ ప్రతినిధి కె. ఉమా శంకర్, టి.డి.పి. పార్టీ ప్రతినిధి పి. కృష్ణప్రసాద్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి హుస్సేన్, అధికారులు, తదితరులు ఉన్నారు.

## కొండముచ్చుకు సాంప్రదాయంగా అంత్యక్రియలు చేసిన గ్రామస్తులు.

*రాజాపేట, డిసెంబర్ 20 ప్రభాతవార్త*

రాజాపేట మండలం బసంతాపురం గ్రామంలో మరణించిన కొండముచ్చు (కొండెంగ) కు గ్రామస్తులు సాంప్రదాయంగా అంత్యక్రియలు చేశారు. ప్రమాదవశాత్తు మరణించిన కొండముచ్చుకు పాడేకట్టి డప్పు చప్పుళ్లతో కొండముచ్చు మెడలో పూలమాలవేసి, పైన వస్త్రం కప్పి ఊరేగింపుగా స్మశాన వాటిక వద్దకు తీసుకెళ్లి ఖననం చేశారు. సాంప్రదాయంగా వస్తున్న ఆచారాన్ని బసంతపురం గ్రామంలో ప్రజలు నిర్వహించి తమ ప్రేమను చాటుకున్నారు.

## పల్లకి సేవ సందర్భంగా అన్నదానం చేసిన కనకరాజు

*రాజపేట, డిసెంబర్ 20 ప్రభాతవార్త*

రాజపేట మండలం దూది వెంకటపురం గ్రామంలో అయ్యప్ప స్వామి పల్లకి సేవ శుక్రవారం నిర్వహించారు. 16 ఈ సందర్భంగా అయ్యప్ప నామస్మరణతో గ్రామమంతా మార్మోగింది. ఈ కార్యక్రమం సందర్భంగా నక్కిర్త కనకరాజు అన్న ప్రసాద కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో గోపాల్ గౌడ్ గురు స్వామి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నక్కిర్త కనకరాజును పలువురు అభినందించారు.

## రాజపేటలో మృతురాలి కుటుంబానికి జైశ్రీరామ్ ఫౌండేషన్ సాయం.

*రాజపేట, డిసెంబర్ 20 ప్రభాతవార్త*

రాజపేట మండల కేంద్రానికి చెందిన బిర్రు పెద్ద శ్రీను తల్లి బిర్రు లలిత ఇటీవల మరణించగా జైశ్రీరామ్ ఫౌండేషన్ సభ్యులు ..5,000 ఆర్థిక సాయం చేశారు. కుటుంబాన్ని పరామర్శి ంచారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు దాచేపల్లి రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్, దాచేపల్లి శ్రీనివాస్, జన్నె సిద్ధులు, శంకర్, బీరప్ప, ఎక్కల దేవి శ్రీహరి, కుమ్మరి లక్ష్మణ్, కోయ మధు, మార్క శివకుమార్ తదితరులున్నారు. జై శ్రీరామ్ ఫౌండేషన్ ఉదారత పట్ల పలువురు అభినందించారు. బిరు శ్రీను కుటుంబ సభ్యులు బిర్రు బాలకిషన్ తదితరులు ఉన్నారు.

## ఇరుముడితో శబరి కి బయలుదేరిన చల్లూరు స్వాములు.

*రాజపేట, డిసెంబర్ 20 ప్రభాతవార్త*

రాజాపేట మండలం చల్లూరు గ్రామం నుండి శుక్రవారం అయ్యప్ప మాల ధారణ భక్తులు ఇరుముడి కట్టుకుని శబరిమల బయలుదేరారు. అయ్యప్ప స్వాములు సత్యనారాయణ గురుస్వామి, వెంకటేష్ గురుస్వామి, సామల రమేష్ గురుస్వామి. బొంత సుధాకర్ గురుస్వామి ఆధ్వర్యంలో శబరి యాత్రకు బయలు దేరారు. ఈ సందర్భంగా ఆలయంలో ఇరుముడి కట్టుకొని ప్రదర్శనగా స్వామివారి నామస్మరణతో వాహనంలో తరలి వెళ్లారు.

## బదిలీ టీచర్లకు ఘన సన్మానం

*రాజపేట, డిసెంబర్ 20 ప్రభాతవార్త*

రాజపేట మండల కేంద్రంలోని హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయినిలు కరుణ మంగలకు శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల భాస్కర్ అధ్యక్షతన ఆత్మీయ వీడ్కోలు సన్మాన మహోత్సవం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజాపేట మండల విద్యాధికారి చందా రమేష్ , గౌరవ అతిథిగా రాజపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు సట్టు జయంత , తాజా మాజీ మండల్ నోడల్ అధికారి బూరుగు మహేందర్ రెడ్డి ఉన్నారు.

## ఆలిండియా యూనివర్సిటీ రెజ్లింగ్ పోటీలకు జిల్లా క్రీడాకారులు ఎంపిక



కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 20 - (ప్రభాతవార్త):
నూతన సంవత్సరం జనవరి నెల 5వ తేదీ నుండి 8 వ తేదీ వరకు పంజాబ్ రాష్ట్రంలో జరిగే ఆలిండియా యూనివర్సిటీ రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలకు జిల్లాకు చెందిన ఎస్ .వినయ్. వై. జంపన్న ఎంపికయ్యారుఈనెల 14వ తేదీన వరంగల్ లో జరిగిన రాష్ట్ర జట్టు ఎంపిక పోటీలలో ఎస్ .వినయ్ ఫ్రీ స్టైల్ 85 కేజీల విభాగంలో, వై.జంపన్న 72 కేజీల ఫ్రీ స్టైల్ విభాగంలో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి గెలుపొంది రాష్ట్ర జట్టులో స్థానం పొంది ఆల్ ఇండియా యూనివర్సిటీ పోటీలకు అర్హత సాధించారుఈ క్రీడాకారులు గతంలో కూడా పలు రాష్ట్ర, జాతీయ స్థాయిలో యూనివర్సిటీ ,స్థాయిలలో ఛాంపియన్షిప్ పోటీలలో పతకాలు, బహుమతులు గెలుపొందారు వీరు వరంగల్ లో 15 రోజులపాటు రెజ్లింగ్ లో ప్రత్యేక శిక్షణ పొందనున్నారు ఆల్ ఇండియా యూనివర్సిటీ పోటీలకు ఎంపికైన ఎస్.వినయ్, వై. జంపన్న ను జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు శ్రీ నాగ సీతారాములు , అధ్యక్షులు టీ. దామోదర్, ప్రధాన కార్యదర్శి పి. కాశీ హుస్సేన్, ఉపాధ్యక్షులు ఐ.ఆదినారాయణ కోచ్ లు పి.నిహారిక ఏ.వెంకటప్రసాద్ పలువురు హర్షం వ్యక్తం చేశారు

## సింగరేణి డే సందర్భంగావెల్ బేబీ షో పోటీలు



రుద్రంపూర్, డిసెంబర్ 20 - (ప్రభాతవార్త):
కొత్తగూడెం ఏరియాలోని పనిచేస్తున్న ఉద్యోగస్తుల పిల్లలతో వెల్ బేబీ షో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిజిఎం (పర్సనల్), కొత్తగూడెం ఏరియా ముఖ్యఅతిథిగా విచ్చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కుటుంబ బంధాలపై అవగాహన కల్పించాలన్నారు. పిల్లలకు తల్లిదండ్రులు ఏది మంచిదో, ఏది చెడు తెలియజేయాలని అలాగే క్రమశిక్షణతో, మంచి ఆరోగ్యపు అలవాట్ల చిన్నతనం నుండే నేర్పించాలన్నారు. అలాగే ఈ పోటీలలో గెలుపొందిన వారికి 23.12.2024 సోమవారం న ప్రగతి వనం నందు జరుగు సింగరేణి దినోత్సవ వేడుకలలో బహుమతుల ప్రధానం జరుగునని మరియు ఈ వేడుకలకు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిజిఎం(పర్సనల్) గారితో పాటు డాక్టర్ ఎం పరుశురాములు, సీనియర్ పిఒ ఎం. మురళి, సేవ కోఆర్డినేటర్ సిహెచ్ సాగర్, సేవ సెక్రటరీలు అనిత, సేవ సభ్యులు మరియు పోటీలలో పాల్గొన్న చిన్నారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సేవాలాల్ బంజారా సంఘం సమావేశం

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 20 - (ప్రభాతవార్త):



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజవర్గంలో కొత్తగూడెం మండల కేంద్రంలో సేవాలాల్ బంజారా సంఘం సమావేశం నిర్వహించడ జరిగింది. ఈసమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు లావుడియా ప్రసాద్ నాయక్ మాట్లాడుతూ... సేవాలాల్ బంజారా సంఘం పదోవ వార్షికోత్సవ మహాసభ చలో హైదరాబాద్ సభను విజయవంతము చేయలని, ఏర్పడి పది సంవత్సరాలు పూర్తి చేసుకుంది అని దానిని పురస్కరించుకుని ఆదివారం ఉదయం 930 గంటలకు హైదరాబాద్ లో భారీ సభ నిర్వహించడం జరుగుతుందని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి సేవాలాల్ బంజారా సంఘం జిల్లా కమిటీ మండల కమిటీలు, గిరిజన గ్రామపంచాయితీ ప్రజలు గిరిజన విద్యార్థి నాయకులు గిరిజన తాండల నుండి నాయకులు తరలి రావాలని కోరారు.

## అసత్య ప్రచారాలపై చర్యలు తీసుకోవాలి.. షిరిడిలో సౌకర్యాలు పెంచాలి



సత్తుపల్లి డిసెంబర్ 20 ప్రభాత వార్త
షిరిడి సాయిబాబా పై కొందరు కావాలని చేస్తున్న అసత్య ప్రచారాలపై షిరిడి సంస్థాన్ ట్రస్ట్ బోర్డు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ మాజీ డైరెక్టర్ భీమిరెడ్డి పుల్లారెడ్డి ఇన్చార్జి కార్యనిర్వహణాధికారి విశ్వనాధ్ మధుల హనిక బజాజ్ కు శుక్రవారం ఉన్నత పత్రం అందించారు. తప్పుడు ప్రచారాల ద్వారా సాయినాధుని భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయన్నారు. కావాలని కొన్ని శక్తులు శ్రీ షిరిడి సాయి నాధుని చరిత్ర ను వక్రీకరించి వివిధ రకాల ప్రసార మాధ్యమాల ద్వారా చేస్తున్న ప్రచారానికి చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందన్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి షిరిడీకి వస్తున్న భక్తులకు వసతి సౌకర్యాలు మెరుగుపరచాలని కోరారు. దేవస్థానం ఆవరణలో పర్యావరణానికి పరిరక్షణకు విలువ ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని నిషేధించాలని, వీలైనంతవరకు ఆక్సిజన్ ఎక్కువ శాతం విడుదల చేసే మామిడి, రావి, వేప, నేరేడు, మారేడు, మర్రి వృక్షాలను పెంచాలని కోరారు. ఈ అంశాలను శిరిడి సంస్థాన్ ధర్మకర్తల మండలిలో చర్చించి సానుకూలమైన నిర్ణయాలను తీసుకుంటామని హామీ ఇచ్చారని పుల్లారెడ్డి తెలిపారు.

## వందేండ్ల సిపిఐ వేడుకను విజయవంతం చేయండి

### జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్



ఖమ్మం రూరల్ ప్రభాత వార్త :
ఈనెల 26న ఖమ్మం నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించనున్న( భారత కమ్యూనిస్టు) పార్టీ సిపిఐ శతవసంతాల వేడుకను విజయవంతం చేయాలని, సిపిఐ శ్రేణులకు జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఖమ్మం రూరల్ మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్డులో ముఖ్య కార్యకర్తలతో సమావేశాన్ని యుగేందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ వేడుకను ఎంతో అటహాసంగా నిర్వహించాలని సిపిఐ జిల్లా రథసారథి కామ్రేడ్ పోటు ప్రసాద్ అనుక్షణం పరితపించారన్నారు. అటువంటి నాయకుడు దురదృష్టవశాత్తు మనల్ని వీడిపోవడం ఎంతో బాధాకరం అన్నారు. కావున ఆయన ఆశించిన ఆశయాన్ని, నెరవేర్చాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త, నాయకునిపై ఉందన్నారు. మన ఈ ఎర్రని పండుగ మరింత ఎరుపెక్కేలా గ్రామాల్లో ఎర్రని తోరణాలతో అలంకరించుకోవాలని శాఖలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి, సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్, మండల సమితి సభ్యులు ఘనవరపు వీరన్న, మండల సమితి సభ్యులు వెంపటి సురేందర్, దండి రంగారావు, అక్కినపల్లి కరుణాచారి , బానోతు కృష్ణ, వెంపటి నరసింహారావు , వెంపటి రాము, బియ్యాల రాజు, కోట శ్రీనివాస్ రెడ్డి, లగిశెట్టి రమేష్, కోళ్ల రెడ్డి, షాహిన్ , యువజన సంఘం సభ్యులు మిరియాల నరుణ్ తేజ్, రెబ్బగొండ్ల గోపి, పానమాకుల కృపాకర్ , నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి





కారేపల్లి,డిసెంబర్ 20 ప్రభాతవార్త
బొలెరో వాహనం ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన శుక్రవారం మండల కేంద్రంలోని మధురానగర్ తండా సమీపంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే సింగరేణి మండల పరిధిలోని మధురానగర్ తండా కు చెందిన గుగులోత్ లక్ష్మి (55),భర్త దేశియాతో కలిసి పెన్షన్ డబ్బులు తీసుకోవడానికి కారేపల్లికి బయలుదేరగా మధుర నగర్ సెంటర్లో వాంకుడోత్ సాయి బొలెరో వాహనాన్ని అత్యంత వేగంగా రివర్స్ చేసే ప్రయత్నం లో వెనక టైరు గుగులోతుల లక్ష్మి పై నుండి వెళ్లడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందారు.తన భర్త దేశీయ ఫిర్యాదు మేరకు ఎస్సై రాజారాం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## 33 క్వింటాళ్ళ రేషన్ బియ్యం పట్టివేత

### - మిట్టపల్లిలో రేషన్‌షాప్ సీజ్





తల్లాడ, డిసెంబర్ 20, ప్రభాతవార్త
మండల పరిధిలోని మిట్టపల్లి గ్రామంలో ఓ రేషన్ దుకాణంలో నిబంధనలకు విరుద్ధంగా 33 క్వింటాళ్ళ రేషన్ బియ్యంకు బదులు వరి పొట్టు నిల్వచేయడంతో రెవెన్యూ సిబ్బంది షాప్‌ను తనిఖీ చేసి, డీలర్‌పై కేసు నమోదు చేశారు. రేషన్ దుకాణంలో బియ్యం నిల్వ చేసే గదిలో బియ్యం బస్తాలకు బదులు వరి పొట్టును నిల్వ ఉంచి రేషన్ అమ్ముతుండగా తహశీల్దార్ ఏ. వనజ ఆదేశాల మేరకు గిర్దావర్ ఖాజా మొయినుద్దీన్ షాప్‌ను తనిఖీ చేయగా బియ్యంకు బదులు వరి పొట్టు ఉండటంతో కేసు నమోదు చేశారు. సాధారణంగా రేషన్ షాప్ యాజమానులు కొందరు బియ్యం తరలించడం మామూలైతే దీనికి భిన్నంగా డీలర్ వినూత్నంగా బియ్యం సంచలని నమ్మబలికించడం కోసం వరి పొట్టును నిల్వ చేయడం రెవెన్యూ వర్గాల్లోనే చర్చనీయాంశమైంది.

## మంత్రి తుమ్మలను కలిసిన ఏఎంసీ చైర్మన్



సత్తుపల్లి డిసెంబర్ 20 ప్రభాతవా ర్త
రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్, సహకార,చేనేత మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ని సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గారి సమక్షంలో మర్యాదపూర్వకంగా శుక్రవారం కలుసుకున్న సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు బాగం ప్రభాకర్ చౌదరి.. అనంతరం వారు సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మరియు కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీలను సెకండ్ గ్రేడ్ నుండి స్పెషల్ గ్రేడ్ చేయాలని,రెండు మార్కెట్ కమిటీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, కొత్త చెక్ పోస్ట్ లను మంజూరు చేయాలని మంత్రివర్యులను కోరారు....




# కాంట్రాక్ట్ పద్ధతిలో వైద్యుల కొరకు ధరఖాస్తుల ఆహ్వానం

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*

వైద్య, ఆరోగ్య విభాగం జాతీయ ఆరోగ్య మిషన్ నందు ఆళ్లపల్లి, దమ్మపేట మాతా శిశు ఆరోగ్య ఎపిడమిక్ బృందంలో వైద్యాధికారి ఖాళీలను కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ చేయుటకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్హతలు ఎంబిబిఎస్, పట్టభద్రులై, మెడికల్ కౌన్సిల్ లో నమోదు చేసుకొని ఉండాలని, అభ్యర్థి వయస్సు 31 జూలై 2024 నాటికి 44 సంవత్సరాల లోపు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఏజెన్సీ ఏరియా గిరిజన అభ్యర్థులకు మరియు గతంలో గిరిజన ప్రాంతంలో పనిచేసిన అనుభవం గల వారికి నియామకంలో మొదటి ప్రాధాన్యత ఇవ్వబడునని, నియామకం ఒక సంవత్సరం కాంట్రాక్టు పద్ధతి పై తీసుకోవడం జరుగుతుందని అన్నారు. వైద్యాధికారి నెలసరి వేతనం రూ.52,000లు వరకు ఉంటుందని 23 సంవత్సరాల నుండి 44 సంవత్సరాలలోపు



వరకు వయసు ఉండాలని, చర్ల, ఆళ్లపల్లి మండలాల్లో పనిచేయవలసి ఉంటుందని అన్నారు. కావున అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు తమ జిరాక్స్ సర్టిఫికెట్ తో జతపరిచిన దరఖాస్తులను ఈ నెల 20 నుండి 27 సాయంత్రం 5 గంటలలోపు ఐటీడీఏ భద్రాచలం ప్రాంగణంలో గల అదనపు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో అందజేయాలని ఆయన తెలుపుతూ, గడువు తర్వాత వచ్చిన దరఖాస్తులు అంగీకరించబడవని ఆయన పేర్కొన్నారు.

## అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షా దేశానికి క్షమాపణ చెప్పాలి

**-సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీఆధ్వర్యంలో నిరసన**



*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

భారత పార్లమెంటు సాక్షిగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రజలకు క్షమాపణ చెప్పాలని, తక్షణమే మంత్రి పదవికి రాజీనామా చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సా రెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి లు డిమాండ్ చేశారు. సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో డా. బిఆర్ అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను అంబేద్కర్ అనే పేరును అనేకసార్లు సంబోధించాల్సిన అవసరం లేదని దానికి బదులు దేవుడిని తలుచుకుంటే స్వర్గం ప్రాప్తి లభిస్తుందని కించపరిచే విధంగా మాట్లాడిన అమిత్ షా ను దేశం క్షమించదని అన్నారు. ఆర్ఎస్ఎస్ మతోన్మాదశక్తి దేశంలో బిజెపిని నడిపిస్తుందని, రాజ్యాంగము స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని తీసుకురావాలని ప్రయత్నం చేస్తుందని దుయ్యబట్టారు. రాజ్యాంగంలో తొలగించే పుట్టలో భాగంగానే బిజెపి నేతలు ఇట్లాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. దేశంలో బడుగు బలహీన వర్గాలు ఆరాధించే దైవం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని అట్లాంటి భారత రాజ్యాంగ నిర్మాతను అవమానించడం దారుణమైన చర్యని, దేశం క్షమించదని తక్షణమే అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు, సున్నం గంగా,డి సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి, ఉస్తేల జ్యోతి, రాఘవయ్య, చాట్ల శ్రీను, జీవనజ్యోతి, అజయ్ కుమార్, కోరాడ శ్రీనివాస్, ఎస్ . డి .ఫిరోజ్, ఏ.జె.గౌతమి, మచ్చ రమాదేవి,కనక శ్రీ, శాఖ కార్యదర్శులు ఝాన్సీ, ధనలక్ష్మి, రామకృష్ణ, రాధా ఆదినారాయణ తదితరులు, పాల్గొన్నారు.

## వృద్ధులకు, దివాంగులకు దుప్పట్ల పంపిణీ

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి కార్యాలయం నందు చలి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని దివ్యాంగులకు, వృద్ధులకు కారు స్టాండ్ అధ్యక్షులు భాష్యం వెంకట రమణయ్య, మానవ హక్కుల జిల్లా కార్యదర్శి కిష్ట శ్రీనివాసరావు, వాల్మీకిల చేయూతతో శుక్రవారం దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత ప్రజా ఉద్యమ నాయకులు అలవాల రాజాపెరియార్ వహించగా ముఖ్య అతిధులుగా హాజరైన డాక్టర్ భానుప్రసాద్, ఈటె రాజేశ్వరరావు మాట్లాడు తూ..... భద్రాచలంలో తమకు ఉన్నదాంట్లో అందరికీ మానవత్వంతో చేయూతనివ్వడం అభినందనీయమని అన్నారు. భద్రాచలం పట్టణంలో ఉన్న మానవతావాదులు ముందుకొస్తే మరెన్నో కార్యక్రమాలు చేసేందుకు ఆస్కారం ఉంటుందని, దివ్యాంగులు వృద్ధులు పేదలు ప్రభుత్వాలు ఇచ్చే పెన్షన్ సరిపోక అనేక కష్టాలు పడుతున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్‌స్వామి, సేవాసమితి అధ్యక్షులు కొమ్మ గిరి వెంకటేశ్వర్లు, సభ్యులు అప్పన దాసు బాబు, ఆళ్ల సత్యనారాయణ, బర్ల జాన్ కుమార్, ఉంగుటూరు వీరరాఘవులు, మర్మ చిట్టిబాబు, వికలాంగులు వృద్ధులు మరియు పేదలు తదితరులు పాల్గొన్నారు.



## అమిత్ షాను మంత్రి పదవి నుంచి తొలగించాలి

*చర్ల,డిసెంబర్ 20,ప్రభాతవార్త :*



పార్లమెంటులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను అవమానపరిచిన అమితిషా ను కేంద్ర హోం మంత్రి పదవి నుంచి తొలగించాలని చర్ల జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు.శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ మాల మహానాడు జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఎడెల్లి గణపతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రచార కార్యదర్శి, తోటమల్ల రమణమూర్తి, రాష్ట్ర నాయకులు తడికల లాలయ్య కొంగురి నరసింహారావు, కొంగూరి రమణారావు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం అంబేద్కర్ సెంటర్ వద్ద చర్ల,భద్రాచలం ప్రధాన రహదారిపై రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించి అంబేద్కర్ ని అవమానించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా ను కేంద్ర మంత్రివర్గం నుంచి తొలగించాలని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్టాలు చేసే నిండు పార్లమెంటు సభలో కేంద్ర హోం మంత్రి అమితిషా అంబేద్కర్ అంబేద్కర్ అనడం వల్ల ఏమి వస్తుందని దేవుళ్లను పూజించడం వల్ల ఎక్కువ రోజులు బ్రతుకుతారని, అంబేద్కర్ ను అవమాన పరిచిన తీరు యావత్ సమాజం తలదించుకునేలా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అమితిషా అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలకు ప్రధాని మోడీ, బిజెపి నాయకత్వం వత్తాసు పలకడం సిగ్గుచేటన్నారు.భారత రాజ్యాంగం ద్వారా ఎన్నికై ఒక బాధ్యతగల పదవిలో ఉండి అంబేద్కర్, అంబేద్కర్ అని అవహేళన చేయడం అమితేషా కు తగదని హెచ్చరించారు. అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలను అమితిషా వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో దళిత సంఘల ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు సీనియర్ నాయకులు తోటమల్ల వరప్రసాద్, బోళ్ల వినోద్, తోటమల్ల గోపాలరావు, అధ్యక్షులు రుంజా రాజా, సీనియర్ నాయకులు కారంపూడి సాల్మన్ రాజ్, కొంగూరు సత్యనారాయణ, తోటమల్ల కృష్ణారావు, తోటమల్ల రవికుమార్, కాకర్ల జయరాజు, మేడబత్తిని శ్రీనివాసరావు,గుండ్ల అమర్, గుండ్ల రంజిత్, మైపా చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదానం నిమిత్తం విరాళం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి శుక్రవారం కొత్తగూడెంలోని చుంచుపల్లికు చెందిన కోడూరి రవికుమార్, స్వప్న దంపతులు రూ.లక్ష విరాళాన్ని సమర్పించారు. శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన వీరు ముందుగా ఈ విరాళాన్నిదేవస్థాన పర్యవేక్షకుడు లింగాల సాయిబాబాకు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. వేదపండితులు దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు.

## ఇందిరమ్మ రాజ్యంలో రోడ్డున పడుతున్న ఆదివాసీ గిరిజన ఉపాధ్యాయులు

**-ఐటిడిఏ ముందు ఉమ్మడి ఖమ్మం**

**జిల్లాలోని సీఆర్‌టీల నిరవధిక సమ్మె**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణంలోని ఐటీడీఏ గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు ఉపాధ్యాయులు డిమాండ్ల సాధన కోసం నిరవధిక సమ్మెను కొనసాగించారు. భద్రాచలం పట్టణంలోని బ్రిడ్జి సెంటర్ నుండి ఐటిడిఏ వరకు ర్యాలీగా ఐటిడిఏ ముందు ఉన్న టెంట్ లో నిరవదిక సమ్మెను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు అజ్మీరా శివ నాయక్ మాట్లాడుతూ ...ఇందిరమ్మ రాజ్యంలో ఆదివాసి గిరిజనులు మారుమూల ప్రాంతాల్లో విద్యను బోధించేటువంటి గిరిజన ఉపాధ్యాయులను రోడున్న నెట్టడం జరుగుతుందని, ప్రభుత్వం ఎన్నికల ముందు కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరేషన్ చేస్తామని హామీ ఇచ్చి అది నిలబెట్టుకోలేక పోయిందని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి 270 కాంట్రాక్టు ఉపాధ్యాయులు 65 ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్నారని, గత 20 సంవత్సరాల నుండి వారు సర్వీస్ కొనసాగిస్తున్న కూడా పాలక ప్రభుత్వాలు మారుతున్న గిరిజన ఉపాధ్యాయుల జీవితాల్లో మార్పు లేదని, దీని కారణంగా డిమాండ్ల సాధన కోసం ఉమ్మడి ఖమ్మం జిల్లా ఐటిడిఏ భద్రాచలం ముందు నిరవధిక సమ్మెను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సమాన పనికి సమాన వేతనం చెల్లిస్తూ మినిమం టైం స్కేల్‌ని ఇవ్వాలని, 61 సంవత్సరాలతో కూడినటువంటి ఉద్యోగ భద్రతను కల్పించాలని, కాంట్రాక్టు ఉపాధ్యాయులందరికీ హెల్త్ కార్డును మంజూరు చేయాలని, ప్రతి నెల ఒకటో తారీఖున గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలను ఇవ్వాలని, మహిళా టీచర్లకు ప్రసతి సెలవులను మంజూరు చేయాలని, మరణించినటువంటి ఉపాధ్యాయుల కుటుంబాలకు రూ.30 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు పసుపులేటి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి గుగులోతు రవికుమార్,ట్రెజరీ వెంకట్, ఐటీడీఏ ఇన్చార్జ్ రాజేష్,ఖమ్మం జిల్లా అధ్యక్షులు సక్రాం, వీరన్న, రాష్ట్ర నాయకులు హరీ రామ్ నాయక్,సర్వేశ్,మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు ఉద్యమానికి సంఘీభావంగా జిల్లా పరిషత్ చైర్మన్ మాజీ చంద లింగయ్య దొర, టిఎస్‌టిటిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్, హతిరం రామ్ నాయక్, కురుసం నరసింహారావు,తాతారావు, కొమరం బుచ్చయ్య,సురేష్ కోండ్రు రాంబాబు యుటిఎఫ్ జిల్లా నాయకత్వం సంఘీభావం తెలిపారు.



## యూటీఎఫ్ 6వ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలి



*కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 20 - ప్రభాతవార్త:*
ఈ నెల 28,29,30న నల్లగొండ లో జరిగే టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని లక్ష్మీదేవిపల్లి మండలం జెడ్పీహెచ్ఎస్ హేమచంద్రపురం పాఠశాలలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, థావుర్య జిల్లా కార్యదర్శి, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు, బి.నాగేశ్వరరావు ప్రధాన కార్యదర్శి, సురేష్ మండల కార్యదర్శి, అనసూయ మహిళా కన్వీనర్,కామ్రేడ్ మంగాదేవి మండల క్రీడా కన్వీనర్,కామ్రేడ్ రామారావు సీనియర్ నాయకులు, కామ్రేడ్ జరీనా సీనియర్ నాయకులు, కామ్రేడ్ ఆదిలక్ష్మి, కామ్రేడ్ స్వర్ణ కుమారి, ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో తిధి భోజనం...



*కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 20 - ప్రభాతవార్త:*
ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో గల రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నేడు తిధి భోజనం నిర్వహించారు.పాఠశాల సకల సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులంతా కలిసి సహపంక్తి భోజనం చేశారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం మరియు ఆరోగ్యాన్ని బలాన్ని కలిగిస్తుంది.కావున సమతుల్య ఆహారాన్ని అందించేలా ప్రతినెలా ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు హెచ్ఎం ప్రభుదయాల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఈవో వెంకటేశ్వరచారి పాల్గొని పాఠశాల పనితీరును అభినందించారు. అనంతరం కొత్తగూడెం మండలంలో మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులలో బీద మహిళలను గుర్తించి వారికి నూతన వస్త్రాలను విద్యాశాఖాధికారి యం.ప్రభుదయాల్ బహుకరించారు.

## 11వ రోజు దీక్షలో సమగ్ర శిక్ష ఉద్యోగులు





*కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 20 - ప్రభాతవార్త:*
విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతిలోనే ఉంది అనడానికి నేనే ప్రత్యక్ష సాక్షిని అని ఎందుకంటే రాజకీయాలలోకి రాకముందు నేను కూడా విద్యారంగంలోనే ఉన్నానని మీ కష్టాలు బాధలు నాకు కూడా తెలుసునని మరీ ముఖ్యంగా కేజీబీవి ఉద్యోగుల కష్టాలు కూడా బాగా తెలుసునని సుమారు 300 మంది ఆడపిల్లల సంరక్షణ బాధ్యత చూసువడం అనేది మాములు విషయం కాదని అలాంటి మీ పట్ల ప్రభుత్వం బాధ్యత లేకుండా నిర్లక్ష్య ధోరణితో నడవడం అనేది పద్ధతి కాదని, ఇక్కడ ఉన్న సమగ్ర శిక్ష లోని ఉద్యోగులు ఈరోజు కార్యాలయాలలో లేకపోతే కార్యాలయాలు అన్ని వెల వెల బోతున్నాయని పని చేసే నాధుడు కూడా లేదని తెలియజేశారు.గౌరవ ముఖ్యమంత్రి గారు మీ నోటితో మీరు ఇచ్చిన హామిని నిలబెట్టుకోవాలని ఈరోజు కె జి బి వి లలో విద్యా బోధన పూర్తిగా ఆపేసి ఉపాధ్యాయులు రోడ్డున పడడం ఫలితంగా విద్యార్థులు నష్టపోతున్నారని, ఇప్పటికే పరీక్షల తేదీలు ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందేనని వెంటనే వీరి సమస్యలు పరిష్కరించి సమ్మె విరమణ చేసే దిశగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని సూచించారు.సమాఘీభావం తెలియజేసిన పి ఓ వై, పి ఓ డబ్ల్యూ, పి వై ఎల్, ఏ ఐ పి కే ఎస్ పి ఓ డబ్ల్యూ రాష్ట్ర మాజీ కార్యదర్శి చంద్రా అరుణ మాట్లాడుతూ గద్దెనెక్కక ముందు మాట్లాడడం కాదు ముఖ్యమంత్రి గారు గద్దెనెక్కాక మీరేం చేశారు అనేది చాలా ముఖ్యమని తెలియజేశారు. కార్యక్రమం లో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మోహన్, చందు మహిళా అధ్యక్షులు యం. తులసి కార్యనిర్వాహక అధ్యక్షులు సిద్దు నాయకులు వనమా సురేష్, అర్జున్, కిషన్, పార్వతి, దేవి మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

## అమిత్ షా తక్షణమే రాజీనామా చేయాలి



*జూలూరుపాడు, డిసెంబర్ 20 - ప్రభాతవార్త:*
భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తక్షణమే రాజీనామా చేయాలని వేల్పుల నరసింహారావు డిమాండ్ చేశారు. ఆ మహానుభావుడు వల్లే భారత రాజ్యాంగం రూపొందించబడిందని అందులో ఉన్న చట్టాలు శాసనాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయని , ప్రతి ఒక పౌరుడు స్వేచ్ఛగా బతుకుతున్నారంటే ఆయన బిక్షే అని కొనియాడారు. శుక్రవారం చంద్రుగొండ క్రాస్ రోడ్ నందు గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు, మండలం కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జితో నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో నర్వనేని పుల్లారావు, కొల్లిపాక వెంకటేశ్వర్లు, రామ్ శెట్టి నాగేశ్వరరావు, ఇల్లంగి సుందర్, బోడ నాగరాజు, దాసరి నాగయ్య, ఇడుపుల రాజు, సిపిఐ ఎంఎల్ పార్టీ నాయకులు గోపాల్ రావు పూర్ణయ్య, కత్తి గోపి తదితరులు పాల్గొన్నారు

## అనం తారం గ్రామాన్ని సందర్శించిన జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్



*జూలూరుపాడు, డిసెంబర్ 20 - ప్రభాతవార్త:*
మండల పరిధిలోని అనంతరం గ్రామంలో శుక్రవారం జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ ఎల్ భాస్కర్ నాయక్ సందర్శించారు. ఇటీవల మండలంలో కిడ్నీ వ్యాధితో వరుస మరణాలు జరుగు తున్నాయని సమాచారంతో స్థానిక వైద్యాధికారి సిబ్బందితో గ్రామంలో పర్యటించి క్యాంపును ఏర్పాటు చేశారు తాగునీటి పరీక్షలు రక్తం నమూనాలు సేకరించారు ఈ సందర్భంగా గ్రామంలో కిడ్నీ సంబంధిత వ్యాధుల బారిన పడిన వారిని కలిసి వివరాలను అడిగి తెలుసుకున్నారు . దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధుల బారిన పడకుండా వారి ఆహారపు అలవాట్లు జీవనశైలి విధానంలో మార్పులు రావాలని తగు సూచనలు ఇచ్చారు అదేవిధంగా తాగేటువంటి నీరు నీటి నమూనాను సేకరించి పరీక్షించడం జరిగిందని త్రాగునీరు శాంపిల్స్ సాధారణంగా నిర్ధారణ అయినది. త్రాగు నీటిలో ఏ విధమైనటువంటి క్లోరైడ్ గానీ ఫ్లోరైడ్ గాని బార లోహాలు అయినటువంటి ఆ గాని ల్సి లేవని పరీక్షల్లో తెలిందన్నారు పంచాయతీ శాఖతో కలిసి ఇంకా తగు 10 రకాల నీటి నమూనాలను సేకరించి ల్యాబ్ కు పంపించమనిఅదేవిధంగా రక్తపు నమూనాలను కూడా సేకరించమని వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిని ఆదేశించారు అదేవిధంగా గ్రామస్తులు మద్యం పానం గుట్కాలు జర్దాలు అలవాటు చేసుకుని రోగాల బారినపడకుండా మెరువైనటువంటి జీవన విధానాలను పాటించాలని సూచనలు చేశారు గ్రామీణ ప్రాంతంలో వైద్య సేవలు అందిస్తున్న పీఎంపీలు ఆర్ఎంపీలు వారి స్థాయిని మించి వైద్యం చేయరాదని ఆదేశించారు అధికంగా యాంటీబయాటిక్స్ అధిక మోతాదులో ఒకే రోజు రెండు మూడు డోసులు సిఫారసు చేయడం పెయిన్ కిల్లర్ ఇంజక్షన్ ఎక్కువగా ఇవ్వడం స్థిరాయిడ్ ఇంజక్షన్లు ఇవ్వడం ఐవీ ఫ్లూయిడ్స్ పెట్టడం వారి స్థాయికి మించి వైద్యం ఇవ్వడం వలన కిడ్నీలు త్వరగా డ్యామేజ్ అయ్యే ప్రమాదం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ బాలాజీ నాయక్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ విదిదీ డాక్టర్ మధు వరుణ్ మండల వైద్యాధికారి డాక్టర్ బి వెంకటేశ్వర్లు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసరు రామకృష్ణ తిప్పి సావిత్రి మరియు ఆశ ఝాన్సీ పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## చేతక్ షోరూంను ప్రారంభించిన జిల్లా ఎస్పీ





*లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 20 - ప్రభాతవార్త:*
సాయి అంజన మోటార్స్ ఆధ్వర్యంలో లక్ష్మీదేవిపల్లి లో చేతక్ షోరూంను శుక్రవారం ఎస్పీ రోహిత్ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రస్తుత పరిస్థితులు కాలుష్యాన్ని నియంత్రించేందుకు.. మార్కెట్లో రకరకాల మోడల్స్ తో ఎలక్ట్రికల్ స్కూటీలు వస్తున్నాయి. బజాజ్ కంపెనీ చేతక్ ను మార్కెట్ లో తీసుకోరావడం మంచి శుభ పరిణామం అని అన్నారు. అనేక ఫీచర్లతో చేతక్ వినియోగదారులను ఆకర్షిస్తుందని షోరూం అధినేత ఆకుల శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ఏఎస్ఎం ప్రవీణ్.. ఈ కార్యక్రమంలో కోనేరు చిన్ని, పళ్ళబోతు వాసు ,కొత్తగూడెం కు చెందిన ప్రముఖులు. రాజకీయ నాయకులు.వ్యాపారస్తులు షోరూం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ భద్రత కల్పించాలి...



*లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 20 - ప్రభాతవార్త:*
ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ ఉపాధ్యాయులు భద్రాచలం ఐటీడీఏ కార్యాలయం ముందు సమ్మె చేపట్టారు. గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమం పాఠశాల కాంట్రాక్టు ఉపాధ్యాయ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు బి సక్రాం ల ఆధ్వరంలో ఐటిడిఏ భద్రాచలం ఎదురుగా నిరవధిక సమ్మెలో పాల్గొనేందుకు భద్రాచలం బ్రిడ్జి నుండి ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి మార్కెట్ సెంటర్ లో మానవహారం నిర్వహించారు. అనంతరం ఐటిడిఏ ప్రాంగణం ఎదురుగా నిరసన సమ్మె చేపట్టారు. ఈ కార్యక్రమంలో భద్రాది కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పి శ్రీను, ఖమ్మం జిల్లా అధ్యక్షులు సక్రం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రవికుమార్, రాష్ట్ర నాయకులు శివనాయక్, మహిళా అధ్యక్షురాలు పాంచాలి కమల, జిల్లా రాష్ట్ర నాయకులు, వీరన్న, రూప్లా, వెంకటేష్, రాజేష్, రవి, బాబురావు, కేసీఆర్, సరేష్, హరిరాం, రాందాస్, మంగీలాల్, నిర్మల, సునీత, వెంకటరమణ, రాము, బుచ్చయ్య, లక్ష్మణ్, నరసింహారావు, రమేష్, కృష్ణమూర్తి, రమేష్ ,వీరన్న, జోహార్, బావుసింగ్ ,నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## కల్వర్టును ఢీకొట్టిన..కావేరి ట్రావెల్స్ బస్సు

**-ఇద్దరికి తీవ్రగాయాలు, మరో 8మందికి స్వల్ప గాయాలు**

*మిర్యాలగూడ, డిసెంబర్ 20 ప్రభాతవార్త*
ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు కెనాల్ కల్వర్టును ఢీకొట్టగా పలువురు గాయపడ్డారు. ఈ ఘటన శుక్రవారం తెల్లవారుజామున మిర్యాలగూడ పట్టణంలోని నార్కట్పల్లి-అద్దంకి హైవేపై నందిపాడ్ జంక్షన్ సమీపంలో చోటు చేసుకుంది. స్థానికులు, టూటౌన్ సిఐ పి.నాగార్జున తెలిపిన వివరాల ప్రకారం.. ఏపిలోని ప్రకాశం జిల్లా కందుకూరు నుండి వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు 30మంది ప్రయాణిలతో హైద్రాబాద్కు బయలుదేరింది. ఈ క్రమంలో మిర్యాలగూడ పట్టణంలోని నందిపాడ్ సమీపంలోకి చేరుకోగానే ..డ్రైవర్ నిద్రమత్తు కారణంగా రోడ్డు పక్కకు వేగంగా దూసుకెళ్లి కల్వర్టును బలంగా ఢీకొట్టింది.

# ఆకాంక్షిత జిల్లాల కలెక్టర్లతో

## నీతి అయోగ్ సీఈవో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం

*కొత్తగూడెం, డిసెంబర్ 20 - ప్రభాతవార్త:*



ఆకాంక్షిత జిల్లాల కలెక్టర్లతో నీతి అయోగ్ సీఈవో బి.వి.ఆర్ సుబ్రహ్మణ్యం శుక్రవారం ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 112 ఆకాంక్షిత జిల్లాలు మరియు 500 ఆకాంక్షిత మండలాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీతి అయోగ్ సీఈవో బి.వి.ఆర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ జూలై 1 నుండి సెప్టెంబర్ 30 వరకు జరిగినటువంటి సంపూర్ణత అభియాన్ కార్యక్రమాలను అన్ని ఆకాంక్షిత జిల్లాలు మరియు ఆకాంక్షిత మండలాలు విజయవంతంగా పూర్తి చేశాయని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యా, వైద్యం,ఆరోగ్యం మరియు వ్యవసాయ రంగాలలో ఇచ్చినటువంటి లక్ష్యాలను సంపూర్ణంగా సాధించగలిగాము అని తెలిపారు. ఆకాంక్షిత జిల్లాల అభివృద్ధిలో భాగంగా చేపట్టిన ప్రాజెక్టులను వచ్చే సంవత్సరం ఫిబ్రవరి లోపు పూర్తి చేయాలని అన్ని ఆకాంక్షిత జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. ఆకాంక్షిత జిల్లాల మరియు మండలాల అభివృద్ధికి మరింత ప్రోత్సాహం అందిస్తామని ఆయన తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ ఆకాంక్షిత జిల్లా మరియు ఆకాంక్షిత మండలమైన గుండాల లో సంపూర్ణత అభియాన్ కార్యక్రమం ద్వారా చేపట్టే అభివృద్ధి పనుల పురోగతిపై నివేదికలు సమర్పించాలని, త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో సిపిఓ సంజీవరావు మరియు యాస్పిరేషన్ బ్లాగ్ ప్రోగ్రాం ఫెలో నవనీత్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంట్లో ఒక మహిళ తప్పనిసరిగా

# స్వయం సహాయక సంఘ సభ్యురాలై ఉండాలి

### - డి ఆర్ డి ఓ విద్యా చందన

*కొత్తగూడెం, డిసెంబర్ 20 - ప్రభాతవార్త:*





జిల్లాలో ప్రతి ఇంట్లో ఒక మహిళ తప్పనిసరిగా స్వయం సహాయక సంఘ సభ్యురాలై ఉండాలని డి ఆర్ డి ఓ విద్యాచందన అన్నారు. శుక్రవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లాలో సెర్ప్ కార్యక్రమాలపై మండల ఏపీఎంలో మరియు సీసీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా డి ఆర్ డి ఓ విద్యా చందన మాట్లాడుతూ గ్రామాల్లోని అన్ని అవసరాలను గుర్తించి వాటికి అనుగుణంగా కార్యక్రమాలు రూపొందించాలని అన్నారు. మహిళా గ్రూపులను, గ్రూపులలోని మహిళలను ఎంపిక చేసి వారి సామర్థ్యం, ఆసక్తి ప్రకారం వారికి పథకాలు అమలు చేయాలని అని అన్నారు. ఎక్కువ మందికి ఉపాధి కల్పించే లాగా కార్యక్రమాలు ఉండాలని, అన్ని మహిళా గ్రూపులు కచ్చితంగా క్రియాశీలకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి మహిళా సంఘం అభివృద్ధి చెందేలా వ్యాపార అంశాలపై వారికి చైతన్యం కల్పించాలని అన్నారు. ప్రతి ఇంట్లో ఒక మహిళ తప్పనిసరిగా మహిళా సంఘ సభ్యురాలిగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్వయం సహాయక సంఘంలో లేని మహిళలను గుర్తించి వారిని మహిళా సంఘాలలో వేరే విధంగా అవగాహన కల్పించాలన్నారు. సి. ఐ. యఫ్ బ్యాంక్ లింకేజ్ పూర్తి చేయాలన్నారు. ఏపీఎంలు మరియు సీసీలు వారి నెలవారి లక్ష్యాలను 100 సాధించాలని డి ఆర్ డి ఓ విద్యాచందన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు డి ఆర్ డి ఓ, శ్రీనిధి రీజనల్ మేనేజర్, డీపీఎంలు మరియు ఏపీఎంలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వృత్తి శిక్షణ తరగతులు ప్రారంభం



*రుద్రంపూర్, ప్రభాతవార్త:*

సింగరేణి సేవా సమితి కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో ఉచిత వృత్తి శిక్షణ తరగతులను కొత్తగూడెం ఏరియా సింగరేణి సేవ సమితి అధ్యక్షురాలు శ్రీమతి జి. మధుర వాణి షాలెం రాజు ప్రారంభించారు. ఆర్.సి.ఓ.ఏ క్లబ్ నందు కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్, గౌతమ్ పూర్ మరియు ధన్బాద్ సేవా సభ్యులతో ఉచిత వృత్తి శిక్షణ తరగతులను( టైలరింగ్, మగ్గం వర్క్, బ్యూటిషన్) కొత్తగూడెం ఏరియా సింగరేణి సేవ అధ్యక్షురాలు శ్రీమతి జి. మధుర వాణి షాలెం రాజు గారు ప్రారంభించడం జరిగింది. సింగరేణి సేవా అధ్యక్షురాలు మాట్లాడు తూ సింగరేణి సంస్థ అందిస్తున్న సేవలను కొనియాడారు. మరియు సింగరేణి సేవా సమితి ద్వారా ఈ ఉచిత వృత్తి శిక్షణ తరగతులకు హాజరై నిరుద్యోగ మహిళలు మరియు గృహిణులు వారి కుటుంబాలకు ఆర్థిక లబ్ధిని చేకూర్చాలన్నారు మరియు వారు ఈ శిక్షణ తరగతులకు శ్రద్ధగా హాజరై నేర్చుకోవాలని మరియు ఇతరులకు నేర్పించాలన్నారు. మరియు నూతన వృత్తి శిక్షణ తరగతులను ప్రారంభించాలని అధికారులకు తెలియజేశారు సింగరేణి సంస్థ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధిని శిక్షణను పొంది ఆర్థిక లబ్ధిని పొందవలసిందిగా సేవా సభ్యులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమములో కొత్తగూడెం ఏరియా సింగరేణి సేవా అధ్యక్షురాలు శ్రీమతి జి. మధుర వాణిషాలెం రాజు పాటు పద్మజా కోటిరెడ్డి, డిజిఎం (పర్సనల్) బి.శివ కేశవరావు, సీనియర్ పిఓ. ఎం.మురళి, సింగరేణి సేవా కోఆర్డినేటర్ సిహెచ్. సాగర్, సింగరేణి సేవా సెక్రటరీ వై.అనిత, శిక్షణ తరగతులు ఇచ్చు ఫ్యాకల్టీ మరియు ఇతర సేవ సభ్యులు పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ**

## అమిత్ షా భారత ప్రజలకు క్షమాపణ చెప్పాలి



*చంద్రుగొండ ప్రభాతవార్త*

మాల మహానాడు నాయకులు శుక్రవారం చంద్రుగొండ.లో ఉదయం చంద్రుగొండ ప్రధాన సెంటర్లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై ఏక వచనంతో వ్యంగంగా మాట్లాడిన కేంద్ర మంత్రి అమిత్ షా వ్యాఖ్యలను నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహం ముందు శాంతియుత నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా బడుగు.శంకర్, దాసరి. రామారావులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం పై ప్రమాణం చేసి పదవిని అధిరోహించిన మంత్రి వ్యాఖ్యలు సమర్ధనీయం కాదని, ఇలాంటి వ్యాఖ్యలు వెనుకకు తీసుకొని యావత్ జాతికి క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని వారు అన్నారు ఈ వ్యాఖ్యలకు నిరసనగా మంత్రి దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది.కావాలని చట్టసభలో సమస్యలపై మాట్లాడకుండా, వారి మనసులో ఉన్న మనువాద భావాలను చట్టసభలో రుద్దడం కోసం ప్రయత్నం చేస్తున్నారని వారు అన్నారు. భారత దేశం లౌకిక దేశం, తాడితులు, పీడితులు, అల్ప సంఖ్యాక వర్గాలు, మైనారిటీలు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల, మహిళ హక్కుల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను విమర్శిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బడుగు. రాములు, బేతి. నాగబాబు, బడుగు .గణేష్, దాసరి. క్రాంతి, బేతి. వంశీకృష్ణ, బడుగు. అఖిల్, బేతి. దాసు ఆటో యూనియన్ నాయకులు అన్వర్ హుస్సేన్, పిచ్చయ్య, రాంబాబు, నరసింహారావు, బర్ల. నరసింహ, పుల్లయ్య, శాంతారావు, బాబు తదితరులు పాల్గొన్నారు..

## ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్





*చంద్రుగొండ ప్రభాతవార్త*

ఇందిరమ్మ ఇళ్ల సర్వేను అధికారులు పగడ్బందీగా నిర్వహించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ ఆదేశించారు. శుక్రవారం తిప్పనపల్లి రెవిన్యూ గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆన్ లైన్ ద్వారా నమోదు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను ఆయన స్వయంగా పరిశీలించారు. ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇళ్లకు నేరుగా వెళ్లి ఇందిరమ్మ ఇళ్ల ఆన్ లైన్ సర్వే ప్రక్రియ చేపట్టడం జరిగిందన్నారు. సర్వేలో పాల్గొంటున్న అధికారులు ఎలాంటి తప్పులు లేకుండా సర్వేను పగడ్బందీగా నిర్వహించాలన్నారు. చంద్రుగొండ మండల వ్యాప్తంగా 9048 మంది ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. వాటిలో ఇప్పటివరకు 3100 మంది దరఖాస్తులను అధికారులు అన్ లైన్ సర్వే పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ నెల 31వ తేదీ లోపు ఇందిరమ్మ ఇళ్ల సర్వే 100 శాతం పూర్తవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి సంధ్యారాణి, ఎంపీడీవో బయ్యారపు అశోక్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఎస్కే అక్బర్ బాబా, సీనియర్ అసిస్టెంట్ రఘు, సర్వేయర్, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఊరు..వాడ మతసామరస్యం వెల్లివిరియాలి సమాజహితం కోసం కలిసి ముందుకెళదాం

### - సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 20 - ప్రభాతవార్త:*

ప్రజాసామ్య భారత దేశంలో కులమతాలకతీతంగా అన్ని పండుగలను కలిసికట్టుగా జరుపుకొని ఐక్యతను చాటాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా కోరారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని ఫాస్టర్ల సంఘాల సహకారంతో బైబిల్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం కొత్తగూడెం ప్రధాన రహదారిలో ఖివాకింగ్ క్రిస్మస్ ర్యాలీఖిని నిర్వహించారు. ర్యాలీ ప్రారంభ సందర్బంగా ఏర్పాటు చేసిన సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ అనాదిగా కలిసి మెలిసి జీవిస్తున్న ప్రజలను కొందరు స్వార్ధ రాజకీయాలకోసం కులాలు, మతాల మధ్య చిచ్చుపెడుతున్నారని, ఇలాంటివారిపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు సేవాభావం, ఆధ్యాత్మికతను అలవర్చుకుంటే సమాజం శాంతియుతంగా ముందుకు సాగుతుందని, త్వద్వారా దేశం అభివృద్ధి సాధిస్తుందన్నారు. ప్రతిఒక్కరు సమాజహితం కోసం పాటుపడాలని సూచించారు. వచ్చే క్రిస్మస్ పండుగను క్రైస్తవ కుటుంబాలు సంతోషంగా జరుపుకోవాలని కోరారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సూచనతో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న చర్చిలవద్ద కలవాల్సిన సదుపాయాలను అధికారులు కల్పిస్తారని తెలిపారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోను ప్రతిభ చాటాలి...



*పాల్వంచ టౌన్, డిసెంబర్ 20 - ప్రభాతవార్త:*

విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసిస్తూనే, క్రీడల్లోనూ ప్రతిభ చాటి, జాతీయస్థాయి గుర్తింపు పొందాలని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడల్లో భాగంగా శుక్రవారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధి శ్రీనివాస కాలనీలోని క్రీడా మైదానంలో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. కేటీపీఎస్ విద్యుత్ కళాభారతి లో ఫుట్ బాల్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ... క్రీడల వలన శారీరక, మానసిక ఆరోగ్యం చేకూరుతుందని అన్నారు. విద్యార్థులు క్రీడల్లో రాణించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పేరును జాతీయస్థాయిలో నిలపాలని కొత్వాల అన్నారు. అథ్లెటిక్స్ లో నేషనల్ లెవెల్ లో రెండవ స్థానం పొందిన శ్రీతేజ ను అభినందించిన కొత్వాల, క్రీడాసంఘాలు, అధికారులు ఇటీవల భువనేశ్వర్ లో జరిగిన నేషనల్ అథ్లెటిక్స్ లో రెండవ స్థానం పొందిన, జిల్లాకు చెందిన గి శ్రీతేజ ను కొత్వాల తోపాటు పలువురు అభినందించారు. గి శ్రీతేజ కు పథకం ఇచ్చి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో డీవైఎస్వో పరంధామరెడ్డి, సింగరేణి జనరల్ మేనేజర్ (ఎడ్యుకేషన్) బి. శ్రీనివాస్, మున్సిపల్ కమీషనర్ సుజాత, ఫరీద్, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ బి యుగంధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, చైర్మన్ మహిధర్, కార్యదర్శి రాజేంద్రప్రసాద్, జిల్లా షటిల్ బాడ్మింటన్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ శ్రీదేవి, గిరిజన నాయకులు ఆరెం ప్రశాంత్, కోచ్ నాగేందర్, ఫుట్ బాల్ కోచ్ ప్రేమ్ కుమార్, కచ్చా నరేష్, అరుణ్ కుమార్, పాల్గొన్నారు.

## ధాన్యం చెక్ పోస్ట్ కేంద్రాన్ని తనిఖీ చేసిన అధికారులు



*బోనకల్, ప్రభాతవార్త,,*

మండల పరిధిలోని చోప్పట్లపాలెం గ్రామంలో ధాన్యం చెక్పోస్ట్ కేంద్రాన్ని శుక్రవారం మండల తాసిల్దార్ అనిశెట్టి పున్నమ్ చందర్ తన బృందంతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ.. ఆంధ్ర నుంచి సరిహద్దు చెక్పోస్ట్ ను తప్పించుకొని అడ్డదారుల్లో ధాన్యాన్ని తరలించే దిశగా ప్రయత్నాలు చేస్తున్నారని, దళారులు మరిన్ని అడ్డదారులు వెతుకుతున్నారని, ధాన్యం రాత్రి వేళల్లో ధాన్యాన్ని తరలించే అవకాశాలు ఉన్నాయని, కావున అధికారులు రాత్రి వేళల్లో బందోబస్తును పటిష్టంగా నిర్వహించాలని, ప్రధానంగా రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన ఏపీ నుండి ధాన్యం వచ్చే అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, చెక్ పోస్ట్ వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, తనిఖీ చేసే వాహనాల నంబర్లను రికార్డులలో నమోదు చేయాలని, డ్యూటీలో ఉన్న అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి ఇబ్బందులు ఉన్న వెంటనే సమాచారం అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్ గూగుల్ లక్ష్మణ్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## సర్వే లో పాల్గొన్న ఉపాధ్యాయులకు అటెండెన్స్ సర్టిఫికెట్లు ఇవ్వాలి



*చింతకాని డిసెంబర్ 20 ప్రభాతవార్త...*

.సమగ్ర సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు అటెండెన్స్ సర్టిఫికెట్ ఇవ్వాలని టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు తోటకూరి శ్రీనివాసరావు ఒదార్పు నాగేశ్వరావు గారు పేర్కొన్నారు స్థానిక తాసిల్దార్ కి తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ చింతకాని మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వే ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టి విజయవంతం చేసి ఉపాధ్యాయులందరికీ కూడా సకాలంలో ఎన్యూమరేషన్ సంబంధించిన అమోంట్ విడుదల చేయాలని వారు తెలిపారు సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు వెంటనే అటెండెన్స్ సర్టిఫికెట్లు అందజేయాలని వారు కోరారు

## టీ యూనిట్ షాప్ ప్రారంభం





*చింతకాని డిసెంబర్ 20 ప్రభాతవార్త*

మహిళలు స్వశక్తితో ఎదిగినప్పుడే పరిపూర్ణ అభివృద్ధి చెందుతారని చింతకాని శిక్షణ ఎస్సై రమేష్ తెలిపారు మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో ఇందిర క్రాంతి పథకం ద్వారా ఏర్పాటుచేసిన స్త్రీ టి యూనిట్ షాపును శుక్రవారం వారు ప్రారంభించారు ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ సెర్ప్ ద్వారా నిరుపేదలైనటువంటి మహిళలకు జీవనోపాధి కల్పించడం ఎంతో అభినందనీయమన్నారు ఇట్టి స్త్రీ టీ షాపును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం తిరుమలరావు సిసి మమత షాప్ యజమాని జొన్నలగడ్డ మల్లేశ్వరి వివోఏలు తదితరులు పాల్గొన్నారు




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## తోటి వారిని ప్రేమించడమే యేసు చూపిన మార్గం

### సెమీ క్రిస్మస్ వేడుకల్లో పైడిపల్లి కిషోర్ కుమార్,

*బోనకల్: ప్రభాతవార్త,,*



తోటి వారిని ప్రేమించడంతోపాటు దయ, స్నేహ, సాయం చేసే గుణాలతో మెలగాలనేదే ఏసు చూపిన మార్గమని టిపిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అన్నారు. మండలం లోని జెఎల్ఎఫ్ కల్వరిలో పాస్టర్ సుంకర యేసుబాబు ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా గురువారం రాత్రి నిర్వహించారు. అనంతరం పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు లు సంఘ పెద్దలతో కలిసి నూతన వస్త్రాలు క్రైస్తవ భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ... అందరినీ కలుపుకొని, నిస్వార్థమైన శ్రద్ధను ప్రదర్శించాలని, అణగారిన, పేద, జబ్బుపడిన, వికలాంగులకు, ఒంటరి, అపరిచితులకు, పిల్లలకు సహాయం చేయడం వంటి వాటిలో యేసు బోధించిన ముఖ్య అంశాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కల్వరి పరిచారకులు పెద్దలు తోటపల్లి ఏసు, వెంగళ ప్రసాద్, దుంపల విజయరాజు, బండి షద్రక్ పరిచారకులు వేము కిషోర్, యాకోబు యూత్ సభ్యులు మరియు సంఘ విశ్వాసులు, చిన్నారులు క్రైస్తవ భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

## ఎఫ్ పి సి, సీఈఓ పోస్ట్ కు దరఖాస్తు చేసుకోండి

*. బోనకల్, ప్రభాతవార్త,,*

బోనకల్ మహిళా రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ కు తాత్కాలిక పద్ధతిలో ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సీఈఓ) గా పనిచేసేందుకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆ కంపెనీ చైర్మన్ షేక్.రెహనా,ఏపీఎం వై.పద్మలత తెలిపారు. కనీస అర్హతలు బీఎస్సీ అగ్రికల్చర్,అగ్రికల్చర్ బిజినెస్ మేనేజ్మెంట్, అగ్రికల్చర్ మార్కెటింగ్,డిప్లమో తత్సమాన అర్హతలు కలిగిఉండాలి ,కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి , 35 ఏళ్ల లోపు వయసున్న అభ్యర్థులు ఈనెల 28 తారీకున శనివారం సాయంత్రం 5 గంటల లోపు ఐకెపి స్నేహాంజలి మండల సమాఖ్య కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఎఫ్ పి సి లో వాటాధనం కలిగిన కుటుంబ సభ్యులకు, ఎస్ హెచ్ జి సభ్యులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడుననీ తెలియజేశారు.

## అమ్మ ఆదర్శ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

*చింతకాని డిసెంబర్ 20 ప్రభాతవార్త*



మండలంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ బిల్లులు వెంటనే విడుదల చేయాలని టి ఎస్ యూటీఎఫ్ మండల కార్యదర్శి తోటకూరి శ్రీనివాసరావు కోరారు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చింతకాని ఎంపీడీవో కి అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తి చేసుకున్న పాఠశాలకు పూర్తిస్థాయి బిల్లులు చెల్లించాలని నిధులు ఎక్కువగా వినియోగించిన పాఠశాలకు రీ ఎస్టిమేషన్ చేయించాలని వారు తెలిపారు..వినతి పత్రం అందజేసిన వారిలో ఉధరపు నాగేశ్వరావు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీలో చేరిన 46వ డివిజన్ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న

*ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 20 ప్రభాత వార్త*

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గారి ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ సమక్షంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు 46 డివిజన్ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కాంగ్రెస్ కండువా కప్పుకొని పార్టీలో జాయిన్ అయినారు. వీరితో పాటు ఖమ్మం నగర తీళిళీ శీది సెల్ అధ్యక్షులు తొగరు భాస్కర్, సహాయ కార్యదర్శి తొగరు రమేష్,నగర ముస్లిం మైనారిటీ కార్యదర్శి షేక్ గౌస్ పాషాలు చేరినారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గారు మాట్లాడుతూ 46వ డివిజన్ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న గారిని కండవకప్పి సాదరంగా ఆహ్వానించినారు. 46వ డివిజన్ పరిధిలోని డివిజన్ అభివృద్ధితోపాటు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన 46వ డివిజన్ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు రుణపడి ఉంటదని డివిజన్ అభివృద్ధికి మా వంతుగా కృషి చేస్తామని చెప్పినారు.. ఈ సందర్భంగా 46 వ డివిజన్ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న మాట్లాడుతూ.. గౌరవ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు 46వ డివిజన్ సారధి నగర్ నందు రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం 46వ డివిజన్ ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చినందుకు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి ప్రజా సంక్షేమాలకు ఆకర్షతుడినై ఈరోజు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గారి నాయకత్వంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ గారి తో కలిసి సంజీవరెడ్డి భవన్ నందు కాంగ్రెస్ కండువా కప్పుకొని కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయినాను... ఈ కార్యక్రమంలో వీరితో పాటు ఖమ్మం నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్,46 వ డివిజన్ అధ్యక్షులు షేక్ రజి భాయ్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, కోసూరి రమేష్ గౌడ్,వాలబోయిన వేంకటేశ్వర్లు మరియు 46 వ డివిజన్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆరోగ్య సేవలు నిబద్ధతతో రోగులకు అందించాలి

## డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ కళావతి భాయి

*ఖమ్మం డిసెంబర్ 20 ప్రభాతవార్త:*

జిల్లా లోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆరోగ్య సేవలు నిబద్ధత తో రోగులకు అందించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి కళావతి బాయి సూచించారు.. శుక్రవారం జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రలలో పని చేసే వైద్యధికారులకు, ఫార్మాసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్ లకు రివ్యూ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్యులు సమయపాలన పాటిస్తూ రోగులకు అందుబాటులో ఉండాలని, ఉదయం 9.00 నుండి 1.00 గంట వరకు ఒపీ చూసి మూమెంట్ రాసి ఫీల్డ్ కు వెళ్లాలని, ఆసుపత్రిలో గల ఫార్మసీ, ల్యాబ్ సమీక్షించి అవసరం అయిన మందులను ఈ ఔషది ద్వారా ఇండెంట్ చేసి రోగులకు సరైన మందులను పంపిణి చేయాలని, ల్యాబ్ లో జరిగే పరీక్షలు, ల్యాబ్ కు సంబందించిన పరికరాలను వెంటనే ఏర్పాటు చేసి టెస్టులు నిర్వహించడం ద్వారా రోగులకు ఏ ఇబ్బంది లేకుండ చూడాలని అన్నారు. అలాగే స్టాఫ్ అందరు అటెండెన్స్ టైం ప్రకారం వేయాలని, ఆరోగ్య కార్యక్రమాలు మతాశిశుసంక్షేమం, వ్యాదినిరోధక టీకాలు, అసంక్రమణ, సంక్రమణ వ్యాదుల నియంత్రణ కార్యక్రమాలు నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని చెప్పారు. తన అనుమతి లేకుండ సెలవులు పెట్టారాదనీ, తగు సమాచారన్ని పంపాలని ఆదేశించారు. డిప్యూటీ డి ఎం ఎచ్ ఓ డాక్టర్ సైదులు మాట్లాడుతూ మాతా శిశు సంక్షేమ కార్యక్రమంలో జిల్లా వెనుక పడుతున్నామని వాటిని ఎప్పటికప్పుడు వైద్యులు సమీక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి ఓ డాక్టర్ బిందు శ్రీ డాక్టర్ చందు నాయక్ డాక్టర్ రామారావు డాక్టర్ వెంకట రమణ, డెమో సాంబశివరెడ్డి, డీపీవో దుర్గ సిబ్బంది పాల్గొన్నారు





# నిధులను పారదర్శకంగా వినియోగించాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీపబ్లిక్

## రీడింగ్ రూమ్ బిల్లులు చెల్లింపునకు అదనపు నిధుల కేటాయింపుకు ప్రతిపాదనలుగ్రంథాలయ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న అదనపు కలెక్టర్

*ఖమ్మం, డిసెంబర్ 20, ప్రభాత వార్త :*

గ్రంథాల సంస్థ వద్ద అందుబాటులో ఉన్న నిధులను పారదర్శకంగా వినియోగించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గ్రంథాలయ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో 17 గ్రామ పంచాయతీలలోని పబ్లిక్ రీడింగ్ రూమ్ లకు 14 లక్షల 9 వేల 275 రూపాయలు చెల్లించాల్సి ఉండగా గతంలో బడ్జెట్ లాప్స్ కావడం జరిగిందని, ప్రస్తుతం 202425 సంవత్సరంలో పబ్లిక్ రీడింగ్ రూమ్స్ పద్దుపై అందుబాటులో ఉన్న 10 లక్షల రూపాయలను చెల్లించాలని అదనపు కలెక్టర్ సూచించారు. పబ్లిక్ రీడింగ్ రూమ్స్ కు చెల్లించాల్సిన మిగిలిన 4 లక్షల 9 వేల 275 రూపాయలను గ్రంథాలయ సంస్థ రీడింగ్ రూమ్స్ నిర్వహణ పద్దు క్రింద కేటాయించాల్సిందిగా కోరుతూ సంచాలకులు పౌర గ్రంథాలయ శాఖకు ప్రతిపాదనలు పంపాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులకు తెలిపారు. జిల్లాలో ఉన్న గ్రంధాలయాల మరమ్మత్తు కోసం 83 లక్షలతో ప్రతిపాదనలు తయారు చేసి 50 లక్షలు ఖర్చు చేయుటకు అనుమతి ఇవ్వడం జరిగిందని, మిగిలిన 33 లక్షల ఖర్చు చేసేందుకు తదుపరి జరిగే సర్వసభ్య సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని మున్సిపల్ కమీషనర్లు, జిల్లా పంచాయతీ అధికారి గ్రంథాలయ సెస్ ను ఎప్పటికప్పుడు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ, వయోజన విద్య ఉపసంచాలకులు జయశంకర్, గ్రంథాలయ కార్యదర్శి వి. అర్జున్, గ్రంధాలయ సిబ్బంది జె. భాస్కర్, వి. అఖిల్, తదితరులు పాల్గొన్నారు.



# BRS పార్టీకి రాజీనామా 50 కుటుంబాలతో కాంగ్రెస్ పార్టీలో తొగరు భాస్కర్

*ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 20 ప్రభాత వార్త*

ఖమ్మం నగర తీళిళీ ఎస్సీ సెల్ అధ్యక్షులు తొగర భాస్కర్ రాజీనామా చేసి శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్



జిల్లా పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఖమ్మం నగర మేయర్ పూనుకొల్లు నీరజ సమక్షంలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు ఎర్రం బాలగంగాధర్ తిలక్,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కోసూరి రమేష్ గౌడ్,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ ఇంచార్జ్ హుస్సేన్, వాలబోయిన వెంకటేశ్వర్లు, పాలకుర్తి నాగేశ్వరరావు గారు, 46వ డివిజన్ అధ్యక్షులు ఎస్కే రజ్జి తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు సర్వేలో పాల్గొన్న డివిజన్ కార్పొరేటర్.

*ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 20 ప్రభాత వార్త*

ప్రజా ప్రభుత్వం ప్రతిస్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇల్లు సర్వే 8



వ డివిజన్, వై యస్ ఆర్ నగర్ లో జరుగుతుంది. ఈ సర్వేలో డివిజన్ కార్పొరేటర్ లకావత్ సైదులు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్వే విధానాన్ని పరిశీలించారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారుడుకి సర్వే నిర్వహించాలని సర్వే సిబ్బందిని కోరారు. ఈ సర్వే ప్రక్రియ పకడ్బాందిగా, పారదర్శకంగా జరగాలని పేర్కొన్నారు. అర్హత ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు వస్తుందని,మొదటి దశలో ఇంటి స్థలం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తో పాటు సర్వే సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సీఎంకప్ కరాటే పోటీల్లో దుమ్ముగూడెం మాస్టర్ ప్రతిభ

## -రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన బన్ని

*దుమ్ముగూడెం ప్రభాతవార్త :*

భద్రాద్రికొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో జరిగిన సీఎంకప్ కరాటే పోటీల్లో దుమ్ముగూడెం మండలం మంగువాయిబాడువా గ్రామానికి చెందిన టీ.వెంకటేశ్వర్లు (బన్ని) మాస్టర్ తన ప్రతిభను చాటాడు. జిల్లా స్థాయి సీనియర్ మెన్ విభాగంలో ఉత్తమ ప్రతిభను చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. అలాగే పూనెం బిందు అనే విద్యార్ధిని కూడా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనపర్చి రాష్ట్ర స్థాయి పోటీల్లో ఎంపికైన టీ.వెంకటేశ్వర్లు (బన్ని), పూనెం బిందులను జిల్లా కరాటే అసోసియేషన్ జనరల్ సెక్రటరి ఇంద్రల శ్రీధర్, జిల్లా యువజన, క్రీడల





శాఖాది. కారి వరందామయ్యరెడ్డి తో పాటు పలువురు అభినందించారు. రాష్ట్ర స్థాయిలో కూడా ప్రతిభ కనపరిచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# అర్హులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు చేపట్టాలి

## అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

### జిల్లా బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ సమావేశాన్ని నిర్వహించిన అదనపు కలెక్టర్

*ఖమ్మం, డిసెంబర్ 20, ప్రభాత వార్త:*

అర్హులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా బ్యాంకర్లు చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశాన్ని అదనపు కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, బ్యాంకులు సకాలంలో ఋణాలు అందించి ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని అన్నారు. 202425 వార్షిక ఋణ ప్రణాళికలో సెప్టెంబర్ 2024 వరకు 2722.66 కోట్లు స్వల్పకాలిక పంట ఋణాలుగా అందచేయడం జరిగిందని, వ్యవసాయ టర్మ్ ఋణాలుగా వ్యవసాయ రంగానికి 1239.55 కోట్లు బ్యాంకుల ద్వారా ఇవ్వడం జరిగిందని తెలిపారు. వ్యవసాయ ఋణాలను సకాలంలో అందించి లక్ష్యాలను సాధించాలని, రైతులు పంట ఋణాలు సకాలంలో చెల్లించేలా అధికారులు క్షేత్ర స్థాయిలో శ్రద్ధ కనబరచాలని అదనపు కలెక్టర్ తెలిపారు. సూక్ష్మ ఋణాల క్రింద సూక్ష్మ, చిన్న, మధ్య స్థాయి పరిశ్రమలకు గాను 1216.65 కోట్లు ఇవ్వడం జరిగ్నిదని, విద్యా ఋణాలుగా 17.53 కోట్లు, గృహ ఋణాలుగా 57.09 కోట్లు అందించడం జరిగిందని ఆయన అన్నారు. ప్రాధాన్యతా రంగాలకు మొత్తంగా 5928.38 కోట్లు అందించడం జరిగిందని తెలిపారు. అప్రధాన్యత రంగాలకు 2265 కోట్లు అందించినట్లు, మొత్తంగా జిల్లాలో 8193.38 కోట్లు సెప్టెంబర్, 2024 మాసము వరకు బ్యాంకుల ద్వారా అందించినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ లబ్దిదారులకు సకాలంలో ఋణాలు అందచేసి లబ్దిదారులకు ప్రయోజనం కల్పించాలని సూచించారు. జిల్లాలో 764 మహిళా సంఘాలకు 202425 సంవత్సరానికి రూ. 11074.30 లక్షల బ్యాంక్ లింకేజీ ఋణాలు ఇప్పటి వరకు అందించామన్నారు. అర్హత ఉన్న సంఘాలకు ఋణాలు వెంటనే అందించాలని, రెన్యువల్ లో ప్రాసెసింగ్ ఫీజు లేకుండా చూడాలని తెలిపారు. పి.ఎం.ఇ.జి.పి., పి.ఎం.ఎఫ్.ఎం.ఇ. ఋణాలు లబ్దిదారులకు సకాలంలో అందించాలని ఆయన సూచించారు. పాడి, మత్స్య పరిశ్రమలకు సంబంధించి లబ్దిదారులకు కిసాన్ క్రెడిట్ ఋణాలు సకాలంలో ఇవ్వాలని తెలిపారు. రిజర్వు బ్యాంకు సూచనల మేరకు నూరు శాతం ప్రజలకు డిజిటల్ సేవలు అందించేలా కృషి చేయాలని, దీనికి బ్యాంకులు ప్రజలకు తెలిసేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, ఆర్బీఐ ఎల్డిఓ సాయి తేజ రెడ్డి, నాబార్డ్ డిపిఎం సుజిత్ కుమార్, యుబిఐ డిజిఎం హనుమంత రెడ్డి, ఎస్బిఐ సిఎం వెంకటేశ్వర రావు, ఎపిజివిబి సిఎం శ్రీహరి, డిసిసిబి సిఇఓ ఎన్ వి. ఆదిత్య, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి విజయలక్ష్మి, ఇంచార్జ్ ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, వివిధ శాఖల అధికారులు, బ్యాంకర్లు, తదితరులు పాల్గొన్నారు.



# మానవత్వం చాటుకున్న జిల్లా కలెక్టర్

### పల్లీలు అమ్ముకునే దివ్యాంగురాలికి రూ.లక్ష రుణం

*ఖమ్మం డిసెంబర్ 20, ప్రభాత వార్త:*

ఖమ్మం త్రీ టౌన్ జహీర్ పుర చౌరస్తాలో దివ్యాంగురాలు దుంగ్రోత్ కమల నాలుగు చక్రాల బండిపై పల్లీలు అమ్ముకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఖమ్మం నగరంలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పర్యటిస్తున్న సందర్భంలో దివ్యాంగురాలు కమలమ్మ పల్లీ బండి వద్ద కారులో ఆగారు. కలెక్టర్ అంటే ఎవ్వరో తెలియని కమల పల్లీలు కావాలా సార్ అని ఆడగటంతో... ఓ చిరునవ్వు నవ్వారు. దివ్యాంగురాలు కమల కుటుంబ పరిస్థితిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. నేను మా అమ్మ మాత్రమే ఉన్నాం సార్ అంటూ తన దుర్భర జీవితాన్ని వివరించింది. స్పందించిన కలెక్టర్.. నీ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని మాటా ఇచ్చి వెళ్లారు. తర్వాత కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్యకు ఫోన్ చేసిన కలెక్టర్, జమలమ్మకు రుణం అందించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. దీంతో మెప్మా డీఎంసీ సుజాత, టీఎంసీ సుజాత, సీవో రోజా ఆధ్వర్యంలో స్థానికంగా ఉన్న బ్యాంక్ తో మాట్లాడి కేవలం ఐదురోజుల్లోనే రూ.1లక్ష వ్యాపార రుణం చెక్కును అందించారు. త్వరలో కమలతో కూరగాయాల వ్యాపారం ఏర్పాటు చేసేందుకు కార్యచరణ చేశారు.



# చట్ట ప్రకారం పిల్లలను దత్తత తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్చట్ట విరుద్ధంగా పిల్లలను పెంచుకోవడం నేరం

*ఖమ్మం, డిసెంబర్ 20, ప్రభాత వార్త :*

అనాథ పిల్లలను తల్లిదండ్రులు చట్ట ప్రకారం దత్తత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, స్త్రీశిశు సంక్షేమ శాఖ ఆధీనంలో ఉన్న ఇద్దరు పిల్లల దత్తత ప్రక్రియను కలెక్టరేట్ లో చేపట్టి, దరఖాస్తు చేసిన అమెరికా, ఖమ్మం కు చెందిన దంపతులకు పిల్లలను అప్పగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పిల్లలు దత్తత తీసుకున్న తల్లిదండ్రులకు న్యాయబద్ధమైన బిడ్డగా మారతారని, దత్తత పిల్లలకి ప్రభుత్వం ద్వారా చట్ట భద్రత కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ పిల్లలకి దత్తత ప్రక్రియ ద్వారా తల్లిదండ్రులుకి అందించడం వలన వారికి బంగారు భవిష్యత్తు లభిస్తుందని ఆయన తెలిపారు. పిల్లలను దత్తత తీసుకుంటున్న తల్లి దండ్రులతో వారి వృత్తి, కుటుంబ నేపథ్యం మొదలగు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. చట్ట విరుద్ధంగా పిల్లలను పెంచుకోవడం నేరమని, చట్ట విరుద్ధంగా పిల్లలను దత్తత ఇచ్చిన, తీసుకున్న వారికి 3 సంవత్సరాల కారాగార శిక్ష, లక్ష రూపాయలు జరిమానా విధించబడుతుందని కలెక్టర్ అన్నారు. ఏ ప్రయోజనాల కోసం అయినా ఒక బాలుడు/బాలికను అమ్మటం కానీ, కొనటం కానీ జరిగితే వారికి 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, దానితో పాటు లక్ష రూపాయల జరిమానా విధించబడుతుందని తెలిపారు. దత్తత పట్ల ఆసక్తి గల వారు https://cara.wcd.gov.in/ నందు రిజిస్టర్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.



# సెమినార్ లో పాల్గొనే ఉపాధ్యాయుల దరఖాస్తులు ఆహ్వానం

### డి ఇ ఓ సోమశేఖర్ శర్మ

*ఖమ్మం విద్యా విభాగం, డిసెంబర్ 20, ప్రభాత వార్త:*

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సైన్సు ఉపాధ్యాయులకు వచ్చే సంవత్సరం రాష్ట్రస్థాయి సెమినార్ లో పాల్గొనేందుకు ఆసక్తి గల ఉపాధ్యాయులనుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఖమ్మం జిల్లా విద్యాశాఖాధికారి ఈ సోమశేఖర శర్మ, సైన్స్ అధికారి శ్రీ దుస్సా జగదీశ్వర్ శుక్రవారం ప్రకటన లో కోరారు. ఈ సెమినార్ లో ప్రధాన అంశం "సైన్స్ ఇన్ అవర్ వరల్డ్ " గా ఉంటుందని ఈ సెమినార్ లో సైన్సు ఉపాధ్యాయులు, విద్యావంతులు కూడా పాల్గొన వచ్చని పేర్కొన్నారు. ఈ సెమినార్ లో ఊప అంశాలుగా సైన్స్ బోధనలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్



ఎకలాజికల్ బ్యాలెన్స్ ఫుడ్ ఎడ్యుకేషన్ రోల్ ఆఫ్ టీచర్స్ సైన్స్ ఎడ్యుకేషన్ స్థాయి పెంపునకు అనుసరించాల్సిన శాస్త్రీయ విధానాలు, రసాయన శాస్త్రం అభ్యసనపై సెమినార్ పత్రాలు రూపొందించుకొని పాల్గొనవలసి ఉంటుందని తెలిపారు.




# వేమన మేఘకు ఆకుల గాంధీ అభినందనలు

*ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 20 ప్రభాత వార్త*

బ్యాడ్మింటన్ పోటీలలో విశేష ప్రతిభ చూపుతున్న మున్నూరుకాపు ముద్దుబిడ్డ వేమన మేఘ వర్షిత్ ను మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ అభినందించారు. ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం (వరంగల్ క్రాస్ రోడ్)కు చెందిన వేమన శ్రీనివాసరావు కుమారుడు మేఘ వర్షిత్ చిన్నతనం నుంచే బ్యాడ్మింటన్ ఆడడం మొదలుపెట్టి, దానిపై మరింత మక్కువ పెంచుకున్నాడు, అంకిత భావం, పట్టుదలతో ముందుకు సాగుతున్నాడు. ఖమ్మంలోని కేరళ హైస్కూల్ చదువుతున్న ఆయన పలు పోటీలలో పాల్గొని పతకాలు సాధించాడు. ఇటీవల ఖమ్మంలో జరిగిన సీఎం కప్ అండర్15 జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ పోటీలలో సింగిల్స్, డబుల్స్, మిక్స్ డ్ డబుల్స్ వి శాఖ విశేష ప్రతిభ కనబర్చి గోల్డ్ మెడల్స్ సాధించి అందరి ప్రశంసలుఅందుకున్నాడు. ఈ సందర్భంగా వర్షిత్ ను ఆకుల గాంధీహృదయ పూర్వక అభినందనలుతెలిపిఆశీర్వదించారు. ఈనెల 27వతేదీన వరంగల్ నగరంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో గోల్డ్ మెడల్స్ సాధించి తన ప్రతిభా పాటవాలను చాటి చెప్పాలని, ఈ క్రీడలో మరింత ఉన్నతంగా ఎదగాలని ఆకుల గాంధీ మనసారా ఆకాంక్షించారు, ఎల్లప్పుడూ తన దీవెనలు ఉంటాయని చెప్పారు.



# పోలీస్అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా చంద్రకళ,,

### కమిషనర్ సునీల్ దత్ కు పుష్పగుచ్ఛం,,

*క్రైమ్ ఖమ్మం డిసెంబర్ 20 ప్రభాతవార్త :*

జిల్లా పోలీస్ కమిషనర్ కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా బి చంద్రకళ నియమితులయ్యా రు ఈ మేరకు శుక్రవారం కమిషనర్ సునీల్ దత్ ను మర్యాద పూర్వకంగాకలిసి పూల మొక్కను అందజేశారు అనంతరంపదవి బాధ్యతలు స్వీకరించారు వరంగల్ కమిషనరేట్ సెక్షన్ సూపరింటెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఆమెకు పదోన్నతి కల్పిస్తూ ఖమ్మం పోలీస్ కమిషనరేట్ కు బదిలీ అయ్యారు ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ అడ్మిన్ ఏ నరేష్ కుమార్ అడిషనల్ డీసీపీ ల్యాండ్ ఆర్డర్ కే ప్రసాదరావును కూడా మర్యాదపూర్వకంగా కలిశారు






## సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ వేతనాలు చెల్లించాలి

**- ఏరియా అధికారప్రతినిధికి వినతిపత్రం**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్20 :*



సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ వేతనాలు అమలుచేయాలని డిమాండ్ చేస్తూ మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం, అధికార ప్రతినిధి డి.శ్యాంసుందర్‌కు సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్(ఐఎఫ్‌టీయూ) ఆధ్వర్యంలో శుక్రవారం నాయకులు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా బొగ్గుగనుల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ వేతనాలు అమలుచేయాలని 2013లో కమిటీ ఆదేశాలు జారీచేసినప్పటికీ సింగరేణి వ్యాప్తంగా అమలుచేయడం లేదని, ఫలితంగా కాంట్రాక్టు కార్మికులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్రప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం స్పందించి అన్ని విభాగాలలో పనిచేస్తున్న వేలాది మంది సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు హైపవర్‌కమిటీ వేతనాలు అమలుచేసి, సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా కాంట్రాక్టు కార్మికులు తీపికబురు చెప్పాలని కోరారు. అదేవిధంగా అన్నిరకాల సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్డీ నాసర్‌పాష, నల్లా రమేష్, ఆంగోత్ మంగీలాల్, కుంట గురుమూర్తి, గోవింద నాగేశ్వరరావు, ఎస్కే.రజబ్‌అలీ, ఎం.గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ జనరల్‌బాడీ సమావేశాన్ని జయప్రదంచేయాలి

**- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్20 :*

ఈ నెల 28న మణుగూరులో నిర్వహించే సీపీఐ పార్టీ పినపాక నియోజకవర్గ జనరల్‌బాడీ సమావేశానికి పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులతో పాటు ప్రజలు తరలివచ్చి సమావేశాన్ని జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి పిలుపునిచ్చారు. ఆయన శుక్రవారం మణుగూరు సీపీఐ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్త సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పేద ప్రజల హక్కుల కోసం, వారి సంక్షేమం కోసం నిరంతరం సీపీఐ పనిచేస్తుందన్నారు. భూమి కోసం భుక్తి కోసం, విముక్తి కోసం ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేసిన చరిత్ర సీపీఐదేనన్నారు. పేదరికం ఉన్నంతవరకు సీపీఐ వారికి అండగా పోరాడుతూనే ఉంటుందన్నారు. పార్టీ ఆవిర్భావ వేడుకలను పండుగలా జరుపుకోవాలని, ఈ నెల 28న జరిగే జనరల్‌బాడీ సమావేశానికి పెద్దఎత్తున తరలిరావాలని కోరారు. సీపీఐ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డిపుల్లారెడ్డి, నాయకులు జక్కుల రాజబాబు, ఆర్.లక్ష్మినారాయణ, జంగం మోహన్ రావు, దుర్గ్యాల సుధాకర్, గడ్డం వెంకటేశ్వర్లు, ఎడారి రమేష్, కామిశెట్టి రామారావు, లక్ష్మయ్య, తోట రమేష్, కొత్తపల్లి సీతారాములు, బోలగాని సమ్మక్క, కావ్యారెడ్డి, సుజాత, లక్ష్మి, ఆగమ్మ, వజ్జా వెంకటేశ్వర్లు, కనితి సత్యనారాయణ, తూపూడి శ్రీను, సురేందర్‌రెడ్డి, తాతారావు, ఆదర్ల రాములు, కన్నెబోయిన ప్రసాద్, పులిగల రమేష్, భీమరాజు కృష్ణ, లింగస్వామి, చల్ల కాంతారావు, రవి, ఉమర్ పాల్గొన్నారు.



# కేంద్ర మంత్రి వర్గం నుంచి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

**- భారతరాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బీఆర్.అంబేద్కర్‌పై రాజ్యసభలో అనుచితవాఖ్యలను ఖండించిన కాంగ్రెస్**

**- మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ధర్నా, నిరసన**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్20 :*

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌పై రాజ్యసభలో అనుచిత వ్యాఖ్యలుచేసిన కేంద్రహోంశాఖ మంత్రి అమిత్‌షాను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో నాయకులు పట్టణంలో ధర్నా, నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జునకార్గే, టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్, డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్య, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పిలుపుమేరకు మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్



ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా రాజ్యసభలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా బీఆర్.అంబేద్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. అనంతరం మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్ మాట్లాడుతూ.. రాజ్యసభలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను చిన్నచూపు చూడడం సిగ్గుచేటన్నారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసి కేంద్ర మంత్రిగా చెలామణీ అవుతున్నవారు దళితవర్గానికి చెందిన మేధావిని అవమానకరంగా మాట్లాడడం తగదని, వెంటనే అమిత్‌షా భారత ప్రజలకు క్షమాపణ చెప్పి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యసభను తప్పుదోవ పట్టించేవిధంగా డాక్టర్ బీఆర్. అంబేద్కర్‌ను అవమానించడం దేశానికి చీకటి రోజుగా భావిస్తున్నామన్నారు. బీజేపీ ప్రభుత్వం అమిత్‌షా వ్యాఖ్యలపై తక్షణమే స్పందించాలని, మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ పినపాక నియోజకవర్గ కోఆర్డినేటర్ కాటబోయిన నాగేశ్వరరావు, మణుగూరు టౌన్ అధ్యక్షులు శివసైదులు, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు తరుణ్‌రెడ్డి, మణుగూరు మండల మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, యూత్ మండల అధ్యక్షులు సతీష్, కూచిపూడి బాబు, సామా శ్రీనివాసరెడ్డి, గాండ్ల సురేష్, కనకలక్ష్మి, కనకయ్య, రాములు, వెంకట్రావుగౌడ్, రవీందర్‌రెడ్డి, సీతయ్య, మధుకుమార్, రహీంపాష, కృష్ణ, అప్పారావు, నాగేశ్వరరావు, సాంబశివరావు, కృష్ణవేణి, రవి, శ్యామల, దేవి, పద్మ, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టీజేఎస్ పార్టీ సభ్యత్వాలు వేగవంతం

**ఈనెల 29న పాల్వంచ పట్టణంలో ప్లీనరీ...**

**గోపగాని శంకర్రావు**

*బూర్గంపహాడ్ ,డిసెంబర్ 20,ప్రభాతవార్త:*

రాజ్యాంగంలో ఉన్నటువంటి ఫిఫ్త్ షెడ్యూల్లో ఉన్న ఆదివాసీలకు కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా టీజేఎస్ పార్టీ ఇన్చార్జి గోపగాని శంకర్రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక ప్రెస్ క్లబ్ నియోజకవర్గ కోఆర్డినేటర్ మూల నాగిరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆదివాసీలకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని గతంలో కలెక్టర్కు వినతి పత్రం అందించామని అంతేకాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి కూడా దరఖాస్తు రూపంలో కలిసి ఇవ్వడం జరిగిందన్నారు. కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు కాకపోవడంతో వారి మానవ మనుగడకు విఘాతం కలుగుతుందని, ఉన్నత చదువులకు దూరంగా ఉండాల్సి వస్తుందని అన్ని సదుపాయాలు కోల్పోవడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా పోరాడి తెచ్చుకున్న తెలంగాణ ను 10 సంవత్సరాలు పరిపాలించిన బిఆర్ఎస్ పార్టీవి అమలు గాని హామీలు, సంపదను కుటుంబ, బంధువులకు దోశ పెట్టడం, పలు ప్రాజెక్టుల పేరుతో కాంట్రాక్టులకు కట్టబెట్టడంతో తో రాష్ట్రం అప్పుల ఊబిలోకి వెళ్లిపోయిందని అన్నారు. నాడు రాజు సాగర్ ప్రాజెక్టు గా ఉన్నటువంటి పేరును టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీతారామ



ప్రాజెక్ట్ డిజైన్ గా మార్చి ఇల్లందు వైరా, మహబూబాద్, కొత్తగూడెం, పాలేరు ,పినపాక నియోజకవర్గ ప్రాంతాలకు నీరు అందించాల్సింది ఉండగా వాటిని మర్చిపోయి సీతారామ ప్రాజెక్టు పేరుతో కాలువ నిర్మాణం చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఉద్యమ నాయకుడు అని చెప్పుకుంటున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పార్లమెంట్లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం అన్ని సంఘాలు నాయకులు పార్టీల మద్దతు చేపట్టి పార్లమెంట్ బిల్లు పెట్టేందుకు కృషి చేస్తున్న తరుణంలో కనీసం ఢిల్లీకి వచ్చిన పాపాన పోలేదని అలాంటి మోసపూరిత రాజకీయాలు చేసిన కేసీఆర్ ప్రజలు తిరస్కరించి నియంత పాలన నుండి ప్రజా పాలనను తెచ్చుకున్నారని అన్నారు. సీతారామ ప్రాజెక్టు నీటిని త్వరలో గుమ్మడి నరసయ్య, కోదండరాం ఇద్దరు కలిసి ఇరిగేషన్ అధికారులకు వినతిపత్రం అందించనున్నట్లు తెలిపారు. ఈనెల 29న పాల్వంచ పట్టణ వేదికగా టీజేఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్లీనరీ ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ కోదండరాం పాల్గొని దిశ నిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. పార్టీ సభ్యత్వాలు వేగవంతంగా అవుతున్నాయని అన్నారు. కరకగూడెం మాజీ జెడ్పిటిసి కొమరం కాంతారావు టీజేఎస్ పార్టీ వ్యవస్థాపకులు కోదండరాం అధ్యక్షతన పార్టీలో చేరడం జరిగిందన్నారు. అనంతరం పినపాక కోఆర్డినేటర్ మూల నాగిరెడ్డి మాట్లాడుతూ జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియాగాంధీ ఇచ్చిన మాట ప్రకారం ఉద్యమకారులకు 250 గజాలు ఇంటి స్థలం తో పాటు నిరుపేదలైన ఉద్యమకారులకు పింఛన్ అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ సాధనలో కోదండరామ్ త్యాగాన్ని గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. కేటీపీఎస్ ట్రేడ్ యూనియన్ జిల్లా టిజిఎస్ జనరల్ సెక్రెటరీ రహూప్ మాట్లాడుతూ కేటీపిఎస్ ఆరవ దశ నిర్మాణంలో 500 మెగావాట్ల ఉత్పత్తి చేస్తున్న తరుణంలో ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన మాటలు నీటి మూటలు గాని మిగిలాయని అన్నారు. ఉద్యమంలో పాల్గొన్న 300 మంది కార్మికులను వివిధ కారణాలతో పక్కన పెట్టారన్నారు. అందరిని గుర్తించి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు మొరపెట్టుకున్న కనుకరించలేదని అన్నారు వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయని వాపోయారు. యాదాద్రి పవర్ ప్లాంట్ లో ఇస్తామని తిరిగి భద్రాద్రి పవర్ ప్లాంట్ లో ఉద్యోగాలు ఇస్తామని కాలయాపన చేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ టౌన్ సెక్రెటరీ ఖాదర్ బాబా, రఘునాథపాలెం మండల కన్వీనర్ ఉన్నం సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ నరేష్‌కు ఘనసన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్20 :*

మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తూ ములుగు ఆస్పత్రికి బదిలీపై వెళుతున్న డాక్టర్ నరేష్‌ను ఆస్పత్రి సిబ్బంది శుక్రవారం ఘనంగా సన్మానించారు. అనంతరం నిర్వహించిన సెమీక్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్‌చేశారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ సివిల్ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రాంప్రసాద్, మణుగూరు ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్, ఆర్ఎంవో డాక్టర్ గౌరీప్రసాద్, నేత్ర వైద్యాధికారి జి.సంజీవరావు, ఏరియా ఆస్పత్రి వైద్యులు,



నర్సింగ్ ఆఫీసర్లు, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## హై పవర్ వేతనాలు ఇవ్వాలని కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలంతా అసెంబ్లీలో తీర్మానం చేయించాలి



*పాల్వంచ టౌన్, డిసెంబర్ 20 - ప్రభాతవార్త:*

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ వేతనాలు ఇవ్వాలని కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలంతా అసెంబ్లీలో తీర్మానం చేయించాలి. ఎస్సీసీడబ్ల్యూసీ ఇఫ్టూ సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ వేతనాలు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలంతా అసెంబ్లీలో తీర్మానం చేయించాలని కోరుతూ సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో ఈరోజు ప్లే కార్డ్స్‌తో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఐఎఫ్టియు రాష్ట్ర కమిటీ డిమాండ్స్ డే నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని ఇచ్చిన పిలుపులో భాగంగా ఈరోజు కొత్తగూడెంలో వివిధ డిపార్ట్మెంట్లలో ప్లే కార్డ్స్ తో నిరసన కార్యక్రమాలు నిర్వహించటం జరిగింది. అనంతరం రీజియన్ అధ్యక్షులు మోత్కూరి మల్లికార్జునరావు అధ్యక్షతన జరిగిన ప్రచార కార్యక్రమంలో కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు రాష్ట్ర నాయకులు యన్. సంజీవ్‌లు మాట్లాడుతూ... గతంలో 18 రోజులు సమ్మె చేసిన కాంట్రాక్ట్ కార్మికులకు మేము అధికారంలోకి వస్తే పర్మినెంట్ చేస్తామని వారి వేతనాలు పెంచుతామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్న ఇంతవరకు కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పై ఊసే ఎత్తడం లేదని వారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మణెమ్మ, నాగమ్మ, ఆదిలక్ష్మి, సరోజ, రాధ, శంకర్, సురేష్, రాజు, రామకృష్ణ, కృష్ణ రాజు రమణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుతురంగ కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలని వినతి



*పాల్వంచ టౌన్, డిసెంబర్ 20 - ప్రభాతవార్త:*

విద్యుత్ రంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలని, ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని కోరుతూ శుక్రవారం హైదరాబాద్‌లో కొత్తగూడెం నియోజక వర్గ శాసన సభ్యులు, సీపీఐ పార్టీ ఫ్లోర్ లీడర్ కూనంనేని సాంబశివరావు కు కార్మిక సంఘాల నేతలు వినత పత్రాలు అందజేశారు. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల రమేష్ , ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్గిరాల సుధాకర్‌ల ఆధ్వర్యములో ఆయనను కలిసి తెలంగాణ రాష్ట్రం లోని విద్యుత్ ఉద్యోగుల అపరిష్కృత సమస్యలను ముఖ్యముగా 1999 నుంచి 2004 వరకు నియమింప బడిన వారికీ రాష్ట్రం లోని ఇతర సంస్థలలో మాదిరిగా ఈపీఎఫ్‌కు బదులుగా జీపీఎఫ్‌ను వర్తింప చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌వీకేఎస్ రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్, కంపెనీ కార్యదర్శి కరెంట్ రావు , రాష్ట్ర ఉపాధ్యక్షులు రాసురి శ్రీనివాస్, కంపెనీ అధ్యక్షులు యూసుఫ్, కంపెనీ కార్యదర్శి రాములు, కంపెనీ నాయకులు విశాల తదితరులు పాల్గొన్నారు.

## ఎఐఎస్‌ఎఫ్ నేతల ముందస్తు అరెస్ట్

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎఐఎస్‌ఎఫ్ తలపెట్టి అసెంబ్లీ ముట్టడికి తరలివెళ్తారని ఎఐఎస్‌ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణికుంట్ల ప్రీతం, జిల్లా కోశాధికారి ఎల్కపల్లి సురేష్, రాముగండం కార్పొరేషన్ అధ్యక్షులు మాతంగి సాగర్, సహాయ కార్యదర్శి ఆవునూరి అరవింద్‌లను గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసు యంత్రాంగంచే అక్రమ అరెస్ట్ చేయడం సరికాదని అన్నారు. నూతన జాతీయ విద్యా విధానం రద్దుకై అసెంబ్లీలో తీర్మాణం చేయాలని, పెండింగ్ స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలని, కార్పొరేట్ విద్యా సంస్థల్లో విద్యార్థుల ఆత్మహత్యలపై విచారణ జరిపించాలని, కళాశాలల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## శాస్త్రోక్తంగా ఇరుముడి కార్యక్రమం



*ఇల్లందు టౌన్, ప్రభాతవార్త:*

పట్టణంలోని ఎమ్మార్వో ఆఫీస్ సమీపంలోని విజయ విఘ్నేశ్వర స్వామి ఆలయంలో అయ్యప్ప మాలదారుల ఇరుముడి కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. 41 రోజులపాటు మండల దీక్ష చేపట్టిన అయ్యప్ప స్వాములకు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆలయంలో ముందుగా హోమం చేపట్టారు. అనంతరం రేపు మాలదారుల ఇరుముడి కార్యక్రమం ఎంతో వైభవపేతంగా ఇరుముడులు కట్టారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు శ్రీనివాస్ మాట్లాడుతూ అయ్యప్ప మాల ఎంతో మహిమాన్వితమైనదని అన్నారు. అయ్యప్ప మాలదారుడు 41 రోజులపాటు దీక్ష చేపట్టిన అనంతరం మాత్రమే ఇరుముడి కట్టుకోవాలని అన్నారు. చాలామంది ఈ విషయం తెలియక 41 రోజుల ముందే ఇరుముడి కట్టుకోవడం అయ్యప్ప దీక్ష పూర్తి కాదన్నారు. ఈ ఇరుముడి కార్యక్రమంలో ఆలయ అర్చకుడు విష్ణు, గురు స్వామి కిషోర్, రూపేష్ కుమార్, అయితా సాయికిరణ్ , బిక్కులాల్, మనోజ్ కుమార్, కాంతారావు పాసి, శివ పాల్గొన్నారు

## అమిత్ షా రాజీనామా చేయాలని నిరసన



*పాల్వంచ టౌన్, డిసెంబర్ 20 - ప్రభాతవార్త:*

పార్లమెంట్లో గుహోం మినిస్టర్ అమిత్ షా అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించి మాట్లాడటం దానికి నిరసనగా అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి కోరుతూ శుక్రవారం పాల్వంచలో అంబేద్కర్ సెంటర్లో దళిత సంఘాల నేతలు ఎస్సీ ఎస్టీ బీసీ సంఘాల నేతల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు ....ఆయా సంఘాల నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి కేంద్ర మేస్త్రి మంత్రి అమిత్ షా కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.. ఈ కార్యక్రమంలో కాల్వ భాస్కర్ బరగడి దేవదానం కాంపల్లి కనకేష్ కాల్వ ప్రకాష్ రావు దాసరి నాగేశ్వరరావు వాసుమల్ల సుందర్రావు దారా చిరంజీవి నామ నవీన్ కాల్వ రామారావు గండూరి శ్రీను నామ పండు బొల్లం భాస్కర్ గొర్రె ముచ్చు సుధాకర్ ముగిత్యాల భాస్కర్ నాపాక కా లేరాజేష్ కల్లోజు చంద్రశేఖర్ జీవి రత్నం పప్పుల వీరన్న శనగ గోపాలకృష్ణ వాసు మల్ల వీరస్వామి వాడపల్లి రమేష్ చిన్నారి గోరంట్ల రవికుమార్ ఎర్రబోతు కళ్యాణ్ మహేష్ కళ్యాణ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బస్సు పాసులను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలి

*పాల్వంచ టౌన్, డిసెంబర్ 20 - ప్రభాతవార్త:*



పాల్వంచ బస్టాండ్ నందు దివ్యాంగులకు శుక్రవారం బస్సు పాసులను కొత్తగూడెం డిపో మేనేజర్ ఎం దేవేంద్ర గౌడ్ పంపిణీ చేశారు. పాల్వంచ పట్టణ మండలంలో గల మొత్తం 25 మందికి దివ్యాంగులకు ఇబ్బంది కలక్కుండా వారి వద్దకే వీటిని తీసుకుని వచ్చి ఆయన చేతుల మీదుగా అందజేశారు.. బస్సు పాసులను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని ప్రజలంతా కూడా ఇతర వాహనాల్లో వెళ్లకుండా కేవలం ఆర్టీసీ బస్సుల్లోనే పోయే విధంగా దివ్యాంగులు కూడా సహకరించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో డిఎం గారి ఆధ్వర్యంలో ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం వికలాంగుల బస్సు పాస్ ల ఇంచార్జ్ ఇస్నాపల్లి శామ్యూల్, వికలాంగుల ప్రెసిడెంట్ నహీం మొదలగువారు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## నాకు రక్షణ కల్పించండి ..

*ఇల్లందు, డిసెంబర్ 20, ప్రభాతవార్త:*



30 ఏళ్ల క్రితం కొనుగోలు చేసిన తన స్థల విషయంలో తనకు ప్రాణ రక్షణ కల్పించాలని బాధితురాలు వెలగందుల మాణిక్యమ్మ అధికారులను వేడుకుంటున్నారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. 1967లో మున్సిపల్ పరిధిలోని 22వ వార్డులో కొంత స్థలాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. అదే ప్రాంతానికి చెందిన కొందరు ఆ స్థలాన్ని కబ్జా చేయాలని కుట్రలు పన్నుతున్నారని, తనపై దాడి చేసేందుకు సైతం ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. ఈ విషయంపై ఇల్లందు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. అధికారులు వచ్చి నిర్మాణాలను నిలిపివేయాలని సూచించారన్నారు. ఆ స్థలానికి సంబంధించిన ఆధారాలను రెవెన్యూ, ఆర్ అండ్ బి, మున్సిపల్ శాఖ అధికారులకు ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు వారు స్పందించడం లేదని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## పని స్థలాలను పరిశీలించిన సింగరేణి డైరెక్టర్..



*ఇల్లందు అర్బన్, డిసెంబర్ 20, ప్రభాతవార్త:*

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని జెకె 5 ఓసిలో శుక్రవారం సింగరేణి డైరెక్టర్ (పిపి) జి. వెంకటేశ్వర రెడ్డి పర్యటించారు. ఓసి పని స్థలాలను సందర్శించి అక్కడ జరుగుచున్న పనులను పరిశీలించారు. రోజు వారి బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను జియం వీసం కృష్ణయ్య ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డైరెక్టర్ (పిపి) మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి, రవాణా రోజు వారి లక్ష్యాలను అధిగమించాలని, బొగ్గు ఉత్పత్తి, రవాణాకు ఎలాంటి ఆటంకం లేకుండా ముందస్తు జాగ్రతలు తీసుకోవాలని సూచించారు. రక్షణతో కూడిన ఉత్పత్తి తీయాలని, సంస్థ నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమించాలన్నారు. ఈ కార్యక్రమం ఎస్ఓటూ జియం బొల్లం వెంకటేశ్వర్లు, జెకె ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎ. కృష్ణమోహన్, మేనేజర్ పూర్ణచందర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ చిన్నయ్య, సేఫ్టీ ఆఫీసర్ శివ ప్రసాద్, సర్వే అధికారులు శ్రీనివాస్, నాగేశ్వరరావు, సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా వెంకటగౌడ్ జన్మదిన వేడుకలు..

*ఇల్లందు అర్బన్, డిసెంబర్ 20, ప్రభాతవార్త:*



ఇల్లందు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని జెకె కాలనీలో శ్రీ హరిహర క్షేత్రంలో శివశక్తి దండు సారయ్య (సారిక) ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదం (బిక్ష) ఏర్పాటు చేశారు. భవిష్యత్తులో మడత వెంకట్ గౌడ్ అనేక కీలక పదవులను అలంకరించి ప్రజా సేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మడత వెంకట్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## తల్లాడ మండల రేషన్‌షాపుల అసోసియేషన్ నూతన కార్యవర్గం



*తల్లాడ, డిసెంబర్ 20, ప్రభాతవార్త*

తల్లాడ మండల నూతన రేషన్‌షాపుల అసోసియేషన్ అధ్యక్షుడుగా మాళో త్ మాన్‌సింగ్, కార్యదర్శిగా ఎక్కిరాల కృష్ణయ్య,కోశాధికారిగా షారా బు మణికంఠ, గౌరవ అధ్యక్షుడుగా తూము నరసింహారావు,పత్రా జ్యోతి, సుధారఘులను ఎన్నుకోగాపునాటి రామారావు,టి.బాబురావు పాల్గొన్నారు.

## నూతన డైరీల వితరణ



*కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 20 - ప్రభాతవార్త:*

బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మెంబర్ పత్తి విష్ణువర్ధన్ రెడ్డి నూతన డైరీల వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మెంబర్, బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ మెంబర్ పత్తి విష్ణువర్ధన్ రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం శుక్రవారం న్యాయవాదులకు నూతన డైరీలు2025 వితరణ చేశారు. సుమారు 200 న్యాయవాదులకు అందించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్‌అధ్యక్షుడు లక్కి సత్యనారాయణ ఉపాధ్యక్షుడు తోట మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎమ్మెస్ఆర్ రవిచంద్ర, సాధిక్ పాష,దూదిపాల రవికుమార్,ఎస్ ప్రవీణ్ కుమార్, సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## ప్రేమ కథ హత్యకు దారితీత... 15 మందికి జైలు శిక్ష

*కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 20 - ప్రభాతవార్త:*

15 మందికి జైలు శిక్ష విధిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ శుక్రవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలిలా... 2024 సెప్టెంబర్ 8 న గణేష్ నిమజ్జనం సందర్భంగా ఇల్లందు 24 ఏరియాకి చెందిన పులిపాటి లోకేష్ సాయికుమార్, తన వరుస కు చెల్లెను అవినాష్ ప్రేమిస్తున్నాడని అతనికి వార్నింగ్ ఇవ్వడానికి ఇల్లందు వివిధ ఏరియాలకు చెందిన షేక్ అరీఫ్,నీలిమరి నాగరాజు, దేవరపల్లి జితేందర్ రెడ్డి, ఏలుగు సమంత్,తాళ్లపల్లి వంశీ,బండి శ్రీకాంత్,కరకుపల్లి ప్రేమ్ కుమార్, ఎట్టి వెంకటేశ్వర్లు, దడిగల నరేష్, ఎడారి సంపత్, చింతలచెరువు రఘు, కుండోజు రాజు, బోశాల ఉదయ్ కుమార్, సూరపాక గౌతమ్ లను పిలిపించి అవినాష్ పై ద్వేషం పెంచుకొని వార్నింగ్ ఇవ్వమని తన వర్ష కు చెల్లెలిని ప్రేమిస్తున్నాడని చెప్పేసి వార్నింగ్ అని చెప్పి వారిని ఉసిగొలిపినాడు. వారు అవినాష్ తో ప్రమాణం చేయించారు. అదే టైంలో నరేష్ తమ్ముడు శ్రవణ్ కలుగజేసుకొని నీలమర్రి నాగరాజును చెంప మీద కొట్టగా నరేష్ శ్రవణులు దాదాగిరీ చేస్తున్నారని, షేక్ హరీష్ ను నెట్టేశారు. దండు శ్రీను పెద్దమనిషిగా, సతీష్, రమేష్, కృష్ణ, సంతోష్ లు అందరూ వచ్చి వారి గుంపును చెరువు కట్ట వరకు తరిమారు. నీలమర్రి నాగరాజు ఏలుగు సమంత్ అందరికీ ఫోన్ చేసి కరలు పట్టుకొని పదినిమిషాల్లో రమనగా ఆటోలలో అందరూ ఆయుధములతో దిగారు. ఐదుగురు మీద దాడి చేశారు దండు శ్రీను కదలకుండా సతీష్,రమేష్,కృష్ణ,సంతోష్ లకు కూడా రక్త గాయాలు కాగా ఇల్లెందుకు చెందిన మహమ్మద్ ముగ్ధం అలీ రషీద్ ఇల్లందు పోలీసు వారికి ఫిర్యాదు చేయగా అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ బి. అశోక్ కేసు నమోదు చేసుకున్నారు. 2017 జూన్ 13 న హాస్పిటల్ లో దండు శ్రీను చనిపోయాడు. అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్స్ ఎన్.రమేష్, ఏ నరేందర్ లు దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. కోర్టులో 23 మంది సాక్షుల విచారణ అనంతరం, 15 మంది పై నేరం జరువైనది. ఇల్లెందుకు చెందిన షేక్ అరీఫ్, నేలమర్రి నాగరాజు,, దేవరపల్లి జితేందర్ రెడ్డి, ఎలుగు సమంత్,పులిపాటి లోకేష్, తాళ్లపల్లి వంశీ, బండి శ్రీకాంత్, కాకరపల్లి ప్రేమ్ కుమార్, ఎట్టి వెంకటేశ్వర్లు, దడిగల నరేష్, ఎడారి సంపత్, చింతలచెరువు రఘు, కుండోజు రాజు, బోశాల ఉదయ్ కుమార్, సూరపాక గౌతమ్ లకు మూడు సంవత్సరంల జైలు శిక్ష ఒక్కొక్క మనిషి ఒక్కొక్కంటికి 2000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాస్యూషన్ ను పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి.లక్ష్మి నిర్వహించారు. నోడల్ ఆఫీసర్ సబ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్,లైజాన్ ఆఫీసర్ ఎన్. వీరబాబు (కోర్టు డ్యూటీ ఆఫీసర్) ఇల్లందు పిఎస్ పిసి శ్రీనివాస్ లు సహకరించారు.

## డైరీలు ఆవిష్కరించిన న్యాయవాదులు



*దమ్మపేట రూరల్ , డిసెంబర్ 20 ప్రభాతవార్త :*

దమ్మపేట సివిల్ కోర్టులో 2025 సంవత్సరంకు సంబంధించిన డైరీని శుక్రవారం న్యాయవాదులు ఆవిష్కరించారు.దమ్మపేట కోర్టుకు శుక్రవారం పి .విష్ణువర్ధన్ రెడ్డి హైకోర్టు సీనియర్ న్యాయవాది, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నెంబర్ విచ్చేసారు .ఆయన లాయర్లకి నూతన సంవత్సర కోర్టు డైరీలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు ఉడతనేని శ్రీనివాసరావు, లక్కినేని నరేంద్రబాబు ,శ్యామ్ సుధాకర్ ,తుమ్మా రాంబాబు, తీర్నాటి సంజయ్, గొంది మురళీమోహన్, గొంది సంధ్యారాణి ,కర్రి శ్రీనివాసరెడ్డి , మడుపు వెంకటరమణ,దర్గావళి, అరుణ, పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాసరావు , మాధవరావు, కొత్తగూడెం, సత్తుపల్లి, మణుగూరు సీనియర్ న్యాయవాదులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పార్కలగండి పాఠశాలలో మాక్ అసెంబ్లీ

*దమ్మపేట రూరల్ , డిశంబర్20 ప్రభాత వార్త :*



పార్కెలగండి గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మాక్ అసెంబ్లీ కార్యక్రమము నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏటిడబ్ల్యూఓ చంద్రమోహన్ హాజరయ్యారు .ఈ కార్యక్రమంలో విద్యార్థులే ముఖ్యమంత్రిగా ,మంత్రులుగా ,ఎమ్మెల్యేలుగా పాత్రలు పోషించారు .పాఠశాల స్థాయిలోనే వారికి ప్రభుత్వ పాలన ,చట్టాల తయారీ చర్చలు మొదలైన అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమంలో నిర్వహించామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ రవి తెలిపారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధు ,శ్రీనివాసరావు ,నాగేశ్వరావు ,భద్రు ,ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## తుడుం దెబ్బ ముఖ్య నాయకుల సమావేశం



*దమ్మపేట రూరల్,డిసెంబర్ 20 ప్రభాతవార్త*

:మండలకేంద్రం దమ్మపేటలో తుడుం దెబ్బ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం శుక్రవారం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా ఊర్లో మా రాజ్యం అనే నినాదంతో ఆదివాసులు అంతా ముందుకు నడవాలని,హక్కుల కోసం పోరాడాలని,ఏజెన్సీ ప్రాంతాలలో కొందరు రాజకీయ నాయకులు, గిరిజనేతరులు గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతున్నారని, ప్రభుత్వాలు మారుతున్న ఆదివాసి బతుకులు మారడం లేదని కొత్తగూడెం జిల్లాలో నలుగురు ఆదివాసి ఎమ్మెల్యేలను గెలిపించుకున్నా కూడా గిరిజన హక్కుల గురించి ఏ రోజు కూడా అసెంబ్లీలో మాట్లాడింది లేదని, ఆదివాసి యువత , పెద్దలు ఆదివాసి హక్కుల గురించి పోరడాటానికి సిద్ధంగా ఉండాలని తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ అరుణ్ కుమార్ పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బండారు సూర్యనారాయణ ,తంబల్ల రవి,కారం నాగేంద్ర,వాసం పోలయ్య,యాట్ల శివ,పోతురాజు,తదితరులు పాల్గొన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## సమగ్ర ఉద్యోగుల సమస్యల పరిష్కరించండి

*దమ్మపేట, ఏజెన్సీ, డిసెంబర్ 20 ప్రభాతవార్త :*



సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ క్లస్టర్ రిసోర్స్ పర్సన్ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు పాడ్య నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్షా ఉద్యోగులు గత 12 సంవత్సరాల నుంచి చాలీ,చాలని వేతనాలతో పని చేస్తున్నారని, దీనితో కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా తమ సమస్యల పరిష్కారం కోసం విధులు బహిష్కరించి జిల్లా కలెక్టర్ కార్యాలయం ,ధర్నా చౌక్ వద్ద ధర్నా చేపట్టా రన్నారు. పాఠశాల సందర్శించే సమయంలో ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు న్యాయం జరగటంలేదని, వారి కుటుంబంలో అర్హత కలిగిన వారికి ఉద్యోగం కల్పించాలన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలు అమలు చేయాలని సమాన పనికి సమాన వేతనం కల్పించాలని కోరారు. విద్యాశాఖలో సమగ్ర ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని సుదూర ప్రాంతాల లో పనిచేస్తున్న ఉద్యోగులకు జిల్లాలో ఖాళీగా ఉన్న చోట బదిలీలు చేపట్టాలని ప్రభుత్వం నియమకాల్లో వెయిటేజ్ ఇవ్వాలని, ప్రతి ఒక్క ఉద్యోగి హెల్త్ కార్డులు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఇంటింటి సర్వేలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



*దమ్మపేట, డిసెంబర్ 20 ప్రభాతవార్త:*

మండల కేంద్రం దమ్మపేటలోని బాలాజీనగర్‌లో శుక్రవారం జరిగిన ఇందిరమ్మ ఇళ్ళ ఇంటింటి సర్వే కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిరుపేదలైన ప్రతీ ఒక్కరికి స్వంతింటి కళ సాకారం చేసే క్రమంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపికను నిర్వహిస్తుందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు దక్కుతాయని ఇందుకు ప్రభుత్వం పారదర్శకంగా సర్వే నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కెవి సత్యనారాయణ, పగడాల రాంబాబు, చిన్నంశెట్టి యుగంధర్, చిన్నంశెట్టి చిట్టిబాబు, కక్కిరాల రమేష్, చామర్తి గోపిశాస్త్రి, వాల్మీకి రాంబాబు, పంచాయతీ కార్యదర్శి గుంటుపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## 26న డివిజనల్ స్థాయి డాక్ అదాలత్

*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 20 - ప్రభాతవార్త:*

భారత పోస్ట్ యొక్క కస్టమర్ సేవలకు సంబంధించిన ప్రజల ఫిర్యాదులు, ఫిర్యాదులను వినడానికి డాక్ అదాలత్ వర్చువల్ మోడ్ (ఆన్‌లైన్) ద్వారా ఖమ్మం డివిజన్, ఖమ్మం507003 యొక్క పోస్టాఫీసుల సప్డిట్ ద్వారా నిర్వహించబడుతుంది. సిబ్బంది వ్యవహారాలకు సంబంధించిన ఫిర్యాదులు, సేవా విషయాలు మరియు గౌరవనీయ న్యాయస్థానాలలో పెండింగ్‌లో ఉన్న విషయాల (అన్ని రకాలు) డాక్ అదాలత్‌లో పరిగణించబడవు.గురువారం ఉదయం 11 గంటలకు ఖమ్మం డివిజన్ నుండి భారత తపాలా సేవలకు సంబంధించిన ప్రజల ఫిర్యాదులు ఈ నెల 24న లేదా అంతకు ముందు సూపరింటెంట్ ఆఫ్ పోస్టాఫీసు, ఖమ్మం డివిజన్, ఖమ్మంకు పంపవచ్చు. అక్షరాలు అర్థమయ్యే రీతిలో చక్కగా రాయాలి, ఎన్వలప్‌లు ఉండాలి. స్పష్టంగా రాయాలి. ఫిర్యాదుదారులు తమ ఫిర్యాదుతో పాటు కమ్యూనికేషన్ కోసం వారి మొబైల్ నంబర్/ఇమెయిల్ చిరునామాను తెలియజేయాలి.

# విలువలు అందించడంలో తల్లిదండ్రుల పాత్ర

## న్యూలిటిల్ ఫ్లవర్ స్కూల్ సెమినార్

*వైరా, డిసెంబర్20,ప్రభాతవార్త:*

వైరా న్యూలిటిల్ ఫ్లవర్ పాఠశాలలో పిల్లలకు విలువలు అందించడంలో తల్లిదండ్రుల పాత్ర అనే అంశంపై కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా సైకాలజిస్ట్, బిహేవియరల్ స్కిల్స్ కోచ్, కెరీర్ కౌన్సిలర్ సుధీర్ సంద్రా, దాదాపుగా 1000 మంది తల్లిదండ్రులు పాల్గొనానరు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్ పి.భూమేష్‌రావు మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యను అందించడానికి పాఠశాల తరపున నేను నా అధ్యాపక బృందం ఎంతటి కృషి చేస్తుందో అటువంటి కృషిని తల్లిదండ్రులు కూడా తమవంతు బాధ్యతలను, విలువలను అందించే ప్రయత్నం జరగాలని, అలా జరిగినప్పుడు మాత్రమే పిల్లల అభివృద్ధి సరైన మార్గంలో వెళుతుందని అన్నారు. ముఖ్య అతిథి



సైకాలజిస్ట్ బిహేవియరల్ స్కిల్స్ కోచ్, కెరీర్ కౌన్సిలర్ సుధీర్ సంద్రా మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో పిల్లలు, తల్లిదండ్రులు మొబైల్ ప్రపంచంలో బ్రతుకుతున్నారు. పిల్లలు మారాలంటే తల్లిదండ్రులు విధిగా మారాలి అంటూ కొన్ని ముఖ్యమైన సూచనలు చేశారు. పిల్లలను ఇతరులతో పోలుస్తూ తక్కువగా చేసి మాట్లాడటం, తల్లిదండ్రులు టీచ్ ఫ్రీ భోజన వసతి కల్పించడం పిల్లలకు ఆస్తులను, సంపదలను కూడబెట్టివ్వడం కంటే విలువలతో కూడిన విద్యను అందించడం పిల్లలు, తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు అత్యంత విలువను ఇవ్వాలనే విషయాన్ని నొక్కి చెప్పడం మొబైల్స్‌ని బెడ్‌రూమ్‌కి దూరంగా ఉంచడం, పిల్లలు స్కూల్ నుండి ఇంటికి రాగానే ఆటలతో సరదాగా గడపాలని, తల్లిదండ్రులుగా మీరు పడే కష్టాన్ని కష్టం విలువను పిల్లలకు తెలియజేయాలి అన్నారు. అప్పుడే పిల్లలు విలువలతో కూడిన విద్యను అందిపుచ్చుకొని భావిభారత పౌరులుగా ఎదుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పి.భూమేష్‌రావు,డైరెక్టర్స్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, కుర్రా సుమన్, లగడపాటి ప్రభాకర్, ముఖ్య అతిథి సైకాలజిసన్ట, బిహేవియరల్ స్కిల్స్ కోచ్, కెరీర్ కౌన్సిలర్ సుధీర్ సంద్రా, ప్రిన్సిపాల్ షాజీమ్యాథ్యూ, ఏవో నర్సింహారావు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మాతాశిశు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



*కొత్తగూడెం, డిసెంబర్ 20 - ప్రభాతవార్త:*

ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జీతేష్ వి పాటిల్ శుక్రవారం సాయంత్రం రామవరం మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రోగుల బంధువులు ఆయనకు అక్కడి సమస్యలను వివరించారు.ఆస్పత్రి సూపర్డెంట్ రాధా మోహన్ పై కలెక్టర్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.మొత్తం వారంలో సెట్ అవ్వాలి లేదంటే పై నుండి కింద వరకు ప్రక్షాళన చేస్తామని కలెక్టర్ హెచ్చరించారు. ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించకపోతే మీరుండి ఎందుకని ఆయన నిలదీశారు.

## పిల్లలకు బుక్స్ పంపిణీ



*వైరా, డిసెంబర్20,ప్రభాతవార్త:*

వైరా మండలం సోమవరంకు చెందిన ప్రముఖ ప్రవాస భారతీయులు, వైరా మండలంలో విద్యాభివృద్ధి కార్యక్రమాలకు ఇతోధికంగా ఆర్థిక సహాయం అందజేస్తున్న కొండబోలు సురేష్ 70వ జన్మదినోత్సవం సందర్భంగా బెజవాడ వీరభద్రరావు ద్వారా సోమవరం పాఠశాల విద్యార్థులకు పంపిన స్వీట్లు, నోట్స్ బుక్స్, పెన్నులు అందజేసిన ఉపాధ్యాయులు దొబ్బల శ్రీదేవి, జాకీర్, అంగన్‌వాడీ ఉపాధ్యాయుని సుజాత, గ్రామ పెద్దలు, బెజవాడ వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## మాతృ, నవజాత శిశువుల సాధారణ వారసత్వ సింగిల్ జీన్ డిజార్డర్స్

### - ప్రారంభించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్

*కొత్తగూడెం, డిసెంబర్ 20 - ప్రభాతవార్త:*

మాతృ, నవజాత శిశువుల సాధారణ వారసత్వ సింగిల్ జీన్ డిజార్డర్స్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శుక్రవారం ఎంసీహెచ్ రామవరంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని ఆరోగ్య శాఖ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. గర్భిణులు మరియు నవజాత శిశువులలో జన్యు మరియు జీవక్రియ రుగ్మతలను ముందస్తుగా గుర్తించడానికి ఈ కార్యక్రమాన్ని ఉపయోగించు కోవాలని ప్రజలకు సూచించారు.గర్భధారణకు ముందు, కాబోయే తల్లిదండ్రులు తమ ఆరోగ్య సంరక్షణ నిపుణులతో జన్యుపరమైన రుగ్మతతో బిడ్డ పుట్టే ప్రమాదం గురించి మాట్లాడి తెలుసుకోవాలని కోరారు.తల్లిదండ్రులు జన్యుపరమైన



అసాధారణతల (ప్రీనేటల్ జెనెటిక్ కౌన్సెలింగ్) ప్రమాదాల గురించి ఆరోగ్య సంరక్షణ నిపుణులతో మాట్లాడాలి అన్నారు. భావి తల్లిదండ్రులు వారి కుటుంబ చరిత్ర మరియు ఇతర వైద్య చరిత్రను వారి వైద్యుడు లేదా జన్యు సలహాదారుతో సమీక్షించి, వంశపారంపర్య జన్యుపరమైన అసాధారణతతో బిడ్డ పుట్టే ప్రమాదం సగటు కంటే ఎక్కువగా ఉందో లేదో నిర్ధారించవచ్చునన్నారు. ఆ ప్రమాదాలను మరింత ఖచ్చితంగా అంచనా వేయడానికి పరీక్షలు ( జెనెటిక్ క్యారియర్ స్క్రీనింగ్ ) చేయవచ్చు. జన్యు స్క్రీనింగ్ పరీక్షలు ద్వారా కాబోయే తల్లితండ్రులకు జన్యుపరమైన అసాధారణత ఉందని చూపిస్తే, దంపతులు మరియు వైద్యుడు ఆ అసాధారణతను పిల్లలకి సంక్రమించకుండా నివారించేందుకు చర్యలు చేపట్టవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్ నాయక్, డాక్టర్ విజయలక్ష్మి, ఇన్స్టిట్యూట్ ఆఫ్ జెనెటిక్స్ హాస్పిటల్ ఫర్ జెనెటిక్ డిసీజెస్, డీసీహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు, డా. రాధామోహన్ సూపరింటెండెంట్, డాక్టర్ బాలాజీ ప్రోగ్రాం ఆఫీసర్ చైల్డ్ హెల్త్, ఇమ్యునైజేషన్ డాక్టర్ చైతన్య ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ మధువరన్ కమ్యూనికేబుల్ డిసీజ్, డాక్టర్ స్పందన కమ్యూనికేబుల్ డిసీజెస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ జెనెటిక్స్ రామవరం సిబ్బందికి చెందిన నిపుణుల బృందం ఇందులో పాల్గొన్నారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## రుణాల రికవరీలపై దృష్టి సారించాలి

### పనిచేయని వివో ఎల్ లపై చర్య తీసుకోండి

### స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ శ్రీ జ



*కారేపల్లి డిసెంబర్ 20 ప్రభాతవార్త*

డ్వాక్రా మహిళా సమాఖ్య సభ్యులు తీసుకున్న రుణాల రికవరీ లపై దృష్టి సారించాలని ప్రతి సమావేశాలకు అందరూ తప్పనిసరిగా హాజరు కావాలని స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ శ్రీజ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి వెలుగు కార్యాలయంలో విజేత మండల మహిళా సమాఖ్య వార్షిక మహాసభ కు హాజరై మహిళా సమాఖ్య సభ్యులకు పలు సూచనలు చేశారు సమావేశానికి గ్రామ దీపికలు ఇతర సభ్యులు గైరాజరిపై సంబంధిత సీసీలను అడిగి ఆరా తీశారు. గ్రామ దీపికలు తప్పనిసరిగా ప్రతి సమావేశానికి హాజరుకావాలని సూచించారు. డ్వాక్రా గ్రూప్ సభ్యులు కొన్న రుణాల విషయంలో సంబంధిత వివో ఎల్ రుణాల రికవరీ విషయంలో అలసత్వం వహించవద్దని హెచ్చరించారు. కొందరు గ్రామదీపకులు పనితీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఇలాంటి వాళ్లను ఎందుకు కొనసాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే సమావేశం కల్లా వాళ్లలో మార్పు రాకపోతే చర్యలు తీసుకోవాలని సీసీలకు ఏపీఎంకు సూచించారు. సమాఖ్య పనితీరుపై ఏపీ ని అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్వో సంపత్ కుమార్ ఎంపీడీవో సురేందర్ ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ ఏపీఎం వెంకటేశ్వర్లు సీసీలు అనిల్ కుమార్ పి పుష్ప సొందు తదితరులు పాల్గొన్నారు .

## వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ



*వైరా, డిసెంబర్20,ప్రభాతవార్త:*

వైరా మండలం గొల్లపూడి గ్రామంలోని వృద్ధాశ్రమం 39వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. వృద్ధుల పండుగ కార్యక్రమాన్ని పురస్కరించుకొని జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్రరావు పాల్గొని మాట్లాడుతూ ఇటువంటి వృద్ధాశ్రమాలు ప్రతి సంవత్సరం పెరుగుతూ ఉన్నాయని, ఇది చాలా బాధాకరమని మారుతున్న పరిస్థితులు మారుతున్న సాంకేతి అవసరాలు దృష్ట్యా ఇటువంటి వృద్ధాశ్రమాలు ఏర్పడుతున్నాయని ఆయన అన్నారు. అనంతరం లయన్స్‌క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో లయన్ కన్యధారి హనుమాయమనమ పుట్టినరోజు సందర్భంగా గొల్లపూడి వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు అందించారు. ఈ కార్యక్రమంలో మీల్స్ అండ్ వీల్స్ కోఆరినడనేటర్ చింతోజు నాగేశ్వరరావు, సీత, చెరుకుపల్లి వాసవి, వృద్ధాశ్రమం నిర్వాహకులు పాల్, నర్సింహారావు, విజయలక్ష్మి, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన ఆశ్రమ నిర్వాహకులు, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ 100 వసంతాల ఉత్సవాలు జయప్రదం చేయండి

## సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సురేష్





సత్తుపల్లి డిసెంబర్ 20 ప్రభాతవార్త

సిపిఐ పార్టీ ఏర్పడి ప్రజల కోసం ప్రజల సమస్యల కోసం పోరాడి 100 వ సంవత్సరం లోకి అడుగు పెడుతున్న సందర్భంగా ఈనెల 26వ తారీఖున జిల్లా కేంద్రమైన ఖమ్మం, ఈనెల 30వ తారీఖున నలగొండలలో జరిగే బహిరంగ సభలో జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏర్పడి 100 సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగాసిపిఐ సత్తుపల్లి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం వేంసూర్ రోడ్ లో తాపీ వర్కర్స్ యూనియన్ హాల్లో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా దండి సురేష్ మాట్లాడుతూ భారత దేశంలో మొట్టమొదట ఏర్పడిన పార్టీ సిపిఐ అని దేశంలో అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించి ఎన్నో కార్మికుల చట్టాలు తీసుకొచ్చిన ఘనత సిపిఐదని సురేష్ అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిర్వహించి దున్నేవాడికి భూమి కావాలని పోరాడి తెలంగాణలో 4000 మంది కమ్యూనిస్టుల ఆత్మార్పణతో పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన పార్టీ సిపిఐ అని 100 వసంతాల కార్యక్రమాన్ని పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడానికి పార్టీ శ్రేణులు సానుభూతిపరులు ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సురేష్ పిలుపునిచ్చారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఏంసూర్ రోడ్ లోని షాది ఖానా ముందు పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి అమీషా దిష్టిబొమ్మను దగ్ధం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్మల జితేందర్ రెడ్డి సింగ్ నరసింహారావు దండు ఆదినారాయణ టౌన్ కార్యదర్శి నిమ్మటూరు రామకృష్ణ మండల కార్యదర్శి యోబు జిల్లా కౌన్సిల్ సభ్యులు రామలక్ష్మి మహిళా సంఘం డివిజన్ కన్వీనర్ ఎస్ కే రంజాన్ బి మద్దూరు శ్రావణ్ నలబోతు నరసింహారావు సింగరేణి యూనియన్ నాయకులు ధారా భీమయ్య సముద్రాల సుధాకర్ భాస్కర్ నారాయణరావు అజయ్ అమిత్ లక్ష్మీ సీతమ్మ సత్యనారాయణ కేశవరావు రమేషు తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు

## సింగరేణిలో పరిపాలన గాడి తప్పింది

### ఏఐటీయూసీ అదనపు జనరల్ సెక్రటరీ రంగ య్య





సత్తుపల్లి డిసెంబర్ 20 ప్రభాత్ వా ర్త

సింగరేణిలో పరిపాలన వ్యవస్థ పూర్తిగా గాడిదప్పిందని కార్మికులకు రక్షణ లేకుండా పోయిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ఏఐటియుసి అదనపు జనరల్ సెక్రెటరీ మిరియాల రంగయ్య ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ గతంలో సింగరేణిలో పనిచేసిన సిఎండి నాటి కెసిఆర్ పాలనకు తొత్తుగా వ్యవహరించి సింగరేణి వ్యవస్థ మొత్తాన్ని భ్రష్టు పట్టించాడని నేడు కార్మికులకు రక్షణ లేకుండా పోయిందని ఆరోపించారు. ప్రస్తుతం ఉన్న సీఎండీ బలరాం నాయక్ సింగరేణి పాలనను గాడిలో పెడుతున్నారని ఆయననే సీఎండీగా కొనసాగించాలని రంగయ్య ప్రభుత్వాన్ని కోరారు. సింగరేణిలో కార్మికులు కష్టంతో అధిక లాభాలు ఆర్జించి పెడుతున్నారని కానీ సంస్థలో యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల పనిచేసే సింగరేణి కార్మికులకు గతంలో అండర్ గ్రౌండ్ లో ప్రమాదాలు జరిగాయని నేడు ఓపెన్ కాస్ట్ లో కూడా ప్రమాదాలు జరగటం వల్ల కార్మికులకు రక్షణ లేకుండా పోయిందని రంగయ్య ఆరోపించారు. సింగరేణికే తలమానికంగా ఉన్న సత్తుపల్లి గనులలో నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి అవుతుందని సూపర్వైజింగ్ సేఫ్టీ కమిటీలు లేకపోవడం వల్ల కార్మికుల్లో ఆందోళన నెలకొందని ఆయన అన్నారు.ప్రతి మూడు నెలలకు ఒకసారి సీఎండీతో గుర్తింపు కార్మిక సంఘంతో సమావేశం జరగాల్సి ఉందని ఈ మీటింగ్ ఈ నెలాఖరిలో జరుగుతుందన్నారు. సింగరేణిలో అవసరమైన మ్యాన్ పవర్ లేదని 70 వేల మంది అవసరమైనప్పటికీకేవలం 40 వేలమంది ఉన్నారని , ఉత్పత్తి ఇవ్వడానికి కార్మికులు సిద్ధంగా ఉన్నారని కానీ కార్మికులకు ఇన్సెంటు సింగరేణి సంస్థ ఇవ్వడం లేదనిరంగయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సత్తుపల్లి జె.వి.ఆర్ ఓసి దగ్గరనుంచి కిష్టారం వరకు దాదాపు 400 కోట్ల రూపాయలు నిధులతో నిర్మించిన శైలు బంకర్లు రెండు దెబ్బతిన్నాయని ఈ బంకర్ నిర్మాణంలో పర్యవేక్షణ లోపం నాణ్యత లేని పరికరాలు వాడటం వల్ల దెబ్బతిన్నాయని రంగయ్య ఆరోపించారు. ఎన్నికల ముందు గుర్తింపు సంఘం చేసినటువంటి వాగ్దానాలన్నీ తప్పకుండా నెరవేరుస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. గోదావరి పరివాహక ప్రాంతం మొత్తం బొగ్గు నిక్షేపాలున్నట్లు సర్వేలో తేలిందని సింగరేణి యాజమాన్యం పై దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. ప్రపంచంలోనే ఏఐటీయూసీ సంఘం అతి పెద్ద సంఘంగా పేరు పొందిందని సింగరేణి యాజమాన్యానికి కార్మికులకులకు మధ్య వారిదిగా మా సంఘం పనిచేస్తుందని గుర్తు చేశారు. సమావేశంలో సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ వీరస్వామి బ్రాంచ్ కార్యదర్శి ఎస్ సుధాకర్ బ్రాంచ్ ఉపాధ్యక్షులు దారా భీమయ్య బ్రాంచి అసిస్టెంట్ సెక్రటరీ ఎస్ సూర్య ప్రకాష్ రావు కోశాధికారి డి నరసింహారావు జేవియర్ ఫిట్ సెక్రటరీ జి నరసింహారావు హాజరైన వారిలో ఉన్నారు.

## ధాన్యం శుభ్రం చేసే పరికరాలు పంపిణి



కల్లూరు, డిసెంబర్ 20, ప్రభాతవార్త

కొనుగోలు కేంద్రాలకు ధాన్యం శుభ్రం చేసే పరికరాలను పంపిణీ చేస్తున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజా దేవి తెలిపారు. కల్లూరులోగల వ్యవసాయ మార్కెట్ కమిటి ఆవరణలో చైర్మన్ భాగం నీరజాదేవి మాట్లాడుతూ రైతుల అసౌకర్యార్థం కొనుగోలు కేంద్రాలలో ఇబ్బందులు లేకుండా ధాన్యంలో దుమ్ము, ధూళి, మట్టి లేకుండా కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని ప్రభుత్వానికి అమ్మేందుకు మద్ధతు ధర పొందేందుకు ఈ యంత్రాలు ఉపయోగపడుతాయని తెలిపారు. కల్లూరు, పెనుబల్లి మండలాల్లో ఉన్న కొనుగోలు కేంద్రాలకు ఈ పరికరాలను పంపిణీ చేస్తున్నట్లు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి కార్యదర్శి పంతులు, పర్యవేక్షకులు జగదీష్, సిబ్బంది సాత్విక తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధాన్యం శుభ్రంచేసే యంత్రాలు రైతుల కోరిక మేరకు రప్పించడంతో చైర్మన్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## నేడు మంత్రి పొంగులేటిచే ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణానికి శంకుస్థాపనలు

కల్లూరు, డిసెంబర్ 20, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర రెవన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేడు కల్లూరులో పర్యటించనున్నారని ఎఎంసి చైర్మన్ భాగం నీరజా చౌదరి తెలిపారు. శనివారం ఉదయం గం. 9.30లకు కల్లూరు పట్టణంలోని ఎంపిడిఓ ఆఫీస్ నందు ఇందిరమ్మ ఇళ్ళ శంకుస్థాపన కార్యక్రమానికి మంత్రి పొంగులేటి హాజరు కానున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్‌లు హాజరవుతున్నారని, కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, పెద్దలు పాల్గొనాలని ఆమె కోరారు.

## అమిత్ షాను బర్తరఫ్ చేయాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పార్లమెంట్‌లో డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్ షాను బర్త రఫ్ చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యం రావు డిమాండ్ చేశారు. అంబేద్కర్ చిత్ర పటంతో నిరసన కార్యక్రమం చేపట్టారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యం రావు, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లాల ప్రశాంత్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మోదుంపల్లి శ్రావణ్ మాట్లాడుతూ మనువాదం కాదు మానవతా వాదం ఉండాలన్నారు.





**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## కార్మికుడు మృతి పట్ల ఏఐటీయూసీ సంతాపం



సత్తుపల్లి డిసెంబర్ 20 ప్రభాతవా ర్త

మణుగూరు ఓపెన్ కాస్ట్ గన్ లో డంపర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న మూల్ చందు ప్రమాదవశాత్తు శుక్రవారం జరిగింది. సత్తుపల్లి జెవిఆర్ ఓపెన్ కాస్ట్ గనిలో ఆపరేటర్ మూల్ చందు ప్రమాదవశాత్తు డంపర్ పట్టివటంతో ఆకస్మిత మృతి పట్ల ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం జేవిఆర్ఓసీలో ఆ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు య సుధాకర్ డి భీమయ్య జి నరసింహారావు కే శ్రీనివాస్ డి నరసింహారావు టి ఉపేంద్ర సారి కే వెంకటేశ్వర్లు మహేషు రామ్మోహన్రావు వినయ్ ఈ కోటేశ్వరరావు బాలసుబ్రమణ్యం తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

## సర్వేను వేగవంతం చేయండి: ఆర్డిఓ



తల్లాడ, డిసెంబర్ 20, ప్రభాతవార్త

ఇందిరమ్మ ఇళ్ళ సర్వేను పకట్బందీగా చేయడంతో పాటు వేగం పెంచాలని కల్లూరు ఆర్డిఓ రాజేంద్ర గౌడ్ కోరారు. శుక్రవారం రంగం బంజర, మిట్టపల్లి, నూతనకల్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ళ సర్వేను తనిఖీ చేసిన అనంతరం పంచాయితీ కార్యదర్శులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోగా సర్వే పూర్తి చేయాలని, ఉదయం గం. 7.00ల వరకే సర్వేలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్ ఖాజా మొయినుద్దీన్, పంచాయితీ కార్యదర్శి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైకు స్వాగతం పలికిన సిబ్బంది

కల్లూరు, డిసెంబర్ 20, ప్రభాతవార్త



కల్లూరు నూతన ఎస్సైగా బాథ్యతలు చేపట్టిన హరితను శుక్రవారం పోలీస్ స్టేషన్ ఎఎస్ఐ, పోలీస్ సిబ్బందితో పాటు మండలంలోని పలు రాజకీయ పార్టీల నాయకులు, ప్రముఖులు మర్యాద పూర్వకంగా కలుసుకుని, పుష్పగుచ్చాలిచ్చి, శాలువాలతో సన్మానించి, పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ కొరకు 100కు ఫోన్ చేస్తే వెంటనే స్పందిస్తామని తెలిపారు. అలాగే శాంతిభద్రల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. ప్రజా సమస్యలపై, ఇబ్బందులపై నేరుగా పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించవచ్చని నూతన ఎస్సై హరిత తెలిపారు.

# ఉపాధ్యాయులు మనస్సు పెట్టి విద్యా బోధన చేయాలి

**-చదువుకున్న పాఠశాలను విద్యార్థులు మర్చిపోవద్దు-పిల్లల భవిష్యత్ కోసం ప్రణాళికా బద్దంగా పని చేయాలి**

**-జిల్లా కలక్టర్ ముజమ్మిల్‌ఖాన్ వెల్లడి-జిల్లా కలక్టర్‌ను ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు**

*నేలకొండపల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త:*

ఉపాధ్యాయులు మనస్సు పెట్టి విద్యార్దులకు విద్యను భోదించాలని జిల్లా కలక్టర్ ముజమ్మిల్‌ఖాన్ వెల్లడించారు. విద్యార్దులు తాము విద్యను అభ్యసించిన పాఠశాలను ఎప్పటికి మరిచి పోవద్దని ఆయన చెప్పారు. విద్యార్దుల చదువు పట్ల ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా బాధ్యత తీసుకోవాలని ఆయన చెప్పారు. పిల్లల భవిష్యత్ కోసం ప్రణాళికా బద్దంగా మనమంతా కలిసి పని చేయాలని ఆయన చెప్పారు. శుక్రవారం నేలకొండపల్లి లోని సింగారెడ్డిపాలెం మండల పరిషత్ ప్రాధమిక పాఠశాల వార్షికోత్సవ వేడుకలు విజయవంతంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిధిగా హజరైన జిల్లా కలక్టర్





విద్యార్దులతో ఆయన ముచ్చటించారు. విద్యార్దులతో కల్సి ఆయన ఫోటోలు దిగారు. చిన్నారి విద్యార్దులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు జిల్లా కలక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌ను బాగా ఆకట్టుకున్నాయి. సింగారెడ్డిపాలెం ఎంపిపిఎస్ హెడ్మాస్టర్ హరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు జిల్లా కలక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌కు జ్ఞాపికను బహుకరించారు. ఈ సందర్బంగా జిల్లా కలక్టర్ ముజమ్మిల్‌ఖాన్





ముజమ్మిల్‌ఖాన్ విద్యార్దులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆద్యంతం ఆసక్తిగా తిలకించారు. కొమరంభీమ్, చాకలి ఐలమ్మ పాత్రలను ఏకపాత్రాభినయం చేసిన చిన్నారి విద్యార్దులతో పాటు పలు సాం స్కృతిక ప్రదర్శనలు చేసిన విద్యార్దులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. చిన్నారి మాట్లాడుతూ విద్యార్దులు జీవితంలో గొప్ప స్దాయికి ఎదిగేందుకు ఆంగ్లభాష పరిజ్ఞానం, కమ్యూనికేషన్ స్కిల్స్, కేరియర్ గైడెన్స్, ఎక్స్పోజర్ విజిట్స్ చాలా అవసరమని ఆయన చెప్పారు. విద్యార్దుల కోసం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమయం కేటాయించాలని ఆయన చెప్పారు. పాఠశాలకు ప్రతి విద్యార్ది హాజరయ్యే విధంగా ఉపాధ్యాయులు చూసుకోవాలని ఆయన అన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్దులకు నాణ్యమైన విద్యను ఉపాధ్యాయులు భోదించాలని ఆయన చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసామన్నారు. విద్య వల్ల సమాజాన్ని అర్దం చేసుకోవడంతో పాటు ఉద్యోగం చేసుకునే అవకాశం ఉంటుందని ఆయన చెప్పారు. విద్యార్దుల తల్లిదండ్రులు కూడా పాఠశాలకు వచ్చి తమ పిల్లలు ఏవిధంగా చదువుతున్నారో ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని ఆయన చెప్పారు. ప్రయివేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్దులకు మెరుగైన అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఇవో సోమశేఖరశర్మ, నేలకొండపల్లి ఎంపిడివో యం.యర్రయ్య, మండల తహసీల్దార్ బి.మాణిక్యరావు, ఎంఇవో బి.చలపతిరావు, మండల ఏవో ఎం.రాధ, ఆరైలు అల్లం రవికుమార్, ఆలస్యం మధుసూదనరావు, సింగారెడ్డిపాలెం ఎంపిపిఎస్ హెడ్మాస్టర్ హరి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్దుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు సేవ చేయడమే నాఅభిమతం

**-ఎన్నికల వరకే రాజకీయాలు, ఆతర్వాత అభివృద్ది పైననే దృష్టి-విలేకరులతో మచ్చటించిన మాజీ ఎమ్మెల్యే కందాళ వెల్లడి**

*నేలకొండపల్లి, ప్రభాతవార్త:*

ఎన్నికల వరకే రాజకీయాలు, ఆతర్వాత అభివృద్ది పైననే దృష్టి పెట్టాలి, పేద ప్రజలకు సేవ చేయడమే నాఅభిమతం అని పాలేరు శాసనసభ్యుడు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కందాళ ఉపేందరరెడ్డి వెల్లడించారు. శుక్రవారం నేలకొండపలి లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాయలం నందు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. అంతకు ముందు బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు గొలుసు రవి ఇంటికి ఆయన వెళ్ళి అల్పాహారం స్వీకరించారు. పైనంపల్లి గ్రామంలో మండల బిఆర్ఎస్

నాయకుడు కుక్కల సామేలు, పుష్పమ్మ కుమార్తె వివాహ వేడుకలకు ఆయన హజరై నూతన వధూవరులు ప్రవీణ, నవీన్‌కుమార్‌లను ఆయన ఆశీర్వదించారు. చెన్నారం గ్రామంలో ఇటీవల కంటి ఆపరేషన్ చేసుకున్న బిఆర్ఎస్ నాయకుడు చాగంటి మధుసూదనరావును



ఆయన పరామర్శించారు. అనంతరం స్దానిక మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాయం నందు విలేకరులతో పాలేరు మాజీ శాసనసభ్యుడు కందాల ఉపేందరరెడ్డి కాసేపు ముచ్చటించారు. తాను శాసనసభ్యుడుగా ఉన్నప్పుడు తన సొంత పైసలతో అనేక అభివృద్ది పనులు చేపట్టానని ఆయన చెప్పారు. నేను ఈ ప్రాంత వాసిని కాబట్టి ఓడినా ఈ ప్రాంత అభివృద్దికి కృషి చేసానని, వేరే వాళ్ళకు ఆభావన ఉండదని, ఈరోజు ఉంటారు, రేపు వెళ్ళి పోతారని ఆయన అన్నారు. 2009లోనే పాలేరు నియోజకవర్గంలో అభివృద్ది పనులకు రూ.80లక్షలు ఖర్చు చేసానని ఆయన చెప్పారు. ఎన్నికలలో ప్రజలు ఓట్ల కోసం డబ్బులు తీసుకోకుండా అందుబాటులో ఉంటూ పని చేసే వారినే ఎన్నుకోవాలని ఆయన చెప్పారు. నేను ఎవ్వరిన కించపర్చలేదు, నన్ను ఎవ్వరు కించపర్చే విధంగా మాట్లాడలేదన్నారు. నన్ను ఓడించిన ప్రజలకు ఇప్పుడు అర్దం అవుతోంది. జనం కోసమే పని చేస్తా, జనం మద్యనే ఉంటానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, పైనంపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, గొలుసు రవి, ఎండి వాజిద్, కొండా కనకప్రసాదు, కమదన ప్రవీణ్, పగిడిమర్రి అజయ్, శీలం వెంకటలక్ష్మీ, అనగాని నర్సింహరావు, భూక్య సుధాకర్, చెరువు నర్సింహరావు, పగిడికత్తుల రాంబాబు, కాసాని వెంకటేష్, మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

## యుటీఎఫ్ మహాసభల ను జయప్రదం చేయండి

*నేలకొండపల్లి, ప్రభాతవార్త:*

ఈనెల 28, 29, 30 తేదీలలో నల్లగొండలో జరగనున్న యుటిఎఫ్ రాష్ట్ర ఆరవ విద్యా, వైజ్ఞానిక మహాసభలు జయప్రదం చేయాలని మండల విద్యాశాఖ అధికారి బి.చలపతిరావు అన్నారు. శుక్రవారం మండల మానవ వనరుల కేంద్రం వద్ద టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర మహాసభల గోడపత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చలపతిరావు మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధికి యుటిఎఫ్ చేస్తున్న కృషిని అభినందించారు. గోడ పత్రిక ఆవిష్కరణలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, అప్పలనర్సింపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, చెన్నారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాణిశ్రీ, టిఎస్ యుటిఎఫ్ నేలకొండపల్లి మండల కమిటీ అధ్యక్షులు మందడపు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి తొర్తి గురవయ్య, రాంబాబు వేణు, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, ప్రతిమ, గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## జిల్లా కలక్టర్‌కు వినతిపత్రం అందచేసిన జర్నలిస్టులు



*నేలకొండపల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త:*

జాతీయ రహదారి నిర్మాణంలో ఇండ్ల స్దలాలు కోల్పోయిన జర్నలిస్టులకు తిరిగి ఇళ్ళ స్దలాలు ఇవ్వాలని కోరుతూ టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా సహయ కార్యదర్శి పోలంపల్లి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జర్నలిస్టులు శుక్రవారం నేలకొండపల్లి గ్రామంకు వచ్చిన జిల్లా కలక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌కు వినతిపత్రం అందచేసారు. రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులకు ఇండ్ల స్దలాలు ఇవ్వాలన్న ప్రభుత్వ నిర్ణయం మేరకు నేలకొండపల్లిలో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు అందరికి ఇండ్ల స్దలాలు కేటాయించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో స్దానిక జర్నలిస్టులు అత్తులూరి హనుమంతరావు, పెంటమళ్ళ కోటయ్య, మెల్లల ఉపేందర్, శివరాజు నర్సింహరావు, గొలుసు ఆంజనేయులు, తుమ్మా ఉపేందర్, దేగల వెంకటేశ్వరరావు, బైరం ప్రసాదరావు, మేళ్ళచెరువు వెంకటేశ్వర్లు, చిర్రా ముక్కంటి, మల్లెబోయిన ఉపేందర్, కోలేటి నారాయణ, మామిడి ప్రవీణ్, దుడ్డెల సంజయ్, గంజికుంట్ల వెంకన్న, వడ్లమూడి వెంకటేశ్వర్లు, రాంబాబు, తేజావత్ గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ నూతన పాలకమండలి కమిటీ ప్రమాణ స్వీకారం



*నేలకొండపల్లి, , ప్రభాతవార్త :*

బోదులబండ గ్రామం లోని శ్రీసువర్చల ఆంజనేయస్వామి దేవాలయం నూతన పాలకమండలి కమిటీ ప్రమాణ స్వీకారం శుక్రవారం జరిగింది. ఈ నూతన పాలకమండలి కమిటీ చైర్మన్ గా మీసా శ్రీదేవి, పాలకమండలి సభ్యులుగా పొట్టపింజర తేజశ్రీ, నెల్లూరి పుష్పవతి, అనంత మధురమ, కారంశెట్టి నాగమణి లను ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ అనిల్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో పాలేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి, ఎండోమెంట్ ఈవో శ్రీకాంత్, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బి హరినాథ్ బాబు, మండల కాంగ్రెస్ నాయకులు నెల్లూరు భద్రయ్య, శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు మీసా నాగేశ్వరరావు, బొడ్డు బొందయ్య, కట్టెకోల నాగేశ్వరావు, మీసా ముత్తయ్య, ఎస్.కె ఖాజా మియా, అనంతు కాశయ్య పొట్ట పింజర నరేష్, గండు మహేష్, డాక్టర్ అహ్మద్, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీలపై నియంత్రణ

## రూ.కోట్ల వ్యాపారంపై నిఘా

**నాణ్యత అంశంలో రాజీపడేది లేదంటున్న సర్కార్**

**రిజిస్ట్రేషన్ల వివరాలు సేకరించాలని హుకుం**

**నిరంతర పర్యవేక్షణకోసం హార్టికల్చర్‌కి ఆదేశాలు**

**అశ్వారావుపేట:ప్రభాతవార్త:**

రాష్ట్రవ్యాప్తంగా.. ఆమాటకొస్తే ప్రధానంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని వందలాది నర్సరీలపై సమగ్ర పర్యవేక్షణ ఉండితీరాలని కాంగ్రెస్ సర్కార్ సంబంధిత ఉద్యానవన అధికారులను ఆదేశించినట్లు అత్యంత విశ్వసనీయంగా తెలిసింది. నిత్యం కోటానుకోట్ల వ్యాపారం సాగుతుండగా.,అదే నిష్పత్తిలో మామిడి,కొబ్బరి,జీడిమామిడి,అంట్లతో పాటు వివిధ పూలరకాల మొక్కలు దేశంలోని పలు ప్రాంతాలకు రవాణా అవుతుండగా, హైబ్రెడైజేషన్ విషయంలో నాణ్యతలపై ఫిర్యాదులు అందుతున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో విచ్చలవిడిగా.,హార్టికల్చర్ అజమాయిషీ లేకుండా.,కొందరు యజమానుల ఇష్టారాజ్యంగా పేట్రేగిపోతున్న గాడి తప్పిన వ్యవస్థని దారిలో పెట్టేందుకు ప్రస్తుత సర్కార్ దృష్టిసారించినట్లు ప్రభాతవార్త దృష్టికి వచ్చింది. ఇందుకుగాను ఆయా జిల్లాల ఉద్యానవన అధికారులకు రాజధాని నుంచి అనేక మార్గదర్శకాలు అందినట్లు సమాచారం. అత్యంత ప్రాధాన్యత గల ఈ రంగానికి సంబంధించి ఈరోజునుంచీ సమగ్ర వివరాలను అందించడం జరుగుతుంది. ఇక వివరాల్లోకి వెళదాం.

**2017 నర్సరీ చట్టాన్ని అనుసరించాల్సిందే:**

రైతులను మోసగించే నర్సరీలను సమగ్ర విచారణ ద్వారా జైలుకు పంపించాలనేది ఈచట్టపు మౌలిక లక్ష్యం. అంట్లుకట్టే దశ నుంచి రైతులకు విక్రయించే వరకూ ఉన్న అన్ని దశల్లో హార్టికల్చర్ అధికారుల పర్యవేక్షణ అనివార్యమని 27 పేజీల ఈ 2017 నర్సరీల నియంత్రణ చట్టం చెబుతున్నది. ఉద్యాన నర్సరీల నియంత్రణ చట్టం 2012కి తాజా రెగ్యులేషన్ అనేక సవరణలు చేసింది. రైతులను మోసగించే ఏ చర్యలనూ సహించరాదని, ఎక్కడ తేడా వచ్చినా సదరు నర్సరీల యజమానులపై పిడి చట్టాన్ని ప్రయోగించాలని అందులో కఠిన నిబంధనలు



విధించారు. నర్సరీల నిర్వాహకులు విధిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. దరఖాస్తు-కె ప్రకారం పర్మిట్లను ఫారం-ఎల్ లో సమర్పించాల్సి ఉంటుంది. నాసిరకం మొక్కలు, రకంకాని రకం, జన్యుపరమైన సమస్యలు ఏవేని మొక్కల ఉత్పత్తిలో వచ్చినట్లుయితే, సంబంధిత బాధిత రైతుల ఫిర్యాదు మేరకు ఆయా నర్సరీల నిర్వాహకులపై క్రిమినల్ కేసులు పెట్టడమే కాకుండా, ఆ పర్మిట్లను రద్దుచేసే అధికారం(ఒకవేళ ఉంటే) కూడా ఈచట్టం దఖలు పరచింది. దరఖాస్తుదారులు తాము నర్సరీలను ఏర్పాటుచేయబోయే భూముల సమగ్ర వివరాలను అందించాలి. ఎన్ని ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్నారు, లేఅవుట్లతో పాటుగా, ఈభూములు గిరిజనేతర ప్రాంతాల్లో ఉన్నాయా లేదా, అనే వివరాలను తప్పకుండా పొందుపరచాలి. బోరుబావులు, విద్యుత్ కనెక్షన్ల వివరాలు, వీటికి డ్రిప్ పొందిన విధానమేమిటి, కమర్షియల్ సెక్టార్‌లో ఉన్న ఈ నర్సరీలకు డ్రిప్ పరికరాలను పూర్తి ధరతో కొనుగోలు చేశారా లేదా, విద్యుత్ కనెక్షన్లు ఉచిత కనెక్షన్లుగా ఉన్నాయా, లేక వ్యాపార క్యాటగిరికింద ఉన్నాయా, ఏదేని ప్రభుత్వ సబ్సిడీలను ఈవ్యాపారానికి వినియోగిస్తున్నారా లేదా అనే విషయాలను స్పష్టంగా తెలియచెప్పాల్సి ఉంటుంది. “ ఎఫ్ ” రిజిస్టర్ ద్వారా విధిగా లైసెన్సుల వివరాలను వినియోగదారులకు పారదర్శకంగా అందుబాటులో ఉంచాలి. నర్సరీలో ఉత్పత్తి కాబడిన మొక్కల వివరాలు అంటే మదర్‌ప్లాంట్ల సేకరణ, రూట్‌స్టాక్ (వేరుమూలం), తదితర వివరాలను క్లాజ్ (బి), సెక్షన్-6కు అనుగుణంగా నర్సరీ చట్టం ప్రకారం నిత్యం అందరికీ అందుబాటులో ఉంచాల్సి ఉంటుంది. పలు పండ్ల మొక్కల సోర్స్, బిల్లుల వివరాలు, బ్యాచ్‌లేదా లాట్ నెంబర్లు, విత్తనపరీక్ష, డాక్యుమెంట్లు, ప్యాకింగ్‌తేది వంటి సమాచారం కూడా వినియోగదారులకు అందుబాటులో ఉండాలి. క్లాజ్ (జి) సెక్షన్-6 ప్రకారం పండ్లమొక్కల పేరు, రకం, ముఖ్యంగా ఆ మొక్కల వయస్సు, కొనుగోలుచేసిన వ్యక్తిచిరునామా తెలియజేయాలి. నర్సరీలో మొక్కల ఎదుగుదలకు తీసుకున్న సస్యరక్షణ వివరాలను తెలియజేసే రిజిస్టర్‌ను కూడా నిర్వహించాలి. “ఫారం-జె” లో తల్లి మొక్కలకు సంబంధించి ప్రత్యేక సమాచారం నమోదు చేయాలి. ఏడాదిలో ఏ మదర్ ప్లాంటునుంచి ఎంత సాయన్ మెటీరియల్‌ను సేకరించారో స్పష్టం చేయాలి. ఈ రిజిస్టర్లను సంబంధిత అధికారులతోపాటుగా, పౌరులెవరైనా తనిఖీచేసే వీలున్నది.

దీనిపై 2016 లోనే నాటి హార్టికల్చర్ విభాగం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నర్సరీ నిర్వాహకులకు ఖచ్చితమైన ఆదేశాలిచ్చినా ఫలితం కనపడలేదని, అక్రమాలు మితిమీరాయని రాష్ట్రస్థాయి అధికారి ఒకరు ప్రభాతవార్తకు వివరించారు.. ఇందులో ఎట్టిపరిస్థితుల్లో రాజీలేదని హెచ్చరించారు. ఈవిషయంలో ఏదేని సంబంధిత హార్టికల్చర్ అధికారి నిర్లక్ష్యం వహిస్తే.,ఈ అక్రమాల్లో వారికి కూడా వాటాలు ఉన్నట్లుగా భావించాల్సి వస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. ముఖ్యంగా మదర్‌ప్లాంట్ల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, నర్సరీల్లోనే ప్రత్యేకంగా వాటి బ్లాక్ స్ని ఏర్పాటుచేయాల్సి ఉంటుందని వివరించారు. పౌరులెవరైనా సరే అక్రమాలపై ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. ముందు స్థానిక హెచ్ఓ కు తెలియపరచాలని, అక్కడ స్పందన లేకపోతే పై వారి దృష్టికి తీసుకువస్తే చర్యలు తప్పవన్నారు.

**రిజిస్ట్రేషన్ అనివార్యం :**

దీంతోపాటు ప్రతీ నర్సరీ చట్టపరిధిలో విధిగా రిజిస్ట్రేషన్ చేయించాల్సిందేనని సర్కార్ ఆదేశాలిచ్చింది. తెలంగాణా రిజిస్ట్రేషన్ ఆఫ్ హార్టికల్చర్ నర్సరీస్ రెగ్యులేషన్ ఏక్ట్ 2010 ద్వారా ఇది అమలు చేయాల్సిన బాధ్యత సంబంధిత ఉద్యానవన అధికారులదేనని తాజాగా పేర్కొన్నారు. ఇందులో పొందుపరచబడిన మొత్తం 23 విధివిధానాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఏఒక్కదాన్ని నిర్లక్ష్యం చేయరాదని హెచ్చరించారు. ఈ అంశాలన్నింటిమీదా సీరియల్ కథనాలను అందించడం జరుగుతుంది.

---

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పక్కా ప్రణాళికతో పని చేయాలి

**కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఫుట్ పాత్ ఆక్రమణల తొలగింపునకు ప్రణాళికాబద్ధంగా చర్యలు**

**నిర్మాణ సామగ్రి రోడ్డుపై వేయకుండా చర్యలు**

**రోడ్డు సేఫ్టీ కోసం తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్, సి.పి.**

**ఖమ్మం, డిసెంబర్ 20, ప్రభాతవార్త :**

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పక్కా ప్రణాళికతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో రోడ్డు సేఫ్టీ కోసం తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ లతో కలిసి సమీక్షించారు.జిల్లా వ్యాప్తంగా బ్లాక్ స్పాట్స్ గుర్తింపు, ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు, సైన్, స్పీడ్ లిమిట్ బోర్డుల ఏర్పాటు, రోడ్డు సేఫ్టీపై ప్రజలకు అవగాహన కల్పించడం వంటి పలు అంశాలపై కలెక్టర్ చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రోడ్లపై జరిగే ప్రమాదాల నియంత్రణకు మనమంతా ప్రణాళికాబద్ధంగా పని చేయాలని అన్నారు. రోడ్లపై ప్రమాదాలు జరగడానికి రెండు కారణాలు ఉంటాయని, రోడ్లు బాగా లేకపోవడం, వాహనదారులు నియమాలను అతిక్రమిస్తూ వాహనాలు నడపడం, వీటి నివారణకు ఎటువంటి చర్యలు తీసుకోవాలో ప్రణాళికలు తయారు చేస్తూ, వాటి అమలును నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని అన్నారు. రాబోయే సమావేశానికి జిల్లా విద్యాశాఖ అధికారిని కూడా ఆహ్వానించాలని, జిల్లాలో ఉన్న స్కూల్ జోన్ ఏరియా లను ట్రాక్ చేయాలని, అక్కడ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగించాలని అన్నారు. ఫుట్ పాత్ లు ఆక్రమించడం వల్ల ప్రజలు రోడ్లపై నడుస్తూ ప్రమాదాలకు గురవుతున్నారని, వీటి నివారణ కోసం ఫుట్ పాత్ ఆక్రమణ దారులకు నోటీసులు ఇచ్చి వాటిని తొలగించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. రోడ్లపై నిర్మాణాలకు



సంబంధించిన సామాగ్రి ఉంచడం వల్ల వాహనాలు జారిపడి ప్రమాదాలకు గురవుతున్నాయని అన్నారు.జిల్లాలో జరిగే నిర్మాణాల వద్ద ఇటుక, ఇసుకను వారి నిర్మాణ స్థలం పరిధిలో పెట్టాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో జాతీయ రహదారులు, స్టేట్ రోడ్లు, పంచాయతీ రోడ్లపై అహేతుకమైన స్పీడ్ బంప్ లను పరిశీలించి తొలగించాలని కలెక్టర్ తెలిపారు. రోడ్లపై బస్సులు ఆగకుండా చూడాలని, బస్సు బే లలో మాత్రమే బస్సులు ఆపేలా చూడాలని, దీనిపై రోడ్డు రవాణా శాఖకు సూచనలు జారీ చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. రోడ్డు సేఫ్టీ ప్రమాణాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఆటో డ్రైవర్లకు ప్రత్యేక కార్యక్రమం చేపట్టాలని అన్నారు. రోడ్లపై గుంతలు పూడ్చే కార్యక్రమం, మరమ్మత్తు పనులు సహేతుకంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ఇంజనీరింగ్ అధికారులకు రోడ్ సేఫ్టీలో పాటించాల్సిన ప్రమాణాలపై అవగాహన కల్పించాలని అన్నారు.ఎన్.హెచ్ లలో ఎక్కడ స్పీడ్ లిమిట్ బోర్డులు కనపడటం లేదని, వీటిని వెంటనే ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న రోడ్డు లకు సంబంధించి సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని అన్నారు. పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, ప్రమాదాలు జరిగే ప్రదేశాలను పోలీస్ అధికారులు, ఇతర అధికారులు పరిశీలించాలని, అక్కడ ప్రమాదాలు జరిగే అవకాశాలను తగ్గించేందుకు మనం కలిసి పని చేయాలని అన్నారు. రోడ్లపై ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. వైరా బ్రిడ్జి దగ్గర రెగ్యులర్ గా సమస్యలు వస్తున్నాయని , జాతీయ రహదారుల అధికారులతో సమన్వయం చేసుకుంటూ తక్కువ ఖర్చుతో తక్కువ సమయంలో నూతన బ్రిడ్జి ఏర్పాటుకు అవకాశాలు పరిశీలించాలని అన్నారు. డివైడర్ లేని రోడ్ల పై రాత్రి సమయాల్లో ప్రయాణం కొంత రిస్క్ ఉందని, ఇటువంటి వివిధ సమస్యలకు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఆర్ బీ ఎస్ఇ హేమలత, జిల్లా రవాణా అధికారి వరప్రసాద్, పోలీస్, రవాణా, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## డా॥ బిఆర్ అంబేద్కర్‌ను కించపరిచిన

# అమిత్‌షా, మోడీ ప్రజలకు క్షమాపణ చెప్పాలి...

**కామేపల్లి,డిసెంబర్ 20, ప్రభాతవార్త :** రాజ్యాంగ నిర్మాత డా॥ బిఆర్ అంబేద్కర్ పేరును కాకుండా రేవుడిని స్మరించుకుంటే మీకు సన్వర్గం లభిస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తప్పుడు వాఖ్యాలు చేయడాన్ని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు ఎస్వీ రాకేష్ శుక్రవారం తీవ్రంగా ఖండించారు. రాజ్యసభలో డా॥ బిఆర్ అంబేద్కర్‌పై అమిత్‌షా చేసిన అనుచిత వాఖ్యాలను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు తీవ్రంగా ఖండించాలని ఆయన కోరారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ కేంద్ర పాలకులకు అంబేద్కర్ అంటే చిన్నచూపు అని వారు వల్లిస్తున్న సామాజిక న్యాయం బూటకమని, నరేంద్రమోడీ, అమిత్‌షా మనువాద బావాజాలంతో దేశంలో కుల మతాలు



ఉండాలని, ప్రజల మధ్య ఆర్థిక, రాజకీయ, సామాజిక సాంస్కృతిక బేధాలు ఉండాలని కోరుకుంటున్నారని, దీనిని బట్టి అర్థం అవుతుందని ఆయన అన్నారు. ఎన్నికల రాజకీయాలకు అంబేద్కర్‌ను వాడుకుంటూనే, మరొకవైపున అంబేద్కర్‌ను అడుగడుగునా అవమానపరుస్తూ దేశంలో దళిత వర్గాలను చిన్నచూపు చూస్తున్నారని, ఆర్ఎస్ఎస్, బజరంగళ్, విశ్వహిందూ పరిషత్తు మతోన్మాద సంఘాలు కులాల మధ్య మతాల మధ్య కొట్టాటలు ఎపెట్టి హత్యాకాండను కొనసాగిస్తున్నారని ఆయన విమర్శించారు. అంబేద్కర్ మీద వీరికి ఏ మాత్రం ప్రేమ, అభిమానం ఉంటే పార్లమెంట్‌లో విగ్రహాన్ని పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అమిత్ షా, నరేంద్రమోడీ బేషరతుగా ప్రజలకు క్షమాపణ చెప్పి, ఏ మాత్రం లౌకిక విలువల మీద నమ్మకం ఉంటే వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## గిరిజన బాలబాలికల శాశ్వత హాస్టల్ భవనాల ఏర్పాటుకు కృషి చేయాలి...

### జాతీయ ఎస్టీ కమిషన్‌ను కోరిన ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ జాతీయ కోశాధికారి భట్టు వెంకన్న

### టెలి కమ్యూనికేషన్ సభ్యులు భట్టు నాగేశ్వరరావు

**కామేపల్లి,డిసెంబర్ 20, ప్రభాతవార్త :** గిరిజన బాల బాలికలకు శాశ్వత హాస్టల్ భవనాల ఏర్పాటుకు కృషి చేయాలని జాతీయ ఎస్టీ కమిషన్‌ను ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ జాతీయ కోశాధికారి భటున్ట వెంకన్న టెలి కమ్యూనికేషన్ సభ్యులు భట్టు నాగేశ్వరరావు శుక్రవారం కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గత కొన్ని ఏళ్ళుగా హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో చదువుకునే గిరిజన బాల బాలికలకు హాస్టల్ వసతి లేక, ప్రైవేట్ హాస్టల్స్ నడిపించే వ్యక్తులకు ప్రతినెల రూ. 10వేలు హాస్టల్ ఫీజులు, మహానగరంలో అద్దెలు కట్టలేక అవస్థలు పడుతున్నారన్నారు. కార్పొరేట్ స్కూల్‌లో బాల బాలికలకు ఉచిత విద్య సౌకర్యం, సరైన హాస్టల్ సదుపాయం లేక అవస్థలు పడుతున్నారన్నారు. దీంతో బాల బాలికలకలు మధ్యలోనే చదువులను వదిలిపెట్టి వెళ్ళిపోతున్నారని అన్నారు. కొంత మంది ఆడపిల్లలపై హాస్టల్స్ నడిపించే ప్రైవేట్ యాజమాన్యాలు లైంగిక పరమైన దాడులు






చేయడం, రక్షణ లేని వాతావరణంలో పిల్లలు భవిష్యత్తు అంధకారంలో నెట్టి వేయబడుతున్న నేపథ్యంలో దట్టమైన రోడ్లను దాటుతూ ఎన్నోసార్లు ప్రమాదాలకు గురైన సందర్భంలో లేకపోలేదన్నారు. తల్లిదండ్రులు సైతం ప్రమాదాలకు గురైన సంఘటనలు ఉన్నాయని తీవ్ర ఆవేదనతో భట్టు వెంకన్న తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణం కై హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లోనే శాశ్వత హాస్టల్ భవనాలు నిర్మించాలని కోరారు. శాశ్వతమైన హాస్టల్ భవనాలు నిర్మించి నిర్మాణ పనులు పూర్తి అయ్యే వరకు అద్దె భవనాలలో ప్రభుత్వ అధికారుల రక్షణలో బాల బాలికలకు చక్కటి విద్యను అందించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన బిడ్డల పట్ల ఎనిర్లక్ష్య ధోరణి అవలంభిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి జాతీయ ఎస్టీ కమిషన్ ద్వారా వెంటనే శాశ్వత హాస్టల్ భవనాలు నిర్మాణం వైపు అడుగులు వేసేలా చొరవ చూపాలని వీఎన్ బ్రదర్స్ జాతీయ ఎస్టీ కమిషన్‌ను కోరారు. వారి విజ్ఞప్తిని జాతీయ ఎస్టీ కమిషన్ అదికారులు శాశ్వత హాస్టల్ భవనాలు నిర్మాణం జరిగే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా జాతీయ ఎస్టీ కమిషన్ అధికారులు బాల బాలికల భవిష్యత్తు నిర్మాణంలో విశేష కృషి చేస్తున్న వెంకన్న, నాగేశ్వరరావు (వీఎన్ బ్రదర్స్‌కు) ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

## ఛలో అసెంబ్లీకి వెళ్తున్న ఆటో డ్రైవర్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**కొత్తగూడెం టౌన్, - ప్రభాతవార్త:** ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర జేఏసీ ఇచ్చిన పిలుపులో భాగంగా చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళుతున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఆటో డ్రైవర్స్ ని అక్రమంగా అరెస్టు చేసి కొత్తగూడెం వన్ టౌన్ టూ టౌన్ తరలించారు ఆటో డ్రైవర్లని ఛలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్ళనివ్వనందున ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ నెరవేర్చాలని ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 12,000 ఇస్తా అన్నహామీని తక్షణమే అమలు చేయాలని చలో అసెంబ్లీకి వెళ్తున్న ఆటో డ్రైవర్లని నిర్బంధించటం ప్రభుత్వ మొండి వైఖరి ఉపసంహరించుకొని ఎన్నికల్లో మేనిఫెస్టో పెట్టిన ఆమెని తక్షణమే అమలు చేయాలని శాంతియుతంగా చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లకుండా పోలీస్ లతొ అరెస్టు చేయించడం ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలి అదేవిధంగా మీరు ఇస్తున్న హామీని అమలు చేయాలని కంచర్ల జమలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా మహాలక్ష్మి పథకం ద్వారా నష్టపోయిన ఆటో డ్రైవర్లకి నెలకి 10000 ఇవ్వాలని ఆటో ఇన్సూరెన్స్ ప్రమేయం ప్రభుత్వమే చెల్లించాలని అర్హులైన ఆటో డ్రైవర్లకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మర్రి కృష్ణ చిట్లూరి అబ్బులు జనార్ధన్ గోపి వెంకన్న అదోవి పాల్గొన్నారు.

## మహిళలకు ఆటల పోటీలు

**కొత్తగూడెం, డిసెంబర్ 20 - ప్రభాతవార్త:** సింగరేణి కార్పొరేట్ ఆధ్వర్యం లో కొత్తగూడెం పరిసర ప్రాంత మహిళలకు సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు2024 పురస్కరించుకొని కొత్తగూడెం ప్రకాశం స్టేడియం నందు ఆటల పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ ఆటల పోటీలకు ముఖ్య అతిధులుగా గా విచ్చేసిన శ్రీమతి డి.హరిణి సత్యనారాయణ, శ్రీమతి జి.సునీతా వేంకటేశ్వర రెడ్డి గార్లు ఈ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భముగా నిర్వహించిన పాసింగ్ ద బాల్, మ్యూజికల్ చైర్ మరియు బాంబ్ ఇన్ సిటి మొదలైన ఆటల పోటీలలో మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భ ముగా శ్రీమతి డి.హరిణి సత్యనారాయణ, శ్రీమతి జి.సునీతా వేంకటేశ్వర రెడ్డి గార్లు మాట్లాడుతూ క్రీడలలో పాల్గొనటం ద్వారా ఆరోగ్యం కూడా మెరుగుపరచుకోవచ్చని తెలిపారు. క్రీడలలో గెలుపు ఓటములు రెండూ కూడా సమానం అని అందరూ కూడా ఈ ఆటల పోటీలలో ఉత్సాహం గా పాల్గొనాలని, ఈ పోటీలలో గెలుపొందిన వారికి 23.12.2024 సోమవారం నాడు ప్రకాశం స్టేడియం నందు నిర్వహించే సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో బహుమతుల ప్రధానం జరుగునని తెలిపారు. ఈ కార్యక్రమములో శ్రీమతి డి.హరిణి సత్యనారాయణ, శ్రీమతి జి.సునీతా వేంకటేశ్వర రెడ్డి , డిజిఎం(పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, కమ్యూనికేషన్ ఆఫీసర్ టి.శ్రీనివాస రావు, వెల్ఫేర్ పిఏ కే.వర ప్రసాద రావు, సేవా కోఆర్డినేటర్ ఇజాజ్ షరీఫ్, సేవా సెక్రెటరీ కే.సుజాత, సేవా సభ్యులు, శిక్షకులు పాల్గొన్నారు

## అయ్యప్ప స్వాముల ఇరుముడి పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్



**కారేపల్లి డిసెంబర్ 20 ప్రభాతవార్త** సింగరేణి మండలం గిద్దవారిగూడెంలో ఆంజనేయ స్వామి గుడి ఆవరణలో అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమం మంద్రు పుల్లయ్య గురుస్వామి, కేలోత్ రవి గురు స్వామి ల సమక్షంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ పాల్గొని స్వాములందరకు పూలమాలలు వేసి ఘనంగా సత్కరిం చారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములను ఉద్దేశించి వారు మాట్లాడుతూ నలభై రోజులు కఠినదీక్షతో ఏకభుక్త తో, కటిక నేలపై పడుకుని, పాదరక్షలు లేకుండా తమ వృత్తి ధర్మాన్ని మరువకుండా ఉండి శబరిమలై యాత్రకు బయలుదేరుతున్న సందర్భంగా అందరికీ, అయ్యప్ప స్వామి ఆశీస్సులు అందరికీ ఉండాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేగల ఉపేందర్, బొబ్బలు ఉపేందర్,గోపికృష్ణ గురు స్వామి, దేగల కృష్ణ గడ్డమీది లింగయ్య, కన్నబోయిన ఉపేందర్ రామారావు శేఖర్ వెంకటేష్, రాము నవీన్ వినోద్ రాజేష్ గణేష్ లోకేష్ ఆదినారాయణ నవీన్ కృష్ణమూర్తి నగేష్ రాము మరియు అయ్యప్ప స్వాముల బంధువులు మరియు తదితరులు పాల్గొన్నారు

## అమిత్ షా బేషరతుగా క్షమాపణలు చెప్పాలి



**కారేపల్లి,డిసెంబర్ 20 ప్రభాతవార్తా** రాజ్యాంగ నిర్మాత పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్ షా బే షరతుగా క్షమాపణలు చెప్పాలని మాల మహానాడు నాయకులు అన్నారు.ఈ మేరకు కేంద్రమంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను కారేపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద దగ్ధం చేశారు.ఈ సందర్భంగా మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ..భారత రాజ్యాంగంతో దేశంలో కోట్లాది మంది అణగారిన వర్గాల గొంతుగా మారి అన్నీ వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన విశ్వ జ్ఞాని బాబా సాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయటం సరికాదన్నారు.దేశంలో మహానేత అని చెప్పుకునే అమిత్ షా అవమానకర రీతిలో వాక్యాలు చేయడం దురదృష్ట కరమనివారన్నారు.వెంటనే ఆయన వాక్యాలు వెనక్కి తీసుకుని భారత జాతికి క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షులు సోమందల రాములు,గ్రామ శాఖ అధ్యక్షులు మైప పిరయ్య, సలహాదారుడు తలారి చంద్ర ప్రకాష్, నాయకులు తలారి దేవ ప్రకాష్,అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు ఆదేర్ల రాములు,అంబేద్కర్ సేన కన్వీనర్ పప్పుల నిర్మల,పొక్కిలి యుగంధర్, సోమందుల నాగరాజు,తొగరు పోతయ్య, సోమందుల వెంకటేశ్వర్లు,గుంజా రత్తయ్య, నందనూరి సురేష్,తడిక మల్ల వెంగయ్య,గేటు కారేపల్లి గ్రామ శాఖ యేసు,పేరు పల్లి గ్రామ శాఖ కందుల ప్రసాదు,తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ చెక్కులు పంపిణీ

**కారేపల్లి డిసెంబర్ 20 ప్రభాతవార్త:**



సింగరేణి మండలంలోని పలు గ్రామాలకు చెందిన ఐదుగురు లబ్ధిదారులకు శుక్రవారం ఖమ్మం ఎంపీ కార్యాలయం లో సుమారు రెండు లక్షల రూపాయల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు,మద్దిని చంద్రశేఖర్, రాధాకృష్ణ , తొగర శ్రీను, పాల్గొన్నారు.

# సీపీఐ వందేళ్ళ ఉత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకుందాం

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :*

సిపిఐ శతాబ్ది ఉత్సవాన్ని ఆనంద భరిత వాతావరణంలో జరుపుకుందామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ డిసెంబర్ 26 నాటికి భారత్ లో సిపిఐ ఆవిర్భవించి వందేళ్ళ అవుతుందని అన్నారు. ఈ శతాబ్ది కాలంలో ఎన్నో కష్టనష్టాలు, అంతకుమించిన త్యాగాలను పార్టీ శ్రేణులు చేశాయని చెప్పారు. పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తొలినాళ్ల నుండి నేటి వరకు సిపిఐ ఎనలేని పోరాటాలు చేసిందని, కార్మికుల పక్షాన నిలబడుతూ కార్మిక, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతర వినూత్న ఉద్యమాలు నిర్వహిస్తోందని అన్నారు. కమ్యూనిస్టులు అవసరత దేశానికి ఉందని అనేకమంది నాయకులు బహాటంగా




ప్రకటిస్తుండటం కమ్యూనిస్టు పార్టీ సేవలకు నిదర్శనమని అన్నారు. భూమికోసం భుక్తి కోసం పీడిత జనాల విముక్తి కోసం చేసిన అనేక పోరాటాల్లో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పార్టీ శ్రేణులు ముందుండి నడిచాయని . భారతదేశంలో వందేళ్ల చరిత్ర కలిగిన ఏకైక పార్టీ సిపిఐ అని, మరో వందేళ్ళ కూడా చెక్కుచెదరకుండా పేద ప్రజల పక్షాన పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా డివిజన్ వ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు, 26వ తేదీన భద్రాచలంలో, 27న దుమ్ముగూడెంలో, 28న చర్లలో భారీ ర్యాలీలు, ఎర్రజెండా ప్రదర్శనలు ఉంటాయన్నారు. నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున హాజరై సిపిఐ శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారెడ్డి శివాజీ, ఏపూరి వెంకటేశ్వరరావు, మీసాల భాస్కరరావు, కొండబాబు,ఎస్ వి ఎస్ నాయుడు, త్రిమూర్తులు, వెంకన్న, మహేష్, సీతారామరాజు, సత్యానంద్, రామారావు, శ్రీనివాస్, కుమారి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌పై ప్రభుత్వం కక్షసాధింపు

## -కేటీఆర్‌పై పెట్టిన కేసులను ఎత్తివేయాలి

*దుమ్ముగూడెం ప్రభాతవార్త :*



కేటీఆర్‌పై ఏసీబీ పెట్టిన అక్రమ కేసులను ఎత్తి వేయాలని ప్రభుత్వం కేటీఆర్‌పై కక్షసాధింపు చర్యలకు పూనుకుందని దుమ్ముగూడెం మండల బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకుడు లంక శివ శుక్రవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. కేటీఆర్‌పై పెట్టిన కేసులను ఆయన ఖండించారు. తెలంగాణ రాష్ట్ర పునఃనిర్మాణం కోసం హైద్రాబాద్ ఇమేజ్‌ను అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్ళేందుకు మంత్రిగా కేటీఆర్ తన భాధ్యతను నిర్వహించి కృషి చేశారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత కక్షసాధింపు చర్యలకు పాల్పడుతూ .. అవినీతి లేకున్నా అవినీతి ఆరోపణలు చేస్తూ అక్రమ కేసులు బనాయించడం అన్యాయమని ఆయన ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులకు అదిరేది, బెదిరేది లేదని కేటీఆర్ గళాన్ని న్యాయస్థానంలో వినిపిస్తారని, ఎటువంటి మచ్చ లేకుండా ముత్యంలా బయటకు వస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# రెసిడెన్షియల్ పాఠశాలలో బోధర సిబ్బంది కొరకు ధరఖాస్తుల ఆహ్వానం

## -ఐటిడిఏ పీవో బీ.రాహుల్

*భద్రాచలం, ప్రభాతవార్త :*

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో నడపబడుతున్న తెలంగాణ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో పనిచేయుటకు అర్హత కలిగిన అభ్యర్థులను నుండి బోధన సిబ్బంది పోస్టుల కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. బోధన సిబ్బందిని తాత్కాలిక ఉపాధ్యాయుల (ఔట్ సోర్సింగ్)గా ఉద్యోగ నియామకం చేయటం జరుగుతుందని, బోధన సిబ్బంది గా పని చేయుటకు అభ్యర్థుల యొక్క విద్యార్హతలతో పొందిన మార్కుల ఆధారంగా, డెమో ద్వారా ఎంపిక చేయబడునని ఆయన అన్నారు. పోస్ట్ గ్రాడ్యుయేట్ బోధన సిబ్బంది కెమిస్ట్రీ ఆరు పోస్టులు, ఫిజిక్స్ లో ఒక పోస్టు కలదని, ఏదైనా యూనివర్సిటీ నుండి 50 శాతం మార్పులతో సంబంధిత పిజీ పూర్తి చేసి ఉండాలని, మరియు బిఈడి పూర్తి చేసి ఉండాలని, సీటెట్‌పేపర్ -2 పాస్ లేదా టెట్ ఉత్తీర్ణత అయ్యి ఉండాలని, సీబీఎస్ఈ ఇంగ్లీష్ మీడియంలో బోధించగలిగి ఉండాలని అన్నారు. స్టూడెంట్స్ కౌన్సిలర్ పోస్ట్ లు నాలుగు కలవని, సైకాలజీలో పిజీ చేసి ఉండాలని, లేదా గుర్తించబడిన యూనివర్సిటీ నుండి గైడెన్స్ కౌన్సిలింగ్ లో డిప్లొమా చేసి ఉండాలని, రాష్ట్రస్థాయిలో లేదా జాతీయస్థాయిలో ఒక సంవత్సరం పని చేసిన అనుభవం ఉండాలని అన్నారు. అభ్యర్థులు ఈనెల 21 నుండి 27వ తేదీలోగా ప్రాంతీయ



సమన్వయ అధికారి కార్యాలయము (ఆర్‌సీవో) ఐటీడీఏ భద్రాచలం నందు స్వయంగా సమర్పించాలని, అభ్యర్థుల దరఖాస్తులను పరిశీలించిన అనంతరం వారి విద్యార్హతల ఆధారంగా మెరిట్ ప్రాతిపదికన మరియు డెమో ఆధారంగా పోస్టుల వారీగా ఎంపిక చేయబడునని తెలుపుతూ, ఇతర వివరములకై ప్రాంతీయ సమన్వయ అధికారి కార్యాలయము (ఆర్సీవో) ఐటీడీఏ భద్రాచలం కార్యాలయం నందు సంప్రదించాలని, దరఖాస్తులను కార్యాలయ పని వేళల్లో మాత్రమే స్వీకరించ బడునని, ఇంకా ఏదైనా సమాచారం కొరకు 8074335630 నెంబర్లకు ఫోన్ ద్వారా తెలుసుకోవాలని ఆయన సూచించారు.

# గాయపడిన కస్తూరిభా విద్యార్థినికి పరామర్శ

*దుమ్ముగూడెం ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న కస్తూరిబా బాలికల పాఠశాలలో చదువుతున్న విద్యార్థి ఉబ్బా ప్రవళిక గత రెండు రోజుల క్రితం పాఠశాల ఆవరణలో ప్రమాదవశాత్తు కింద పడి చెయ్యి విరిగింది. కాగా ఆ విద్యార్థినికి భద్రాచలంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో శస్త్ర చికిత్స జరిగింది. ఆ విద్యార్థినిని దుమ్ముగూడెం మండలానికి చెందిన భద్రాచలం మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోడి చంటిబాబు, పలువురు నాయకులు పరామర్శించారు. ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# వైభవంగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం వైభవంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు అమరవారి గోపాల మురళీకృష్ణమాచార్యులు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోక్త్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగల్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపో యారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.



# పేకాట స్థావరంపై జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణ శివారు జామాయిల్ తోటలో పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులు శుక్రవారం దాడి చేశారు. 8 మంది పేకాటరాయుళ్ళను అదుపులోకి తీసుకుని పట్టణ పోలీసు స్టేషన్‌లో అప్పగించారు. ఈ మేరకు పట్టణ ఎస్సై రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పట్టుబడిన వారి వద్ద నుంచి రూ. 52వేల నగదు, 6సెల్ ఫోన్లు, సీజ్ చేసినట్లు వెల్లడించారు.

# నల్ల బ్యాడ్జీలతో నిరసన

*బూర్గంపహాడ్ ,డిసెంబర్ 20,ప్రభాతవార్త:*



ప్రభుత్వ హోం మంత్రి అమిత్ షా రాజ్యసభలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. బూర్గంపహాడ్ ప్రధాన కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనువాద భావజాలం కలిగిన మతతత్వ బీజేపీ నాయకులు భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పట్ల చేసిన వ్యాఖ్యలపై అదే రాజ్యసభ వేదికగా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అమిత్ షాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. టీపీసీసీ సభ్యులు తాళ్లూరి చక్రవర్తి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా తమ పదవికి వెంటనే రాజీనామా చేయాలి

*చర్ల, ప్రభాతవార్త :*

మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఆవుల విజయ భాస్కర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చీమలమర్రి మురళీ మాట్లాడుతూ... స్వాతంత్రం సమయంలో స్వాతంత్రం కోసం పోరాటం చేయడంతో పాటు దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించి భారతదేశంలోని 140 కోట్ల ప్రజలు దేవుడిగా కొలిచే అంబేద్కర్ గారిపై అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు... అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా ను ఒక ప్రధానిగా నరేంద్ర మోడీ వెనకేసుకు రావడం సిగ్గుచేటు అని అన్నారు.అమిత్ షా దేశ ప్రజానీకానికి భేషరతుగా క్షమాపణ చెప్పి అంబేద్కర్ గారిపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తడికల లాలయ్య, సుందర సురేష్, ఆవుల పుల్లారావు,మహిళా నాయకులుమాజీ ఎంపీటీసీ మడకం పద్మ, పటేల్ వెంకటేశ్వర్లు,సల్మాన్ రాజు రాయుడు, యూత్ అధ్యక్షులు జితేందర్ నాయుడు, ఈశ్వర్, వినోద్, లోహిత్,భాస్కర్ చింతయ్య,యాలం రమేష్,దుబ్బ రాజు, ఆవుల శ్రీను, పురుషోత్తం,కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ రూంజా.రాజా తదితరులు పాల్గొన్నారు.

